పాఠశాలలో, కళాశాలలో చేరుటకు
విద్యార్థులకు కావలసిన అన్ని రకముల
ఫారములు సిద్ధముగా వున్నవి
జిండూ — గుడివాడ
ఫోన్, 451 కృష్ణా జిల్లా.

40 సం. పైగా ప్రజల అభిమానాన్ని చూరగొన్న సంస్థ

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER : DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA — Regd. No. H/HD 231—Licenced to Post Without Prepayment. — హైదరాబాదు — శనివారం — 12-6-1982 — సంపుటం : 69 — సంచిక : 71 — పుటలు : 8 — వెల : 50 పైసలు — HYDERABAD EDITION

స్టార్ పౌడర్
100% శుద్ధమైన పౌడర్
పిల్లలకు, పసుపులకు, పెద్దలకు, స్త్రీలకు
మరియు కావలసిన వారందరికి లభించును
మనోహరుల సూర్యనారాయణరావు అండ్ సన్స్
నెల్లూరు చౌలు, బందరు రోడ్డు, విజయవాడ
మరియు మంచం గుడ్డలకు, లారీ వస్త్రములకు లభించును

★ వలుగూరు విద్యార్థులకు డజనుమంది ఇన్విజిలేటర్లు

వేములవాడ ఎడిషన్ కేంద్రం ఒక దానిలో వలుగురు విద్యార్థులకు 12 మంది ఉపాధ్యాయులు పర్యవేక్షణ జరిపినట్లు తెలిసింది. కరీంనగర్ జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వరస్వామి సంస్కృత డిగ్రీ కళాశాల పరీక్షలు జూన్ 7 న ప్రారంభం అయాయి. బి. ఎ. ప్రథమ సంవత్సరం విద్యార్థులు నలుగురు పరీక్షహాలులో ఉండి పరీక్ష రాస్తుండగా వారికి 12 మంది అధ్యాపకులు పర్యవేక్షణ జరిపినట్లు తెలిసింది.

★ మూగవారుకూడా మాట్లాడవచ్చు

మూగవారు మాట్లాడగలిగే విధంగా ఒక కృత్రిమ స్వరాన్ని మెల్బోర్న్‌లో తయారుచేశారు. స్పాస్టిక్ సొసైటీ నిర్మించిన సాధనంతో వారు తొలిసారిగా మాట్లాడగలిగే భాగ్యానికి నోచుకుంటారు. ఈ ఎలక్ట్రానిక్ పరికరాన్ని ఆస్ట్రేలియాలో ఈ సాధనాన్ని ఉత్పత్తి చేస్తారు. దాని ధర 1000 ఆస్ట్రేలియన్ డాలర్లు ఇంటర్నెట్

ఈ యంత్రసాధనం ఒక పెద్ద రెడియో కిటికీవలె పనిచేస్తుంది. ప్రతి ఒక్క అక్షరానికి కొన్నిమాటలకు లేదా వాక్యాలకు గుర్తుగా వుంటుంది. తేలికగా దీనిని పెట్టి ఆ కీని నిలువుగా నొక్కితే దాని కింద్యూ ఉన్న కిటికీలు తెరుచుకుంటాయి. కిటికీ చేయబడిన వాక్యం చదివిస్తుంది

ఈ పరికరం సమీప భవిష్యత్తులో ఆస్ట్రేలియా వాణిజ్య స్థాయిలో తయారవుతుంది. కొంచెం తేలికగానే కొనుక్కోవచ్చు. ఇప్పటికే మాటలు వాక్యాలు ఏవయినా అర్థం చేసుకోలేక ప్రాణాపాయం ఉన్నవారు. ఒకవాక్యం అనగా 30 మాటల పొడవు వరకు వుండవచ్చు

ఈ పరికరాలు తాము తరచు మాటలను ఈ యంత్రం తలుపు తట్టి తీసి, అర్థం చేసుకోగలవు. ఇక్కడ, వారికి చేతగానివారి పక్షంలో ఈ పరికరాలు కొన్నవంటే తలను మోసుకువస్తాయి వాటిని మాటలోకి మార్చివేయవచ్చు.

★ రక్తపిపాసి

గుడిగాంవ్, జూన్ 11 :

ఇక్కడ్నుండి దాదాపు 25 కి. మీ. దూరాన వున్న ఫరూఖ్‌నగర్ జిల్లాలో రక్తపిపాసి అయిన వ్యక్తి గత శనివారంనాడు తన కుటుంబ సభ్యులందరిని హత్య చేశాడు. ఆత్మహత్య చేసికోబోయి విఫలుడైనాడు. ప్రమాద స్థితిలో వున్న హంతకుడిని పోలీసులు ఆసుపత్రిలో చేర్చారు.

అమరసింహ పేపీ అనే 35 వ్రాయవయసు గల ఎలిమెంటరీ స్కూలిటీచరు తన భార్య తేజవతిని, ఏడుగురు పిల్లల్ని గదిలో బంధించి పదునైన ఆయుధాలతో తరిగొంతులను కోసినట్లు పోలీసులు తెలిపారు. హతులకేకలు విని ఇరుగు పొరుగువారు హంతకుని పట్టి పోలీసులకు అప్పగించారు. హత్యలకు కారణం ఇంతవరకు తెలియలేదు. (హా.స.)



నిరాయుధీకరణ సాధనకు ప్రధాని పంచసూత్ర పథకం

న్యూఢిల్లీ, జూన్ 11:

నిరాయుధీకరణగురించి చర్చించేందుకు ఏర్పాటైన ఐక్యరాజ్యసమితి ప్రత్యేక సమావేశానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఐదుసూత్రాలపథకం ఒకటి దాదాపు సూచించారు.

అణ్వస్త్ర ప్రయోగానికి పూనుకోవాడనే పట్టుబాటుకు అందరూ తలవొగ్గే విధంగా ఒక ఒప్పందాన్ని కుదర్చటానికి ఈ సమావేశం పూనుకోవాలని శ్రీమతి గాంధీ సూచించారు.

అణ్వస్త్రాల సంఖ్య తగ్గింపుకు వాంఛిత ఈ ఆయుధాల ఉత్పత్తిని స్తంభింపచేయాలనీ, ఇకపై ఆయుధాల ఉత్పత్తిని పూర్తిగా నిలిపివేయాలనీ. అణ్వస్త్రాలలో వినియోగించే ప్రేలుడు పదార్థాల ఉత్పత్తిని తగ్గించాలనీ శ్రీమతి గాంధీ కోరారు.

అన్నిరకాల అణుపాటవ పరీక్షలను వెంటనే నిలుపు చేయాలన్నది మూడవ సూత్రం.

నిరస్త్ర కాలవ్యవధిలో సమగ్ర నిరాయుధీకరణ సాధించేనిమిత్తం నిరాయుధీకరణ చర్చలు తిరిగి ప్రారంభం కావాలి. 1960 వ దశాబ్దం ఆరంభంలో అమెరికా రష్యాలు అంగీకరించిన పద్ధతిలో ఈ చర్చలు జరగాలి.

ఆయుధాల పోటీ వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కలిగే హాని గురించి. నిరాయుధీకరణవల్ల కలిగే లాభాల గురించి ఐక్యరాజ్య సమితి ప్రజలకు నచ్చచెప్పే కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రధాని కోరారు.

ప్రధాని సందేశాన్ని భారత విదేశాంగమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఐక్యరాజ్య సమితి ప్రత్యేక సమావేశంలో చదివి వినిపించారు.

అణ్వస్త్ర యుద్ధం దరిదాపులనుండి ప్రపంచం పిసుక్కు తిరిగివచ్చేందుకు అణ్వస్త్ర దేశాలు, వాటి మిత్రదేశాలు తోడ్పడాలని. నిరాయుధీకరణ ఒప్పందం కుదుర్చుకునేందుకు అగ్ర రాజ్యాలు కృతనిశ్చయంతో చర్చలు ప్రారంభించాలని, శాంతికోసం తమ విజ్ఞప్తి చేస్తున్నామని ప్రధాని శ్రీమతి గాంధీ అన్నారు.

శ్రీమతి గాంధి జూలై ఆఖరులో న్యూయార్క్‌కు వెళ్లనున్నారు.

ఆయుధాలపైచేసే ఖర్చును అభివృద్ధి అవసరాలకు మళ్లించాలని శ్రీ పి. వి. నరసింహారావు తమ ప్రసంగంలో కోరారు. ఉత్తరదేశాల అభివృద్ధిని దక్షిణదేశాల శ్రమాభివృద్ధితో ముడిపెట్టాలన్నారు.

జులై 8న పార్లమెంటు సమావేశాలు ప్రారంభం

న్యూఢిల్లీ, జూన్ 11 :

జులై 8న పార్లమెంటు వానాకాల సమావేశాలు ప్రారంభమవుతాయి. ఆగస్టు 13 వరకు ఈ సమావేశాలు జరుగుతాయి.

జూలై 12న రాష్ట్రపతి ఎన్నిక దృష్ట్యా పార్లమెంటు సమావేశాలను ముందుగానే ప్రారంభిస్తున్నారు.

ఆర్థిక నేరాల విచారణకు ప్రత్యేక కోర్టులు

బెంగుళూరు, జూన్ 11

ఆర్థిక నేరాలను విచారించేందుకు ప్రత్యేకంగా కోర్టులను ఏర్పాటు చేయవలసిందిగా కేంద్రము 12 రాష్ట్ర ప్రభుత్వాలను, ఢిల్లీ పాలన వ్యవస్థను ఆదేశించింది.

దక్షిణ, పశ్చిమప్రాంతాల ఆదాయపు పన్ను కమీషనర్ల సమావేశం ముగింపు సందర్భంగా మాట్లాడుతూ ఇందిరా గాంధీ సహాయమంత్రి శ్రీ కోరియా పై విధంగా పేర్కొన్నారు. చాలా రాష్ట్రాలు ఈ ప్రత్యేక కోర్టుల స్థాపనకు సుముఖతను చూపాయన్నారు.

పన్నుల ఎగవేత కేసుల వ్యవహారాన్ని చూచేందుకు ఆదాయపు పన్ను కమీషనర్లు ప్రత్యేకంగా న్యాయవాదులను ఏర్పాటుచేసుకోవాలని ప్రత్యక్ష పన్నుల బోర్డు దేశవ్యాప్తంగా నిర్ణయించిందని శ్రీ కోరియా అన్నారు.

ఆదాయపు పన్ను, సంపద పన్ను ఖాతాలు లు పెండింగులో వుండడం అయన తమ ఆందోళనను వెల్లడించారు.

ఫిలిం షూటింగ్ చార్జీల తగ్గింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 11:

ఇందిరా పార్కులోను, హైదరాబాదు నగరపాలక సంఘం ఆధీనంలోని ఇతర ప్రాంతాలలో నిర్మించే చిత్రాలకు రోజుకు ప్రస్తుతం వసూలు చేస్తున్న రు. 500 లను రు. 100 కు తగ్గించినట్లు ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రాం ప్రకటించారు.

తమ చిత్రాల షూటింగ్‌కు నగర పాలక సంస్థకు చెల్లించవలసిన డిపాజిట్‌ను వెయ్యి రూపాయలుగా నిర్ణయించారు. ప్రస్తుతం ఈ డిపాజిట్ మొత్తం రు. 10 వేలుగా ఉంది.

ఆంధ్రప్రదేశ్‌లో చలనచిత్ర పరిశ్రమను ప్రోత్సహించాలనే ఉద్దేశంతోనే ఈ తగ్గింపుల చేసినట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు.

పెట్రోలు బడి బాండ్లు

న్యూఢిల్లీ, జూన్ 11

ఈనెల 28 నుండి పన్ను మినహాయింపువుండే పెట్రోలు బడి బాండు జారీ చేయబడుతాయని, వీటి విలువ వెయ్యి రూపాయలు మొదలుకొని వేల రూపాయలలో వుంటుందని ఆర్థిక శాఖ ప్రకటించింది.

10 ఏండ్లకు తిరిగివెల్లించే ఈ బాండ్లపై 7 శాతం వడ్డీ వుంటుంది.

ఇంగ్లాండ్ ఆలౌట్ : 433
భారత్ : 5/92

లండన్, జూన్ 11:

ఇక్కడి లార్డ్స్ మైదానంలో భారత్-ఇంగ్లండ్ జట్ల మధ్య జరుగుతున్న మొదటి క్రికెట్ టెస్ట్ మ్యాచ్‌లో నేడు ఇంగ్లండ్‌జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 433 పరుగులుచేసి అంతా అవుటయ్యారు.

ఆట ముగిసేసమయానికి భారత్ జట్టు తమ మొదటి ఇన్నింగ్స్‌లో 5 వికెట్ నష్టానికి 92 పరుగులుచేశాడు.

మద్రాసు, జూన్ 11 :

తిరునల్వేలి జిల్లా ఇచియంగూడిలో ముస్లింలు, హరిజనులు ఒక పెళ్ళి సందర్భంగా హిందువులు ఒక పార్కు పోట్లాడుకొనగా 6 గురు మరణించారు.

గత బుధవారం ఇక్కడ జరిగిన కొట్లాటలో పోలీసులు గాలిలో కాల్పులు జరిపారు. ఈ రోజు ఇరు వర్గాల వారు మారణాయుధాలతో తలపడారు

రాయచోటిలో అల్లర్లు: ఒకని మృతి: పోలీస్ కాల్పులు

హైదరాబాదు, జూన్ 11 :

కడప జిల్లా, రాయచోటిలో నిన్న జరిగిన అల్లర్లలో ఒకరు చనిపోయారు. ఆరుగురు పోలీసులతో సహా 9 మంది గాయపడ్డారు.

ఒక పెళ్ళిబస్సు ప్రయివరుకు, ప్రయాణీకులకి మధ్య వచ్చిన తగాదా ఈ అల్లర్లకు దారి తీసింది.

బస్సును ఒకచోట నిలపమంటే డ్రయివరు నిలపక పోవడంతో డ్రయివరుకు, ప్రయాణికునికి మధ్య కొట్లాట జరిగింది, ఇరు పక్షాలవారు ఘర్షణ పడ్డారు. ఫలితంగా గాయపడిన వ్యక్తి కడప ఆస్పత్రిలో చేర్చిన తరువాత చనిపోయాడు.

తరువాత ప్రయాణీకుని మద్దతుదారులు రాయచోటిలో దౌర్జన్యానికి దిగి ఏడు బస్టాండులో సహా 14 దుకాణాలు దోచుకున్నారు. రెండు దుకాణాలు తగులబెట్టారు.

పోలీసులు వచ్చి అల్లరి గుంపును చెదరగొట్టేందుకు కాల్పులు జరిపారు. గుంపు నాటు బాంబులతో పోలీసులపై ఎదురు దాడి జరిపారు. ఇద్దరు ఎస్-ఐస్ సెక్టర్లు, 4 గురు కానిస్టేబుల్స్ గాయపడ్డారు.

తీవ్రంగా గాయపడిన ముగ్గురిని కడ్డాలు ఆస్పత్రిలో చేర్చారు.

రాయచోటిలో పరిస్థితి అదుపులోకి వచ్చినట్లు తెలిసింది.

ఒరిస్సా తుఫాను బాధితులకు రు. 7 కోట్లు: ప్రధాని ప్రకటన

భువనేశ్వర్, జూన్ 11:

ఒరిస్సా తుఫాన్ బాధితుల సహాయం నిమిత్తం రు. 7 కోట్లు కేంద్ర గ్రాంటును ప్రధాని శ్రీమతి గాంధి ప్రకటించారు.

మొత్తం రు. 113 కోట్లు సహాయాన్ని కోరుతూ ఒరిస్సా ప్రభుత్వం సమర్పించిన విజ్ఞప్తిపై ఏర్పరచిన పరిశీలించిన దరిమిలా కేంద్రం ఎంత సహాయం అందజేయవచ్చునో నిర్ణయిస్తుంది

ప్రధాని శ్రీమతి గాంధి ప్రకటించిన రు. 7 కోట్లు గ్రాంటులో రు. 5 కోటు జలహీనవర్గాల వారికి అన్నాన్నుగాయిస్తారు. రు. 2 కోటు వ్యవసాయావసరాలకు యిస్తారు.

శ్రీమతి గాంధి విమానంలో వెళ్ళి ఏడు గంటలసేపు తుఫాను బాధిత ప్రాంతాలను సందర్శించారు. తిరిగి ఢిల్లీ చేరుకున్నారు.

రాష్ట్రప్రభుత్వ విజ్ఞప్తిని కేంద్రము సానుభూతితో పరిశీలిస్తుందని ఆమె అన్నారు.

దెబ్బతిన్న పరిదీప్ రేవును తిరిగి పని చేయించడంలో రాష్ట్ర ప్రభుత్వం కృషిని ప్రధాని ప్రశంసించారు. కొసాపెంట తుఫాను గురించి హెచ్చరికలు చేసే పద్ధతికి మరింత సమర్థవంతం చేయడం అవసరమన్నారు.

భారత్‌కు 5 కోట్ల డాలర్లు ఇ. ఎ. సి. ఋణ సహాయం

జెనెవ్, జూన్ 11:

ఐరోపా ఆర్థిక సమితి ఈ సంవత్సరం భారతకు 5 కోట్ల డాలర్ల ఋణ సహాయం అందజేయవచ్చు. ఈ సహాయం 1981లో అందచేసిన సహాయం కన్నా 10 శాతం డాలర్లు అధికం

గతేడాది సంవత్సరం తాగునీరు చేసిన 430 శతకోటి డాలర్లకు సంబంధించిన ఒప్పందాలపై గురువారంనాడు యిక్కడి సంతకాలు జరిగాయి. భారత సమేత ఐరోపా ఆర్థిక సమితిలో భారత్ రాయబారి శ్రీ ఎస్. ఎస్. పూరి, సమితి కమీషనర్ శ్రీ ఎడ్వార్ పిసానీ సంతకాలు చేశారు.

ఐరోపా ఆర్థిక సమితి, ఇతర దేశాలు అందచేసున్న ఋణం సహాయంలో భారత్‌కు లభించిన సహాయం దాదాపు 29 శాతం. ఈ సహాయంలో అధిక భాగాన్ని భారత్ ఎఫిషి దేశాల నుండి ఎరువుల కొనుగోలుకు వినియోగించగలదు.

ఒక రోజు సమ్మె: నెలకి 100 లాభం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 11:

లోక్షన్‌లోని జూనియర్ డాక్టరుకు నెలకు అనధికారంగా వందరూపాయలు స్టయిపండ్ పెంచాలని ప్రభుత్వం నిర్ణయించడంలో జూనియర్ డాక్టర్ల సంఘం తమ సమ్మెను విరమించింది.

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖామంత్రి శ్రీ ఎ. మదన్ మోహన్ శుక్రవారం సచివాలయంలో పత్రికల వారితో మాట్లాడుతూ, జూనియర్ డాక్టర్లకు ప్రస్తుతం ఇస్తున్న స్టయిపండ్ అదనంగా నెలకు రు. 100 లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు. ఇందువల్ల ప్రభుత్వ ఖజానాలో ప్రణాళికేతరంగా నాలీనా రు. 30 లక్షలు ఖర్చుకాగలదని చెప్పారు.

రాష్ట్రంలో సుమారు 2,500 మంది జూనియర్ డాక్టర్లు ఉన్నారు. హౌస్ సర్జన్లకు నెలకు రు. 400 ఉ, పోస్ట్ గ్రాడ్యుయేట్లకు నెలకు రు. 400. రు. 475. రు. 500 లు ప్రస్తుతం స్టయిపండ్‌గా ఇస్తున్నారు.

ఎం. బి. బి. ఎస్. తో సమానంగా డి. డి. ఎస్., ఎం. డి. ఎస్. కోర్సులకు ప్రవేశపరీక్షలు ఈ సంవత్సరం నుండి నిర్వహించాలని నిర్ణయించినట్లు శ్రీ మదన్ మోహన్ తెలిపారు.

అర్హత, వైద్య, ఆరోగ్య శాఖల మంత్రుల కార్యదర్శులు ఆంధ్రప్రదేశ్ జూనియర్ డాక్టర్ల సంఘం ప్రతినిధులలో జరిపిన చర్చల వల్ల సానుకూలంగా సమ్మె విరమించబడింది.



ఇస్రాయిల్ విమానదాడులలో దగ్ధమైపోతున్న లెబనాన్ రాజధాని బీరూట్‌లోని ఒక ప్రాంతం ఈ విధ్వంసకాండ అనంతరం శుక్రవారంనాడు కాల్పుల విరమణకు ఇస్రాయిల్ సిరియా అంగీకరించాయి.

లెబనాన్‌లో ఇస్రాయిల్-సిరియా సేనల యుద్ధవిరమణ

యెరూసలెం, జూన్ 11

లెబనాన్‌లో భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3-30 గంటలకు యుద్ధ విరమణను ఇస్రాయిల్ ఏకపక్షంగా ప్రకటించింది.

యుద్ధ విరమణకు సిరియా కూడా అంగీకరించిందని, యుద్ధ విరమణకు పాటించవలసిందిగా తన సేనలను ఆదేశించిందని డమాస్కస్ రేడియో తెలియజేసింది.

తమపై దాడి జరిగితేనే ఇస్రాయిలీ దళాలు కాల్పులు జరపుతాయని, లెబనాన్‌లోకి మిసైల్స్‌లను తెచ్చేందుకు సిరియా ప్రయత్నిస్తే ఆ ప్రయత్నాలను త్రిప్పికొట్టడం జరుగుతుందని ఇస్రాయిలీ మంత్రివర్గ ప్రతినిధి చెప్పారు.

డమీన లెబనాన్‌లో ఇస్రాయిలీ తన లక్ష్యాలను సాధించిందని, ఇస్రాయిలీ దళాలు బీరూట్ శివార్లలోకి వెళ్ళాయని, సిరియా సేనలు తమ సేనలపై కాల్పులు జరిపితే దాని పరిణామాలకు బాధ్యత పోట్లు కూడా బీరూట్ సమీపంలోని సిరియా వహించవలసి వుంటుందని అయన చెప్పారు.

ఉత్తర ప్రాంతంలో లెబనాన్ సరిహద్దులను ఆనుకొని వున్న తన గ్రామాలకు యిప్పుడు దక్షిణ లెబనాన్‌లోని పాలస్తీనా కమాండోలు రాకెట్ దాడుల నుండి ప్రమాదం లేదని ఇస్రాయిల్ భావిస్తోంది.

83 సిరియా విమానాలను కూల్చివేసినట్లు ఇస్రాయిలీ సైన్యం ప్రకటించింది.

మళ్లీ భీకర పోరాటం

అయితే యుద్ధవిరమణ ప్రకటించిన మూడు గంటలకు ఇస్రాయిలీ టాంకులు సిరియా దళాలపై కాల్పులు జరిపాయి. దాంతో భీకర పోరాటం ప్రారంభమైంది. ఇస్రాయిలీ విమానాలు, గన్ పాలస్తీనా గెరిల్లా స్థావరాలపై బాంబుల వర్షం కురిపించాయి.

లెబనాన్‌లోకి రాకెట్లాల్పుల విరమణకు ఇస్రాయిల్ ఇష్టకారంగానే అంగీకరించింది. భారత కాలమానం ప్రకారం సాయంత్రం 3-30 గంటలకు ఈయుద్ధ విరమణ అమలులోకి వచ్చినట్లు మంత్రి వర్గప్రతినిధి ఒకరు ప్రకటించారు.

దక్షిణ లెబనాన్‌లో పోరాటం ఆగు

(6-వ పేజీ చూడుడు)

కాశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి మృతి

శ్రీనగర్, జూన్ 11:

మాజీ డిప్యూటీ ముఖ్యమంత్రి శ్రీ మీర్జా అఫజల్ బేగ్ ఈ రోజు మధ్యాహ్నం చనిపోయారు. ఆయన చాలాకాలం నుంచి అస్వస్థులుగా ఉన్నారు.

రసాభాసలో పడిన పాఠ్యపుస్తకాల ప్రచురణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 11 :

విద్యార్థులకు పాఠ్య పుస్తకాలను జూన్ 31వ తేదీకి అందించాలని రాష్ట్ర ప్రభుత్వం తాత్రయపడుతున్నప్పటికీ నకాలంలో పుస్తకాల ముద్రణలో ప్రభుత్వం తీవ్రమైన యిబ్బందులకు గురి అవుతున్నది.

విద్యాశాఖ మంత్రి శ్రీ కె. కేశవరావు శుక్రవారం ఉదయం సచివాలయంలో పత్రికా విలేకరులతో మాట్లాడుతూ పేపరు మిల్లులు హఠాత్తుగా కాగితంధర పెంచడంవల్ల పాఠ్య పుస్తకాల ముద్రణలో తీవ్ర పరిస్థితి ఏర్పడయిందని అన్నారు.

నిరిపూర్ పేపర్ మిల్లువారు కాగితం టన్ను ధర రూ. 4200 నుండి రూ. 6400 కు పెంచారని అంతేగాక దానిపై 25 శాతం ఎక్సైజు సుంకం చెల్లించాలని ఇందువల్ల విద్యాశాఖ కాగితం కొనుగోలుకు టెండర్ లో చేసిన కోటాయింపులు తారుమారు అవుతున్నాయని శ్రీ కేశవరావు పేర్కొన్నారు.

కాగితం కొనుగోలుకు బడ్జెట్‌లో రూ 1.6 కోటు కేటాయించబడిందని, ఇప్పుడు పాత్రరీ ధర పెంచడంవల్ల రాష్ట్ర ప్రభుత్వానికి అదనంగా రు. 70 లక్షలు ఖర్చు కాగలదని శ్రీ కేశవరావు వివరించారు

రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర విద్యాశాఖ కాగితం సరఫరా చేయవలసిందని ధరను, కేంద్ర పరిశ్రమలశాఖ నిర్ణయించిందని మంత్రి తెల్పారు.

నిరిపూర్ పేపర్ మిల్లువారు ధర పెంచడం చేయడాన్ని కలకత్తా హైకోర్టు ధృవపరచిందని అయితే ఈ సంబంధం సుప్రీంకోర్టు అపీలు చేయాలని సంకల్పించినట్లు శ్రీ కేశవరావు చెప్పారు.

నిరిపూర్ పేపర్ మిల్లువారు ధర పెంచడంపై రాజమండ్రిలోని ఎ. పి. పేపర్ మిల్లువారు కూడా అదే ధర కోరుతున్నారని మంత్రి చెప్పారు.

పరిశ్రమలకు కూడా సమాంతరంగా లను తీర్చవలసిన బాధ్యత వుందని శ్రీ కేశవరావు గుర్తుచేశారు.

మిల్లువారు పేపర్‌ధర పెంచడం, ఎక్సైజ్ సుంకాల మూలంగా ఆదరకు మార్కెట్ ధరకు పెద్ద వ్యత్యాసం వుండదని, మార్కెట్‌నుండి కొంత పేపరు కొనుగోలు చేయడం కొన్ని ప్రదేశాలనుండి అప్పుగా కాగితం తీసుకోవడం ద్వారా విద్యార్థులకు సకాలంలో పాఠ్యపుస్తకాలు సరఫరా చేసేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నామని శ్రీ కేశవరావు వివరించారు.

పాఠ్యపుస్తకాల ముద్రణకు రాష్ట్ర ప్రభుత్వానికి రెండువేలటన్నుల కాగితం అవసరం కాగా, ఇంతవరకు 400 టన్నుల మాత్రం అందింది. రాజమండ్రి మిల్లునుండి ఇప్పటి మరో 80 టన్నుల కాగితం వచ్చిందని, నిరిపూర్ నుండి రేపు మరో 70 టన్నుల పేపరు రాగలదని శ్రీ కేశవరావు చెప్పారు.

కలైడోస్కోప్

ఆకాశవాణి .... కాదు .... కాదు .... ఆలిండియా రేడియో ! ....

భూముల ఆక్రమణ ఫైళ్లు గల్లంతు?

హైదరాబాదు, జూన్ 11 :

భూఆక్రమణలస్వీకారానికి సంబంధించిన అనేక ఫైళ్ళు గల్లంతు చేయబడినట్లు తెలుస్తున్నదని, ఉస్మానాదికారసంఘం ఈ సమస్యను పరిశీలించిందని నేరస్థులు మరింత స్వేచ్ఛగా విహరించే అవకాశం ఉన్నదని లోక్‌దళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, శాసనసభ్యులు శ్రీ నుంకిర సత్యనారాయణ ఆరోపిస్తున్నారు

శ్రీ సత్యనారాయణ ప్రకటనలో ఇంకా ఇలా ఉన్నది.

గత మూడు మాసాలుగా పాలుతున్న భూఆక్రమణ ఉద్యోగం రగిడి శ్మశాన మిండిరాగాన పడుతున్నది. మొదటిమొదట గమనిస్తే భృతికోసం సాగిన భూమి ఆక్రమణ ప్రక్రియ రాను రాను పెద్ద వ్యాపారంగా మారిపోయింది. ఈ భూ ఆక్రమణ వ్యవహారం అంటనగరాలకే పరిమితం కాకుండా అనేక జిల్లాలలో విలువైన భూములు కలిగి అన్ని పట్టణాలలో జరిగినట్లు ఇప్పుడిప్పుడే బయటపడుతున్నది.

ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వంలోని పలువురు మంత్రులు మాజీ మంత్రులు, మాజీ ముఖ్యమంత్రులు ఈ భూ ఆక్రమణలో ప్రధాన భాగస్వాములనే విషయంలో ఎటువంటి సందేహం లేదని ప్రజలు భావిస్తున్నారు. ఇబ్రహీంఖాన్ అనేకమంది నాయకులకు ఇండ్లలో ప్రదేశం ఉన్నదని తాను ఋజువు చేయగలనని సవాలు చేసినప్పటికీ ప్రభుత్వం నోరు మెదపలేదు. అటి ప్రభుత్వం నేరస్థులను ఎలా పట్టుకోగలదో అర్థం కావడంలేదు.

భూ ఆక్రమణదారుల మొత్తం జాబితా రాష్ట్ర సచివాలయంలో ఉన్నదని మాజీ ముఖ్యమంత్రి ప్రకటించే అటువంటి జాబితా ఏదీలేదని ప్రస్తుత ముఖ్యమంత్రి చెబుతున్నారు. ఏది నిజమో తెలియడం లేదు.

నల్గొండ, వరంగల్, రంగారెడ్డి జిల్లాలలో, ఇతర పట్టణాలలో సీనియర్ మంత్రులు భూములు ఆక్రమించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. మంత్రులు, ఉన్నత ఉద్యోగులు ధనవంతులతో కలిసి లాభదాయకమైన వ్యాపారం చేస్తున్నారు.

ముఖ్యమంత్రి ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టు జడ్జిచేత విచారణ చేయించాలి

రాబోయే శాసన సభా సమావేశాలలో ప్రతిపక్షం దీనిపై సమైక్యంగా ప్రజల తరపున పోరాడుతుంది. ప్రభుత్వం తనకాలపు మెకారిటీతో ప్రతిపక్షపు దాని వలెం రాబోయే ఎన్నికలలో అనుకూలంచేస్తుంది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

1981 సంవత్సరమునందు ఉత్తమ తెలుగు చలనచిత్రాలకు రాష్ట్ర చలనచిత్ర అవార్డుల ప్రదానం

ఈ క్రింది కేటగిరీలలో రాష్ట్ర అవార్డులకు దరఖాస్తులు కోరబడుచున్నవి.

I) భారత దేశంలో తయారైన పూర్తి నిడివి గల చిత్రం.

II) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన సమైక్యత మీద తయారైన ఉత్తమ చలనచిత్రానికి శ్రీమతి సరోజినీ నాయుడు అవార్డు.

III) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునందు తయారైన డాక్యుమెంటరీలు, ఎడ్యుకేషనల్ చిత్రాలు మరియు బాలల చిత్రాలు.

నిర్మాతలు తమ ఎంట్రీలను డైరెక్టర్, సమాచార & పౌరసంబంధ శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాద్-500001 వారికి తేది 15-7-1982 న లేక అంతకుముందుగా చేరునట్లు పంపాలి.

★ పై చిరునామా నుండి పొందిన నిర్ణీత దరఖాస్తు ఫారము పంపిన వారిచేతనే దరఖాస్తు చేయబడును.

★ దరఖాస్తు ఫారములను ఏ. పి. ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, సికింద్రాబాద్ మరియు సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్, మద్రాసు వారి నుండి కూడా పొందవచ్చును.

★ ప్రవేశరుసుము క్రింద దరఖాస్తులతో పాటు ఫీచర్ ఫిల్మ్స్ కొరకు రూ. 100/- లకు ఈ క్రింది హెడ్ ఆఫ్ అకౌంటునకు పొందిన (ట్రెజరీ చలాన్సు జతపర్చి పంపవలయును).

'085- Information and Publicity— M.H.-35 other receipts— S.H.(02) Miscellaneouc Receipts.'

చెక్కులు అంగీకరించబడవు.

★ ఇతర కేటగిరీల చిత్రాలకు ప్రవేశ రుసుము లేదు.

★ డబ్బింగ్ చిత్రాలు, అనువరణలు మరియు రాష్ట్ర బహుమతులు లేదా కేంద్ర బహుమతులు పొందిన ఇతర భాషా చిత్రాల ఆధారంగా తీసిన చిత్రాలు పరిశీలించబడవు.

★ నిర్ణీత గడువు తేదీ తర్వాత చేరిన ఎంట్రీలు పరిగణింపబడవు.

★ 1981 సం. నందు సెన్సారు చేయబడిన చిత్రాలను మాత్రమే పంపవలెను.

డైరెక్టర్,
సమాచార మరియు పౌర సంబంధ శాఖ,
హైదరాబాద్.

1092/Advt/C2/5

ఏజెంట్లు కావలెను

1983 క్యాలెండర్లు, డైరీలు, కీచెయిన్లు కావలసిన ఆర్డర్లు బుక్ చేయుటకు కమీషన్ ఏజెంట్లు కావలెను. 5 పై జిలలో, 500 కొత్త డిజైన్లు, 2 లక్షల్ కలవు. హోల్సేల్, రిటైల్. దీపావళి పంపబడును.

Sri Venkateswara Calendars,
Post Box No 282
Sivakasi.

ఏజెంట్లు కావలెను

1983 సం. పు క్యాలెండర్లు కాలెండర్లు, బుక్ చేయుటకు ఏజెంట్లు కావలెను. మంచి కమీషనుతో, బోనసు, బహుమతులు. దరఖాస్తు చేయండి:

Sunflower Crafts
150.D Pal mandavarpu Colony
P. B, No. 86, Sivakasi. 626132

కావలెను

రీ టచ్చింగ్, ఫినిషింగ్ అండ్ కలరింగ్ పనులలో మంచి పరిజ్ఞానముగల ఒకలార్టిస్ట్ కావలెను. ఆకర్షణీయమైన జీతం, ఉచిత వసతి ఇవ్వబడును. హోరియంటల్ స్టుడియో, అర్బన్‌బ్యాంక్ రోడ్, బరంపురం (గంజాం) 760001 కి దరఖాస్తులు పంపుకొనవచ్చును.

సి.పి.డబ్ల్యు.డి. హైద్రాబాద్

ఈ దిగువ పనులు చేయుటకు (1) నుండి (4) వరకుగల ఐటమ్సులకు ఐటం రేటు/పర్సెంటేజి రేటు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, హైదరాబాద్ సెంట్రల్ డివిజన్ II, సెంట్రల్ పి.డబ్ల్యు.డి., ఎ. జి. ఆఫీసు కాంపౌండు, ఎక్స్‌టెన్షన్ 'డి' బ్లాకు హైదరాబాద్ 476 చే క్రమంగా ది 24-6-1982, 22-6-1982, 26-6-82 మరియు 26-6-82 నాడు సా. 3 గం. వరకు అందుకొనండి అదే రోజు సా. 3.30 గం.కు తెరువబడును. (1) హైదరాబాద్ ఎంబసీ పోర్టువద్ద క్రొత్త టర్మినల్ బిల్డింగ్ నందుగల కార్ పార్కింగ్ ఏరియాకు 2"-6" ఎత్తుగా రైలింగ్ ఏర్పాటు. అంచనా విలువ: రు. 27467/- (2) ఎస్.బి.ఇ.టి.బి. క్యాంపస్, యూసుఫ్‌గూడ, హైదరాబాద్‌లో నల్లా తారురోడ్డు ఏర్పాటు చేయుట. అంచనా విలువ రు. 1,38,598/- (3) సి. ఎ. లేగంపేట, హైదరాబాద్ వద్ద ఫ్లైడ్ మెటీరియోలాజికల్ ఆఫీసు కొరకు వసతి ఏర్పాటు చేయుట. అంచనా విలువ రు. 77,328/- (4) సి. ఎ., బేగంపేట, హైద్రాబాద్ వద్ద సి.జి.హెచ్.ఎస్. సైటు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించుట. అంచనా విలువ రు. 28,692/- వరకుగల మరియు టెండరు ఫారములకు (1) (3) & (4) ఐటమ్సులకు రు. 20-90 మరియు (2) వ ఐటంకు రు. 30 మరియు అమ్మకపు పన్ను చెల్లించి (తిరిగి ఇవ్వబడదు) (1) & (2) ఐటమ్సులకు ది 22-6-28 నాడు సా. 4 గం. వరకున్ను (3) & (4) ఐటమ్సుల విషయంలో 24.6.82 వరకున్నూ అదనపు పన్ను క్లియరెన్స్ సర్టిఫికేటు (1) నుండి (4) వరకుగల ఐటం విషయంలో) దాఖలు పర్చి పొందవచ్చును. టెండరు ఫారములు తగిన అంగతికి చెందిన నాన్ సి.పి.డబ్ల్యు.డి. కాంట్రాక్టర్లకు వీరు గత ఐదేండ్లలో ఐటం (2) విషయంలో ఒక్కొక్కటి కనీసం రు. 2,00,000 విలువగల పనులు పనులు, ఐటం (3) విషయంలో కనీసం రు. 60,000 విలువగల ఒకే ఒక పనిని మరియు ఐటం (4) విషయంలో రు. 25,000 విలువగల పని సంతృప్తికరంగా పూర్తి చేసినట్లు బుజువు పత్రమును తగిన అధికారి నుండి పొంది దాఖలు పర్చితేనే టెండరు ఫారములు జారీచేయబడును.

davp 635(383)/82

నీటి ఎద్దడి నివారణకు రు. 4 కోట్లు: కడప జిల్లా పరిషత్ విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

కడప, జూన్ 11

కడప జిల్లాలో మంచినీటి కొంతమేర తీర్చేందుకు ఈ జిల్లాకు రు. 4 కోటు కేటాయించవలసిందిగా జిల్లా పరిషత్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

జిల్లా పరిషత్ అధ్యక్షులు, సభ్యులు ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రాంకు ఒక వినతి పత్రాన్ని సమర్పిస్తూ వ్యవసాయ నీటిపారుదల ప్రాజెక్టులు ఉన్నచోట రక్షిత నీటి ఎత్తకాలు అమలు పరిచి, పెద్దల ద్వారా గ్రామాలకు మంచినీరు సప్లై చేసేందుకు ఉత్తర్వులు జారీచేయవలసిందిగా సూచించారు.

బలహీన వర్గాలవారి గృహ నిర్మాణానికి కడప జిల్లాకు కనీసం రు 2 కోటు మంజూరు చేయాలని వినతి పత్రంలో కోరడం జరిగింది.

జాతీయ ఉపాధి పథకం క్రింద మంజూరు చేయండి నిర్మాణ దశలలో నిలిచిపోయిన పనులకు కోటి రూపాయలు, ఇకికి అదనం పథకం క్రింద పూర్తి చేయబడిన పనులకు గాను పెండింగులో ఉన్న బిల్లుల చెల్లింపుకు రు 2 లక్షలు వెంటనే విడుదల చేయాలని కోరడం జరిగింది.

అలగనూరువద్ద బాలెన్సింగ్ రిజర్వాయర్, ఇప్ప వెంటవద్ద గగంకల రిజర్వాయర్, వెంపలి- గండిపాడిక్షేత్ర సంగనపల్లి ప్రాజెక్టులు, వాణివిత్తప్పాజెక్టు, శ్రీశైలం ప్రాజెక్టు కుడికాల్వ పనులు పరిష్కరించి పనికి సంబంధించి ప్రాథమిక సర్వే పూర్తిచేసేందుకు, కేటాయింపులను అధునీకరణచేసి అనుసంధానం అయినటు సాగుకు కృషిచేయాలని జిల్లా పరిషత్ ప్రభుత్వాన్ని కోరింది.

కడపలో బాలుర ప్రత్యేక జూనియర్ కళాశాలను ఏర్పాటుచేయాలనీ జి. పెంటయ్య స్థలాన్ని కేటాయించాలని జిల్లా పరిషత్ విజ్ఞప్తి చేసింది.

వెంకటాపూర్‌లో ఎత్తిపోత పథకానికి శంకుస్థాపన

కరీంనగర్, జూన్ 11:

కరీంనగర్ జిల్లా చేనులవాడతాలూకా వెంకటాపూర్ గ్రామంలో ఎత్తిపోతల పథకానికి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి శ్రీ చల్లా రాంభూపాల్ రెడ్డి ఇటీవల శంకుస్థాపన చేశారు.

ఈ పథకానికి గురి లక్షలు ఖర్చు అవుతాయని పంచాయతీరాజ్ అధికారి చెప్పారు. ఈ పథకం నిర్మాణాన్ని పంచాయతీరాజ్ నిర్మించాలా లేదా రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ నిర్మించాలా అనే సందేహంలో అధికారులు ఉన్నారు. వాస్తవంగా చూసినట్లయితే 2 ఎకరాల పరిమితి దాటినట్లయితే రాష్ట్ర ఇరిగేషన్ కార్పొరేషన్ పథకాలతో ఎత్తిపోత పథకం నిర్మాణం కావాలి. ఇక్కడ హరిజనులు, బలహీన వర్గాలవారికి చెందిన 140 ఎకరాల భూమి ఉన్నది.

శంకుస్థాపన తరువాత మంత్రి మాట్లాడుతూ, ఎత్తిపోతల పథకం వచ్చే సెప్టెంబర్ నాటికల్లా పూర్తి కావటయితే పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ పథకం పనిమీద దృష్టి తీసుకోవలసి ఉంటుందని ఆదేశించారు.

ఈ పథకం నిర్మాణానికి నిధులు ఏ శాఖనుండి రావాలి అనేది సమస్యగా ఉన్నది. (కిం)

ట్రయినింగ్

మీరు Xth తప్పినా లేక పాస్ అయినారేడియో మరియు టెలివిజన్ మెకానిజం నేర్చుకోండి. మీ స్వశక్తితో సంపాదించండి. టేప్ రికార్డర్, రికార్డు ప్లేయర్ కోర్సులుకూడా కలవు. వివరములకు 2 ఎం.ఒ. లేదా సంప్రదించండి. H.O. శాంతి రేడియో ట్రయినింగ్ సెంటర్, ఏలూరు రోడ్డు, సీతారామపురం, విజయవాడ-4 B.O. గాంధి చౌక్, ఆంధ్ర బ్యాంక్ ఎదురుగా— ఖమ్మం.

సి.పి.డబ్ల్యు.డి., హైద్రాబాద్

ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు సీలు వేసిన ఐటం రేటు టెండర్లు I వ పనికి ది 21-6-1982 సా. 3 గం. వరకున్ను, 2 వ నెం. పనికి 18-6-82 సా. 3 గం. వరకున్ను, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఎలెక్ట్రికల్), హైదరాబాద్ సెంట్రల్ ఎలెక్ట్రికల్ డివిజన్ నెం. I సి. పి. డబ్ల్యు.డి., నిర్మాణ భవన్, సుల్తాన్ బజార్, హైదరాబాద్-1, వారిచే అందుకోబడి, అదే రోజు సా. 3-30 గంటలకు తెరువబడును.

(1) కేంద్రీయ విద్యాలయ (హెచ్ II) వువ్వల్, హైదరాబాద్ కొరకు భవనముల లోపలి వైపు ఎలెక్ట్రికల్ బిగింపులు, ఫ్యాన్లు ఏర్పాటు చేయుట అంచనా విలువ రు. 69671. (2) ఇండియన్ గ్రెయిన్ స్టోరేజి ఇనిస్టిట్యూట్, రాజేంద్ర నగర్, హైదరాబాద్ వద్ద గల ఫీల్డ్ స్టేషన్ కొరకు ఆఫీసు భవనములోలోపలి వైపు ఎలెక్ట్రికల్ బిగింపులు మరియు ఫ్యాన్లు పవర్ వైరింగుతో సహా ఏర్పాటు చేయుట. అంచనా విలువ రు. 60,689. పైన తెలిపిన మరియు టెండరు ఫారములకు రు. 20 80 (తిరిగి ఇవ్వబడదు.) వంతున చెల్లించి టెండర్లు తెరవటకు రెండు రోజులు ముందుగా పని రోజులలో సా. 3 గంటల వరకు పొంది వచ్చును. davp 635(398)/82

కంబైన్డ్ డిఫెన్స్ సర్వీసు ఎగ్జామినేషన్ నవంబర్ '82

75 ఐ ఎం ఎ/నావల్ అకాడెమి / ఎయిర్‌ఫోర్స్ అకాడెమి 134F (పి) 83 జూలై కోర్సు మరియు 38 పెర్మ్ సర్వీస్ కమిషన్ (నాన్- టెక్నికల్) 83 అక్టోబర్ కోర్సుల కొరకు యునైటెడ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వారు ప్రవేశ పరీక్షను తేది 1982 నవంబర్ 7 న ఎన్నుకోబడిన కేంద్రాలలో నిర్వహించెదరు.

వయో పరిమితి: ఐ ఎం ఏ/నావల్ అకాడెమి/ఎయిర్‌ఫోర్స్ అకాడెమిలో ప్రవేశమునకు 1961 జూలై 2 కు పిదప మరియు 1964 జూలై 1 కి లోపు జన్మించి యుండవలెను. ఆఫీసర్స్ ట్రేనింగ్ స్కూళ్లు, మద్రాసులో ప్రవేశమునకు 1960 జూలై 2 కు పిదప మరియు 1964 జూలై 1 కి లోపు జన్మించి యుండుటలేదు.

విద్యార్హతలు: గుర్తింపబడిన యూనివర్శిటీ నుండి డిగ్రీ లేదా తత్సమానమైనది. (ఎయిర్‌ఫోర్స్ అభ్యర్థుల విషయంలో ఫిజిక్స్ మరియు/లేదా లెక్కలతో)

దరఖాస్తులకు ఆఖరు తేదీ: 1982 జూలై 12.

విదేశాలలో గాని, అండమాన్ మరియు నికోబార్ దీవులు, లక్షద్వీప్, అస్సాం, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, మిజోరం, మణిపూర్, నాగాలాండ్, త్రిపుర, సిక్కిం మరియు జమ్ము కాశ్మీర్ రాష్ట్రం లోని లడక్ డివిజన్‌లో నివసిస్తున్న అభ్యర్థులకు — 1982 జూలై 26.

పూర్తి వివరాలు దరఖాస్తు ఫారములలో లభించును. ఇవి రు 2/- నగదుగా ఎంపోస్ట్ కార్డు పోస్టల్ ఆర్డర్ ధర చెల్లించి యు పి ఎస్ సి, షాజహాన్ రోడ్, న్యూఢిల్లీ — 110011 వారి నుండి పొందవచ్చును.

దరఖాస్తు ఫారములు అన్ని రిక్రూటింగ్ ఆఫీసులు, మరియు/లేదా హెడ్ క్వార్టర్స్, ఎయిర్ ఫోర్స్ ఎస్టాబ్లిష్‌మెంట్, ఆఫీసర్స్ ట్రేనింగ్ స్కూల్ మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ పోలీస్ అకాడెమి, హైదరాబాద్ వారి వద్దను మరియు నావల్ ఆఫీసర్ - ఇన్-చార్జి, కేరళ, మద్రాసు, కతియవార్, అండమాన్ & నికోబార్ దీవులు మరియు గోవా వారి వద్ద కూడా ఉచితంగా లభించును. davp 686(16)/82

జంట నగరాలలో సినిమాలు

తెలుగు:

కోడెనాగు మొగుడు — జనతా, శామ్, సత్యం 70, కోటార్క్ 70, పారడైజ్
రంగూన్ రౌడీ — విజయ
కొండవీటి సింహం — జగత్
చిటాపటా కిష్కిలేవు — శాంత
టిక్ టిక్ టిక్ — విమల్
ఉపకోడళ్ళు — రీగల్
జనిస్ వొచారి — తారకరామా, రాజేశ్వర్.
కలహాల కాపురం — సుదర్శన 35.
నాటుగు నంగలాట — దివ్య 70, అంజలి
ఇంట్లో రామయ్య-వీధిలో కృష్ణయ్య — శాంతి, విజయలక్ష్మి — వంద్య 70.
అడవిరాముడు — సంగం
శ్రీకృష్ణావతారం — పరుకి
బలియుగ శాంతిసందేశం — సాగర్
తండ్రీకొడుకుల సవాల్—సుదర్శన్ 70 శేషమహల్ కిమరి
శుభలేఖ — సంధ్య 35, అలంకార్, మీరాడీలక్స్ (దేవి, శోభన
రాధమ్మ మొగుడు — వెంకటేశ్ మీనా, తిరుమల. చిత్రాలి

హిందీ:

రాజేపుట్ — పరమేశ్వరి, రామ్, సత్యరాజ్, సుధా 35.
బరేలీకి ఆగ్ — ప్రభాత్ 70 విశ్రాంతి, అల్కా, ఆనంద్.
నాగిన్ — శ్రీరామణ
త్రిశూలి — మినిపాలస్
దూలి కా ఫూల్ — లత
నయుకీ హాలాలి — మహేశ్వరి, మంజు సురాజ్
షాకిన్ — వనహీన 70
అంగూర్ — నవరంగ్
దేశ్ ప్రేమీ—వెంకటరమణ — 70
నసమ్ తేరకసమ్ — రాయల్, ఉమ్రావ్ జాన్ — జిలిపాద్
హోక్ కి పుకార్ — ఆలోక్
భోలిసిక్కా — జమ్మాద్
రజియా — రాజాడీలక్స్
అనగన్ కి కాలి — రామకృష్ణ 35
అశాంత — రామకృష్ణ 70, ప్రభాత్ 35, ప్రభాత్, అశ్వ, స్కైలైన్, అంబ, గౌరి
మజూర్ జిందాబాద్ — విశ్వాపతి
సబ్ పే బడ్కర్ కౌన్ — వసంతార్
ఉస్తాది ఉస్తాద్ సే — సుభాష్
దోస్తానా — యశోధరా
రోటి కపడా అవుర్ మకాన్ - మినర్వా
జిందగి — శిల్పకళ
అమర్ అక్బర్ అంతోనీ — అమర్
కర్తవ్య — సుజాతిలక్స్
తీస్రి ఆంఖ్ — ప్రకాశ్

ఇంగ్లీషు:

ది మాన్ ఫ్రమ్ ది గోల్డెన్ గన్ — అమరావతి (ప్రతి రాత్రి 6-15 గం)
రాలీ — జనతా 35
జులియస్ — టవోలి
సుపర్ మాన్ II — సంతోష-70
ఫిస్ట్ ఆఫ్ ఫ్యూరీ — [illegible]
ఐ యామ్ ఫారీ హిప్పోపోటమస్ — పాలా
డెలాప్పింగ్ — శ్రీనివాస-35
కిల్లర్ స్పై (09 — లిబర్టీ
కేట్ ఫమ్ బౌలర్ స్పేస్ — అమరావతి
ది మాన్ ఫ్రమ్ బోగర్ట్ పేస్ — పరేంగ్ 35
జిప్ లక్ — షాహిన
జాస్ — నగీన్ (3.45)
స్ట్రీట్ ఫైటర్ సూపర్ 7 బిలింగ్ కెరా — ప్రిన్సిలాండ్

మలయాళం:

ఐ లవ్ యు — లెట్ హౌస్

ఉదయం సినిమాలు

తెలుగు:

కలియుగ శాంతిసందేశము — సంధ్య 70 మినర్వా.
అండమాన్ -
మాన్ ఉడు దానవుడు - కీర్తన
గుడిపాటి — పతి
త్రిశక్తి — 0
పట్నం మొగుడు
పల్లెటూరి పిల్లాడు — వెంకటరమణ 70
ఈడుజోడుకాడు - రాజేశ్వర్
రంగూన్ రౌడీ - దివ్య 70
బంగారోటుసింహం - పారడైజ్
మునలోడికి దివిసీమ వందుగా — కిశోర్
ఇంట్లో రామయ్య-వీధిలో కృష్ణయ్య - లత
గృహప్రవేశం - సంగం, అంజలి, సర్కస్.
కలిలిక్కుడు - శాంతి
ముద్దపందిరి - సుదర్శన్ 35
ప్రేమాభిషేకం — శ్రీవిజయ35
బాలవాగు — అలంకార్
జైసంతోషి మాత — వంధ్య 35, అమరావతి
మగాడు — విశ్రాంతి
స్వేచ్ఛరీ — సత్యం 70
డాక్టర్ చక్రవర్తి - సుభాష్

హిందీ:

మజ్దూర్ జిందాబాద్ - నవరంగ్, సంగీత్
జై సంతోషిమా — మహేశ్వర 70
అజనబీ - జమ్మాద్
బాతార్ - సంతోష్ 70.
అంగూర్ - మంజు
పాయల్ కి ఝంకార్ - దిల్‌షాద్
జీవన్‌ధారా - రాయల్
అర్మాన్ — నవ్య
ఘుమండి — ఆలోక్
అవతార్ — బర్‌హిన్ 70
బుగళ్ భగత్ — ప్రభాత్ 70
పత్థర్ — పరమేశ్వరి

తమిళం:

పరువమెయిన్ విరం శివ్వు—అనంద్
అరుర కావియం — పాలా
టిక్ టిక్ టిక్ - టవోలి, లిబర్టి

మరాఠీ:

అప్లానవరన్ సోగాబాయి . మనోహర్

ఇంగ్లీషు:

ది బుల్లెట్ ట్రెయిన్ — సంగీత్ (1.45 PM)

టీవీలో ఈరోజు

అరవింద్ దేశాయ్ కే అజీత్ దాస్తాన్
హిందీ చిత్రం.

వివాహాలు

శ్రీ కొలు వీరభద్రయ్య ద్వితీయ పుత్రికి చి॥ ల॥ సౌ॥ వెంకటలక్ష్మికి మేడేపల్లి వాస్తవ్యులు శ్రీ సామినేని వెంగళరావయ్య తృతీయ పుత్రుడు చి॥ రాజశేఖర్‌కు ఇచ్చి అల్వారు గూడెలో తమ స్వగృహమందు 11 వ తేదీ శుక్రవారం ఉదయం పెళ్లి గా వివాహం జరిపించారు. వివాహానికి పలువురు పెద్దలు ప్రముఖులు వివాహానికి విచ్చేసి వధూవరులకు ఆశీర్వదించారు.

★ ★ ★

శ్రీ కొంపల్లి ఆంజనేయశాస్త్రి తమ ద్వితీయ పుత్రిక చి॥ ల॥ సౌ॥ శ్రీమతి రాంబాబుకు శ్రీ శ్రీ ముదిగొండ విశ్వనాథం గారి జ్యేష్ఠ పుత్రుడు చి॥ నాగేశ్వరరాజుకు ఇచ్చి వరంగల్ శ్రీకృష్ణ కాలనీలోని తమ స్వగృహమందు 11 వ తేదీ ఉదయం పెళ్లి గా వివాహం జరిపించారు. వివాహానికి పెద్దలు ప్రముఖులు వివాహానికి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

★ ★ ★

శ్రీ అత్యంగి నాగనృసింహమ్ తమ ద్వితీయ పుత్రిక చి॥ సౌ॥ నాగలక్ష్మిని పాలకొలు తాతపల్లి చి॥ శే॥ బొండాడ వెంకటలక్ష్మి వనసంపాలు వ అయిదవ కుమారుడు చి॥ కాశీ విశ్వేశ్వరరావుకు ఇచ్చి ఆదివారిగూడెంలో శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ సన్నిధిలో వైభవంగా వివాహం జరిపించారు. వివాహానికి పెద్దలు ప్రముఖులు వివాహానికి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించారు.

భూముల అమ్మకము వేలము ప్రకటన

అనంతపురం జిల్లా, శింగనమల తాలూకా, బుక్కరాయసముద్రం గ్రామములో యుండే శ్రీ వొందవిరాటి వెంకటరమణప్పకు చెందిన సర్వే నెం. 17 విస్తీర్ణము 59.84 ఎకరముల భూమి-భూమి (12 ప్లాట్లు) 19-6-82 శనివారం 10 గంటలకు అనంతపురం జిల్లా, దేవాదాయ శాఖ అసిస్టెంటు కమీషనరు వారి కార్యాలయములో దేవాదాయశాఖ అసిస్టెంటు కమీషనరు వారి సమక్షమున బహిరంగ వేలము ద్వారా విక్రయించబడును. వేలము షరతులు అనంతపురం జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంటు కమీషనరు వారి కార్యాలయమున తెలుసుకొనవచ్చును.

యం. నారాయణ రెడ్డి
కార్యనిర్వహణ అధికారి.
తేదీ: 3-6-82

అంధ్రసచిత్ర వారపత్రిక తప్పక చదవండి.

సిద్ధ వైద్యము

అభినవ ధన్వంతరి శ్రీ కారగంశెట్టివారు కుష్ఠు, బొల్లి, చెవుడు, మూగ, ఉబ్బసము వంటి దారుణ రోగములు నివారించి రోగుల నోటి వ్రాతలు దిద్ది, జీవితాలను ఉద్ధరించుచున్నారు. నిర్విషతుపధములు కేవలము చెట్ట మూలికలు.

వివరాలకు:
శ్రీ కారగంశెట్టి యోగాశ్రమము,
ముదుంపాడు పోస్టు,
రాయచోటి తాలూకా, కడప జిల్లా.

కావలెను

డాక్టర్ జాకీర్ హుస్సేన్ జూనియర్ కళాశాల
ఇబ్రహీంపట్నం, విజయవాడ.

అర్హత కలిగిన అభ్యర్థుల నుండి ఈ క్రింది ఉద్యోగములకు 25.6.82 తేదీ లోగా దరఖాస్తులు కోరబడుచున్నవి.

దరఖాస్తు కాపీని డి. ఇ. ఓ. కృష్ణా, మచిలీపట్నం వారికి, R. I. O. బోర్డ్ ఆఫ్ ఇంటర్ మీడియట్ ఎడ్యుకేషన్, గుంటూరు వారికి పంపవలెను.

1. కెమిస్ట్రీలో జూనియర్ లెక్చరర్ (O C)
2. బోటనీలో జూనియర్ లెక్చరర్ (O C)

కరస్పాండెంట్,

పురపాలక సంఘ కార్యాలయము, సదాశివపేట (మెదక్ జిల్లా)

No. B/971/1982

టెండరు నోటీసు

నం. 1982-83 నకు ఈ దిగువ వస్తువులు సరఫరా చేయుటకు సీలువేయబడిన టెండర్లు రిజిస్టర్డ్ పరమాల నందే. పురపాలక సంఘ కమీషనర్ సదాశివపేట గారిచే తేది 23-6-82 సాయంత్రము గం. 4.30 వరకు స్వీకరించి అదే రోజు సాయంత్రము గం. 4.30 లకు టెండరుదారుల ఎదుట విప్పబడును.

టెండరు షెడ్యూల్స్ కొరకు దరఖాస్తు వ్రాయుచో ఆఖరు తేది 18-6-82 మరియు షెడ్యూల్స్ బదించే ఆఖరు తేది 20-6-82.

వరుస సంఖ్య	వస్తువుల పేర్లు	కట్టబడిన E.M.D. దరావతు	టెండరు షెడ్యూల్ విలువ	వస్తువుల సరఫరా చేయు కాలము
1	2	3	4	5
		రు.	రు.	
1.	ఆఫీసు స్టేషనరీ	150.00	10.00	ఆర్డరు తేదీ నుండి 15 దినములలో
2.	పారిశుద్ధ్య వస్తువులు	150.00	10.00	,, ,,
3.	వీటిసరఫరా వస్తువులు	250.00	10.00	,, ,,
4.	ఎలక్ట్రిక్ వస్తువులు	150.00	10.00	,, ,,

నిబంధనలు

1. టెండరు డిపాజిట్టు జమకట్టిన రసీదును టెండరుతోటి జతపరచవలయును.
2. టెండరు షెడ్యూల్ ధర తిరిగి వాపసు ఇవ్వబడదు. మరియు వేలోకంతకు నర్దుబాటు చేయబడదు.
3. ఏకారణము తెలుపకుండయే ఏదైనగాని లేక అన్ని టెండర్లను అంగీకరించక పోయ్యే నిర్ణయమున్నది.
4. E.M.D. లు చెక్కు రూపములో అంగీకరించబడవు.
5. ఇతర వివరములకు కమీషనర్ గారిని సంప్రదించి వివరములు పొందవచ్చును.

(సం) మహమ్మదు యూనుస్ అలీ, బి.ఎ.
కమీషనరు పురపాలక సంఘం, సదాశివపేట.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

డైరెక్టరు వారి కార్యాలయము, ఇండియన్ మెడిసిన్స్ అండ్ హోమియోపతి డిపార్టుమెంటు ఏ. పి. హైదరాబాద్.

నోటిఫికేషన్

శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ ప్రాంతానికి చెందిన అభ్యర్థుల కోసం ఆయుర్వేదంలో బి. ఏ. ఎం. ఎస్ డిగ్రీ కోర్సు నందు ప్రవేశమునకుగాను ప్రవేశ పరీక్ష:

రాయలసీమ ప్రాంతంలో ఒక క్రొత్త ఆయుర్వేద కళాశాలను ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కళాశాల ప్రారంభించడానికి కొంత సమయం తీసుకొంటుంది. గత్యంతర ప్రభుత్వ ఆయుర్వేదిక్ కళాశాల, హైదరాబాద్ నందు గల బి. ఏ. ఎం. ఎస్. కోర్సులో శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ ప్రాంతానికి చెందిన అభ్యర్థుల ప్రవేశానికై (20) అదనపు సీట్లను (స్థానికేతర అభ్యర్థులకు 15% సీట్లకు సహా) తాత్కాలికంగా మంజూరు చేయడమైనది. ఈ అదనపు సీట్లు క్రొత్త ఆయుర్వేద కళాశాలను ఆ ప్రాంతంలో ప్రారంభించేవుదు బదిలీ చేయబడును.

1982-83 విద్యా సంవత్సరం నందు బి. ఏ ఎం. ఎస్. (ఆయుర్వేదిక్) నందు ప్రవేశమునకుగాను ఏ డైరెక్టరీ, ఇండియన్ మెడిసిన్స్ అండ్ హోమియోపతి డిపార్ట్‌మెంటు వారిచే ఒక ప్రవేశ పరీక్ష నిర్వహించబడును. ఈ ప్రవేశ పరీక్ష జరుగు తేదీ మరియు స్థలము అర్హులైన అభ్యర్థులకు హాల్ టిక్కెట్లలో పాటుగా తర్వాత తెలియజేయబడును.

అర్హతలు:

బి. ఏ. ఎం. ఎస్. కోర్సునందు ప్రవేశము కోరు అభ్యర్థులు 1982 అక్టోబర్ 31 వ తేదీనాటికి 16 యేండ్లు నిండియుండి, ఇంటర్మీడియట్ పరీక్షను బి యోలజీ, ఫిజిక్స్ & కెమిస్ట్రీ సబ్జక్టులలో పూర్తిచేసి, సైన్సు సబ్జక్టులో 40% నకు తక్కువ కాని మార్కులతో ఉత్తీర్ణత పొంది వుండవలెను. అంటే ఎస్. సి.లు & ఎస్. టి.లకు చెందిన అభ్యర్థుల విషయంలో పూర్తిగా అవసరమైన కొంత మార్కులు సడలింపు కలిగి వుండును. ఇంటర్మీడియట్ పరీక్షకు హాజరై వుండి ఫలితాలకోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు కూడా దరఖాస్తులు దాఖలుపర్చవచ్చును. అంటే ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాలు ప్రకటించబడిన తర్వాత ప్రవేశ నిబంధనలలోని ప్రొవిజన్ ప్రకారం ప్రవేశానికి గల వారి అర్హతలకు లోబడి వాటిని పరిశీలించెదరు.

పైన చెప్పిన బి. ఏ. ఎం. ఎస్. కోర్సునకు ప్రవేశ పరీక్ష కొరకై సరియైన దరఖాస్తు ఫారమును పాటు సర్టిఫికేట్ కాపీలతో పాటు వారు మెట్రిక్యులేషన్ అభ్యర్థనను ప్రిన్సిపాల్, ప్రభుత్వ ఆయుర్వేదిక్ కాలేజి, హైదరాబాద్ వారికి పంపవలెను. దానితో పాటుగా దరఖాస్తు ఫారములు మరియు ప్రాస్పెక్టస్‌కై రు. 10/- లకు ఈ క్రింది హెడ్ ఆఫ్ అకౌంట్‌నకు చెల్లించి పొందిన చలానాను జతపర్చి పంపవలెను.

'080- Medical— B. Other Systems of Medicine— MH-05— Ayurvedic— SH.(3) Other receipts.'

తేది 7-1-1982 నాడు జారీ చేయబడిన నోటిఫికేషన్ ప్రకారం ఇప్పటికే దరఖాస్తులు దాఖలుపర్చిన ఈ ప్రాంతపు అభ్యర్థులు తిరిగి దరఖాస్తులు పంపవలసిన అవసరం లేదు.

దరఖాస్తు ఫారం మరియు ప్రాస్పెక్టస్ పోస్టు ద్వారా పొందగోరు అభ్యర్థులు ప్రిన్సిపాల్, ప్రభుత్వ ఆయుర్వేదిక్ కాలేజి, హైదరాబాద్ వారికి వ్రాసి పంపవలెను. దానితో పాటుగా దరఖాస్తు ఫారములు మరియు ప్రాస్పెక్టస్‌కై రు. 10/- లకు ఈ క్రింది హెడ్ ఆఫ్ అకౌంట్‌నకు చెల్లించి పొందిన చలానాను జతపర్చి పంపవలెను.

'080- Medical— B. Other Systems of Medicine— MH-05— Ayurvedic— SH.(3) Other receipts.'

తేది 7-1-1982 నాడు జారీ చేయబడిన నోటిఫికేషన్ ప్రకారం ఇప్పటికే దరఖాస్తులు దాఖలుపర్చిన ఈ ప్రాంతపు అభ్యర్థులు తిరిగి దరఖాస్తులు పంపవలసిన అవసరం లేదు.

దరఖాస్తు ఫారం మరియు ప్రాస్పె

"సమస్యలకు సర్వరోగ నివారిణి"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 10 : సమాజంలోని సామాజిక, ఆర్థిక సమస్యలు రిక్షాలకు నూతన 20 సూత్రాల పథకాన్ని అచ్చితంగా అమలు జరపడం సర్వరోగ నివారణి అని ముఖ్యమంత్రి శ్రీ భవనంవెంకట్రామ్ పేర్కొన్నారు.

గత జిల్లాలో 20 సూత్రాల పథకం అమలు జరుగుతున్న తీరు తెన్నులను మంగళవారం ముఖ్య మంత్రి సమీక్షించారు. జిల్లా అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే అన్ని శాఖల మధ్య సమన్వయం అవసరమని ఆయన చెప్పారు.

చెయ్యేరు ప్రాజెక్టును సకాలంలోపూర్తి చేసేందుకు అవసరమయిన నిధులను సమకూర్చగలమని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. చెయ్యేరు ప్రాజెక్టుకు రూ 14 కోట్లు ఖర్చు కాగలదని అంచనా. ఈ ప్రాజెక్టువల్ల 23 వేల ఎకరాలు సాగవుతాయి. ఇంత వరకు ఈ ప్రాజెక్టుకు రూ 4 కోట్లు ఖర్చు చేశారు. ప్రతి ఏటా రూ 3 కోట్లు విడుదల చేస్తే వచ్చే మూడేళ్లలో ప్రాజెక్టు పూర్తి అవుతుంది. కె. సి. కాలువ చివరి ప్రాంతాలవారికి నీరు అందక పోవడాన్ని స్థానిక శాసన సభ్యులు, సమితి అధ్యక్షులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లగా, అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి వెంటనే పరిశోధన జరపవలసిందిగా నీటిపారుదల శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు.

బుగ్గవంక మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వ అనుమతి లభించవలసి వుందనీ, ఈ విషయమై కేంద్రంతో సంప్రదిస్తామని శ్రీ వెంకట్రామ్ వాగ్దానం చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రూ 6.80 కోట్లు ఖర్చవుతుంది.

ప్రణబ్ స్పష్టీకరణ

"పన్నుల పద్ధతి సరళం ప్రశ్న లేదు"

మద్రాసు, జూన్ 10: పన్నుల వ్యవస్థను సరళం చేస్తే అది జటిలమై కూర్చుంటుందంటూ కేంద్ర మంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ తోసి పుచ్చారు.

ఇటీవల ఆదాయం పన్ను కార్యాలయం సమీపంలో కొత్త భవనానికి ఆయన ప్రారంభోత్సవంచేస్తూ, పన్నుల ఎగవేతదారులున్నంత వరకు సగటు పద్దతిగాని, అతి సరళ పద్ధతిగాని ఉండజాలదని అన్నారు.

అభివృద్ధి వ్యయాలను పన్నులను సమకూర్చేవిధంగాను, ఆర్థికవ్యత్యాసాలను తగ్గించి అర్థ శక్తి కొందరి చేతుల్లో కేంద్రీకృతమయ్యే స్థితిని నివారించే పద్ధతిలో పన్నుల వ్యవస్థ ఉండాలని ఆర్థిక వ్యవస్థలో భావన చేయబడిందని ఆయన వివరించారు.

పథకం అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. రామచంద్రన్— సమర్థవీయమైన విరాళాలకు ఆదాయంపన్ను మినహాయింపు ఉండాలని సూచించారు.

తమిళనాడులోపారిశ్రామికాభివృద్ధి గట్టిగా ఇంకా ఆరంభంకావల్సి ఉందని శ్రీ ప్రణబ్ ముఖర్జీ అంగీకరిస్తూ, పరిశ్రమలు లేని మూడు జిల్లాల్లో ఈ ప్రణాళికాంతంలోపుగా పారిశ్రామిక కార్యకలాపాలు ఆరంభించే చర్యలు తీసుకోనబడుతున్నాయన్నారు.

కేంద్ర సహకారం, రాష్ట్రాల సహకారమే కాకుండా స్థానిక వనరులు లభించడం మీద కూడా పారిశ్రామికాభివృద్ధి ఆధారపడి ఉంటుందని, వివిధ రాష్ట్రాల్లో వెనుకబడ ప్రదేశాలలో పరిశ్రమలు వీర్పడే విధంగా వ్యూహరచన చేయటానికి ప్రభుత్వం కృషిచేస్తున్నదని శ్రీ ముఖర్జీ అన్నారు.

జాతీయ బ్యాంకుల రంగం గ్రామీణ రంగ ఋణఅవసరాల్లో 60శాతంవరకు ప్రస్తుతం తీర్చగల్గుతున్నదని శ్రీ ముఖర్జీ అన్నారు. గ్రామ ప్రదేశాల ఋణ అవసరాలు తీర్చేందుకు పబ్లిక్‌రంగ ప్రైవేటు రంగ బ్యాంకులు మరింత చొరవతో వ్యవహరించాలని ఆయన అన్నారు.

పదేళ్ల క్రితం బ్యాంకులు జాతీయం అయినప్పటి నుండి శాఖలు 8000 నుండి 36000కు పెరిగాయని, గ్రామీణ ప్రదేశాలలో 2000 నుండి 18000కు పెరిగాయని ఆయన అన్నారు. 1969లో గ్రామీణ శాఖలు రు. 54 కోట్ల ఋణముతీయగా ప్రస్తుతం రు. 2500 కోట్లు ఇస్తున్నాయని ఆయన చెప్పారు.

సత్యసాయి కాలేజి టీచర్ల జీతాలు: ప్రిన్సిపాల్ వివరణ

అనంతపురం, జూన్ 11:

శ్రీ సత్యసాయి మహిళా కళాశాలలో పదిమంది ఉపాధ్యాయినులకు 3 మాసాలుగా వేతనాలు చెల్లించలేదని కొన్ని పత్రికలలో వచ్చిన వార్తను ఈ కాలేజి ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో ఖండించారు. "ఈ ఉపాధ్యాయినులకు వేతనం రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది. కాని ప్రభుత్వం ఇంతవరకు గ్రాంట్లను విడుదల చేయలేదు. అయినా ఉపాధ్యాయినులు ఇబ్బంది పడకుండా ఉండేందుకోసం రెండు మాసాల వేతనాలు యాజమాన్యం అడ్వాన్సుగా ఇచ్చింది. తమకు మానేజిమెంట్ ఉపాధ్యాయినులకు మూడు మాసాలుగా వేతనాలు చెల్లించలేదని విడదీయడం సమంజసం కాదు. నిజం చెప్పాలంటే, కళాశాల మానేజిమెంటుకు, ఉపాధ్యాయినులు అడ్వాన్సుగా తీసుకున్న రెండు మాసాల వేతనాలు బాకీ ఉన్నాడు. ప్రభుత్వం నుండి తక్షణమే గ్రాంట్లను విడుదల చేయించి, వారి వారి అకౌంట్లకు జమ కట్టడానికి కళాశాల యాజమాన్యం అన్ని చర్యలు తీసుకొంటున్నది" అని ఆమె ఒక ప్రకటనలో తెలిపారు, ఆమె ఇంకా ఇలా తెలియజేశారు. పూర్వం అనుబంధ కళాశాలగా ఉన్న శ్రీ సత్యసాయి మహిళా కళాశాలను, ఇన్‌స్టిట్యూట్ గాను జూనియర్ కళాశాలగాను విభజించిన విషయం విదితమే. ఇన్‌స్టిట్యూట్ అధ్యర్యం లోకి వచ్చిన ఉపాధ్యాయినులకు వేతనాలు ఇన్‌స్టిట్యూట్ చెల్లిస్తుంది. కనుక వీరికి మాత్రం ప్రతి మాసం ఆలస్యంకాకుండా మొదటితారీఖునే వేతనాలు చెల్లిస్తున్నాం.

ఉపాధ్యాయినులకు వేతనాలను నిర్ణయించడం, సవరించడం, రావలసిన బకాయిలను చెల్లించడం ప్రభుత్వ బాధ్యత. డైరెక్టరు తెలియచేసిన నియమాల ప్రకారం. కొంతమంది ఉపాధ్యాయినులకు రావలసిన బకాయిలను లెక్కించి, డైరెక్టరు అనుమతి కోసం పంపడానికి, యాజమాన్యం తగిన చర్యలు తీసుకుంటున్నది. కళాశాల మానేజిమెంట్ ఈ విషయంలో తగిన చర్యలు తీసుకోలేదనడం సముచితం కాదు. బకాయిలకు సంబంధించిన వివరాలు ప్రభుత్వం పరిధిలోనివే కాని, మానేజిమెంటువి కావు.

శ్రీ సత్యసాయి ఇన్‌స్టిట్యూట్ ఆంధ్రప్రదేశ్ నుండియే గాక, కర్నాటక నుండి కన్యాకుమారి వరకు, దేశవ్యాప్తంగా విద్యార్థి విద్యార్థినులు చేరుతుంటారు. కనుక ఒక ప్రాంతానికి చెందిన భాషను బోధనా భాషగా ప్రవేశపెట్టడం సరికాదు అందుకని, వీరందరి అవసరాలం కోసం ఇంగ్లీషు బోధనా భాషగా నిర్ణయించబడింది. దేశం కేంద్ర ప్రభుత్వ అనుమతితో నెలకొల్పబడిన ఇన్‌స్టిట్యూట్ గనుక అన్ని రాష్ట్రాలకు చెందిన విద్యార్థులను తీసుకొంటుంది. ఈ ఇన్‌స్టిట్యూట్ జాతీయ సాయి విశ్వ విద్యాలయంగా రూపొందించబడినే లేదనీ, యూనివర్సిటి గ్రాంట్సు కమీషను వారు అంగీకరించారు.

విద్యార్థిచే పోలీసులకు దొంగ కరెన్సీనోట్లు అప్పగింత

నెల్లూరు, జూన్ 11: బంగుళూరుకు చెందిన బి.కాం. విద్యార్థి రు 11,500 విలువ గల 50 రూపాయల దొంగ నోట్లను ఇక్కడి సెంట్రల్ క్రైమ్‌స్టేషన్ అధికారులకు అప్పగించారు. ఈ విద్యార్థి పేరు సత్యనారాయణ వేణుగోపాల్ అని పేర్కొనబడింది.

నెల్లూరు రైల్వే ఫీడర్స్ రోడ్‌కు చెందిన ఎం. హెచ్. సర్కార్ అనే వ్యక్తి ఈ దొంగనోట్లు తనకు శ్రీధరుడని ఆ విద్యార్థి వివరించాడు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. (స్వ. వి)

దేశ ప్రగతిలో ప్రభుత్వం, పత్రికలు భాగస్వాములు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

కడప, జూన్ 11:

ప్రాంతీయ వారా పత్రికలను, చిన్న పత్రికలను ప్రోత్సహించాల్సిన్న ప్రస్తుతం ప్రజలలో రావడం అవసరమని ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్ పేర్కొన్నారు.

ఇన్నర్నేషనల్ కడప జిల్లా జర్నలిస్టుల సంఘం మీద ముఖ్యమంత్రి ప్రారంభిస్తూ. దేశ సామాజిక, ఆర్థిక అభివృద్ధిలో ప్రభుత్వం, పత్రికలు భాగస్వాములని అన్నారు.

పత్రికలలో నిష్పక్షపాతంగా విమర్శలు చెయ్యాలని, ఏవో ఊహాగానాలతో విమర్శ చేయడం తగదని ముఖ్యమంత్రి చెప్పారు.

పత్రికా విలేకరులలో నైరాశ్యం నెలకొని ఉంటే వారు వారలను సరైన విధంగా ఇవ్వలేరని, దానివల్ల పనిజాతానికి హాని ఏర్పడగలదని ఆయన అన్నారు.

కడప జిల్లాలోని జర్నలిస్టులకు ఇళ్ళస్థలాలు ఇచ్చే విషయంలో కలెక్టర్‌తో మాట్లాడి తగిన సలాన్ని ఇప్పించే ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

వివిధ జిల్లాలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను తెలుసుకొనేందుకు పత్రికావిలేకరులకు పర్యటనను ఏర్పాటుచేస్తామని, ఇతర రాష్ట్రాలలో ముఖ్యంగా ఇతర పార్టీలు పరిపాలన సాగిస్తున్న రాష్ట్రాలకు కూడా విలేకరులను పంపి ఏర్పాటు చేయాలనుకుంటున్నామని శ్రీ వెంకట్రామ్ తెలిపారు.

అబ్కారీశాఖమంత్రి డాక్టర్ వై. ఎస్. రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ పత్రికలు విధ్వంసాత్మకమైన విమర్శలు చేయాలని కోరారు.

జిల్లాకలెక్టరు శ్రీ ఎం. నారాయణ, జర్నలిస్టు శ్రీ గోపాలకృష్ణకూడా ప్రసంగించారు.

జర్నలిస్టుల సంఘం అధ్యక్షులు శ్రీ టి. విద్యానాథరావు సభకు అధ్యక్షత వహించారు.

జర్నలిస్ట్ శ్రీ కృష్ణకిగజాన్ ముఖ్యమంత్రికి వినతిపత్రాన్ని సమర్పించారు.

జర్నలిస్టుల సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ శశిశ్రీ స్వాగతం చెప్పారు.

వట్టివాగు కట్టపని నత్తనడక

మంచిర్యాల, జూన్ 11:

అదిలాబాద్ జిల్లా ఆసిఫాబాదు తాలూకాలో వట్టివాగు ప్రాజెక్టుపని ప్రారంభించి 5 సంవత్సరాలు అయినా ఇంత వరకు కట్టపని పూర్తికాలేదని. కాలువ తవ్వకం పని మందకొడిగా సాగడం లేదని జిలా కలెక్టర్ శ్రీ గోపాల కృష్ణరావు తెలియజేశారు.

ఈ ప్రాజెక్టు క్రింద ముంపుగిరయే భూములకు నష్టపరిహారం చెల్లించిన రైతులకు ఇంతవరకు నష్టపరిహారం చెల్లించలేదనీ రైతులు కోరారు. సమస్యలపై ప్రధాన కొటేషన్లు తున్నందున తక్షణం వారికి పరిహారం చెల్లించాలని ఆయన కోరారు. (హి. స.)

రాష్ట్రపతి పూనె పర్యటన

హైదరాబాదు, జూన్ 11:

రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి ఈ నెల 14, 15 తేదీలలో పూనె, బొరంగాబాద్ సందర్శిస్తారు. 14న ఉదయం 9.30 గంటలకు ఆయన హెలికాప్టర్‌లో బయలుదేరి పూనె వెళతారు.

రాష్ట్రపతి 15న తిరిగి రాజధానికి వస్తారు.

కేంద్ర మంత్రి హైదరాబాదు రాక

హైదరాబాద్, జూన్ 11:

కేంద్రపర్యాటక, పౌరవిమానయాన శాఖ సహమంత్రి శ్రీ ఖుర్షీద్ ఆలంఖాన్ జూన్ 12వ తేదీ సాయంత్రం ఢిల్లీ నుంచి హైదరాబాదుకు వస్తారు. మరునాడు సాయంత్రం ఆయన తిరిగి ఢిల్లీకి వెళ్లారు. హైదరాబాదులో వుండే సమయంలో ఆయన లేక్‌వ్యూ అతిథి గృహంలో బసచేస్తారు.

ఫీవర్ ఆస్పత్రి రజతోత్సవాలు వాయిదా

హైదరాబాదు, జూన్ 11

ఈ నెల 12, 13 తేదీలలో జరుగవలసిన ఫీవర్ ఆస్పత్రి రజతోత్సవాలు వాయిదా పడినాయి. మళ్లీ ఎప్పుడు జరిగేది త్వరలోనే ప్రకటిస్తామని ఆస్పత్రి వర్గాలు తెలియజేశారు.

కృష్ణాజిల్లా కేంద్రమైన మచిలీపట్నం పట్టాభి మార్కెటులో దుకాణాల ముందు అడ్డంగా బారులు తీర్చిపెట్టిన పిటీబస్సులు

రైల్వేలలో కక్ష సాధింపు చర్యలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జూన్ 11 : రైల్వేలలో నానాటికీ అధిక మవుతున్న కక్షసాధింపుచర్యల పట్ల ఇక్కడ జరిగిన అఖిల భారత స్టేషన్ మాస్టర్ల సంఘం 29వ వార్షిక సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది.

ఎన్నో ఆసక్తికర సమస్యలతో సతమతమవుతూండడం ఒక ఎత్తుకాగా, అసలు కార్మికోద్యమ హక్కులకే భంగం కలుగుతూండటం పట్ల ఆవేదనను వ్యక్తం చేస్తూ, ఐక్యతతో వాటిసాధనకు పోరాడాలని సమావేశం పిలుపునిచ్చింది.

సమావేశానికి అధ్యక్షుడు శ్రీ కె. పి. రాయ్‌చౌదరి అధ్యక్షత వహించారు.

విజయనాడ మేయరు శ్రీ టి. వెంకటేశ్వరరావు సమావేశాన్ని ప్రారంభిస్తూ, కార్మిక లోకంపట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను ఎదిరించడానికి విధిపరంగా, పంథాల మధ్య ఐక్యత అవసరమని పేర్కొన్నారు.

రైల్వేలు మరింత సమర్థవంతంగా నిర్వహించబడేందుకు సిబ్బంది సమస్యలు పరిష్కరించబడాలని, రైల్వే స్టేషన్‌మాస్టర్లలో ఇక అసంతృప్తికి నిస్పృహకు తావు లేకుండా వారు కోరుతున్న 14 కోర్కెలను పరిష్కరించవలసి ఉన్నదని ఆయన స్పష్టం చేశారు.

రైలు ప్రమాదాలకు యాజమాన్యం బాధ్యత వహించవలసి ఉంటుందని ఆయన అన్నారు. సరియైన పరికరాలు లేక పోవడమే 90 శాతం ప్రమాదాలకు కారణమని, వీటి పరిశీలనకు ప్రభుత్వం నియమించిన సంఘం నివేదిక ఇచ్చి ఉండటం గమనార్హమని ఆయన అన్నారు. ఉన్నతాధికారులలో అవినీతి పెచ్చరిల్లి పోయిందనికూడాఆయన పేర్కొన్నారు. స్టేషన్ మాస్టర్ల ఆందోళనకు ప్రజాస్వామ్య వర్గాల మద్దతు ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

అధ్యక్ష సంఘం అధ్యక్షురాలు, లోక్‌సభ సభ్యురాలు శ్రీమతి చెన్నుపాటి విద్యాస్వాగతోపన్యాసం చేస్తూ, స్టేషన్‌మాస్టర్లు హాయిగా విధి నిర్వహించేందుకు, వారి హోదాకు తగిన రక్షణ, వసతులు కల్పించబడాలని అన్నారు. ప్రభుత్వం కొన్ని సమస్యలను పరిష్కరించినా, ఇంకా పరిష్కరించవలసినవి ఉన్నాయని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెడతామని ఆమె హామీ ఇచ్చారు.

ప్రధాన కార్యదర్శి శ్రీ పి. శివన్‌పిళ్లై నివేదిక సమర్పించారు. మాజీ కార్యదర్శి ఆర్. కె. దాస్ గుప్త సావనీరు ఆవిష్కరించారు.

సహాయ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. పి. దర్కి స్వాగతం పలుకుతూ, స్టేషన్ మాష్టర్ల మన్నెన్నడూ లేనంతగా యాజమాన్యం చేత వేధింపబడుతూన్నారని, కక్ష సాధింపు చర్యలకు గురవుతున్నారని చెప్పారు.

కార్మిక ఉద్యమ పాక్కులను అనుభవించేందుకు కూడా నోచుకోవలేక పోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు.

స్టేషన్‌మాస్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన పత్రికల వారి వద్ద వివరిస్తూ, స్టేషన్‌మాస్టర్లు, అసిస్టెంట్ స్టేషనుమాస్టర్లు ఒకే గ్రేడ్ క్రింద మొదటి నుంచే ఉండేవారని, 1962లో వారిని విడివిడి గ్రేడ్‌ల క్రిందకు మార్చారని, 1979లో రైల్వేజట్టు చేపట్టిన నూతనమైన ప్రమోషన్ విధానం మూలకంగా, వీరి పరిస్థితి అధ్వాన్నంగా తయారైందని, కమర్షియల్ క్లర్కులు, బుకింగ్ క్లర్కుల స్థాయి కంటే పడిపోయిందని, అందువల్ల పూర్వపు కేడరీ పద్ధతి పునరుద్ధరించాల్సిందిగా తాము కోరుతున్నామని ఆయన చెప్పారు.

డీజెల్, విద్యుత్ ఇంజన్లు ప్రవేశపెట్టబడి, మాడర్ న్ రైళ్లు రావటంతో చిన్న చిన్న స్టేషన్‌లలో పనిచేసేవారికి పొరుగున ఉన్న పెద్ద కేంద్రాలకు వెళ్లే వీలు లేకుండాపోయి అనేక యిబ్బందులకు గురికావలసి వస్తున్నదని ఆయన చెప్పారు.

కొందరు స్వార్థపరుల ప్రయోజనాలను కాపాడేందుకు యూనిఫారమ్‌లను రెడిమేడ్‌వి తయారు చేయించి ఇస్తూన్నారని, 78 నుంచి దీనిపై ఆందోళన చేస్తున్న పట్టించు కోవడం లేదని, గుడ్డను సరఫరా చేయడమో, లేక కుట్టించుకొనేందుకు చార్జీలు ఇవ్వడమో జరగాలని ఆయన కోరారు.

విశ్రాంతి గదులు ఏర్పాటుచేయాలని, తిరస్కరింపబడుతున్న వివిధ రకాల అలవెన్సులను పునరుద్ధరించాలని, పారిశ్రామిక వివాదాల చట్టం క్రింద ఉన్న నిబంధనలను గౌరవించాలని తమ సంఘం కోరుతున్నదని ఆయన వివరించారు.

పనికిరాకుండాపోయిన 6 వేల కోచులు ప్రయాణికుల రైళ్లలో ఇప్పటికీ తిరుగుతున్నాయి అని, 36 వందల కిలో మీటర్ల రైలుమార్గం బాగుచేయవలసి ఉండగా, పట్టించుకోవడం లేదని పైపెచ్చు లోపభూయిష్టమయిన స్పేర్లు, పరికరాలు సరఫరా చేయబడుతున్నాయని, వీటి మూలముగానే ప్రమాదాలు అధికంగా జరుగుతుండగా, అందుకు సిబ్బందిని బాధ్యులను చేయడం తగదని ఆయన అన్నారు.

పని వేళలు పాటించకుండా, హోమ్ స్టేషన్ చార్జీలు చెల్లించకుండా అదనంగాపనులు చేయిస్తున్నారని, విశ్రాంతి లేకుండా వరుసగా నైట్ డ్యూటీలు చేయిస్తున్నారని ఆయన ఉన్నారు.

నర్సాపురం బస్‌స్టాండ్ దుస్థితి

నరసాపురం, జూన్ 10 : ఆర్. టి. సి. బస్సుడ్రైవర్లు పెంపుదల సామాన్య మానవునిపై అశనిపాతంగా తయారయింది. పెంపుదల నిర్ణయం స్థానిక ప్రజలలో ఆందోళన కలిగిస్తోంది.

డివిజనల్ హెడ్ క్వార్టర్సు అయిన యీ పట్టణానికి గల ఆర్. టి. సి. బస్సు స్టాండు పరిస్థితులు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి.

పంచాయితీ పరిపాలనా కాలంలో నిర్మించిన పెద్దు స్వల్ప మార్పులతో ప్రయాణికుల విశ్రాంతిభవనంగ ఉపయోగిస్తున్నారు. సగం భాగం సైకిళ్లు భద్ర పర్చుకోవటానికి యీ షెడ్ ఆర్. టి. సి. వారు ఉపయోగించుకుంటున్నారు. సామాన్లతోటి, పిల్లలతోటి ప్రయాణికులు యీ షెడ్‌లో కనీసం నిలబడటానికి కూడ స్థలంలేదు.

బస్సు నిమిత్తం వచ్చిన ప్రయాణికులు ఎండలో మాడుతు వర్షంలో తడుస్తూండవలసిందే. నిర్ణీత కాలంలో డిపో నుండి బస్సులు బయలు దేరక పోవటం, ట్రిప్పులు కాన్సిలు అవటం ప్రయాణికులకు మరీదుర్భరంగుంపుంటోంది.

వేసవి కాలంలో పరిస్థితులు మరీ దుర్భరంగా ఉంటున్నాయి. కనీసం త్రాగటానికి మంచినీటిసౌకర్యం ఆర్. టి. సి. డిపో యాజమాన్యం కల్పించక పోవటం ప్రయాణికులు గర్హిస్తున్నారు.

స్థానిక మున్సిపాలిటీ డిపో యాజమాన్యానికి సత్సంబంధాల లోపం కారణంగా కనీస సౌకర్యమయిన మంచినీటి సదుపాయమైన మున్సిపాలిటీకి చేయలేదని ప్రయాణికులు వ్యక్తం చేశారు.

ఈ డిపో నుండి స్పేరు బస్సులు 6 గాక 56 బస్సులు రోజుకు 20,798 కి.మీ. తిరగవలసి ఉన్నది. కాని కండిషనులో లేని బస్సులు యీ డిపోలో చాలా ఉన్నాయని తెలిసింది. అందువలన తక్కువ బస్సులు ఎక్కువ దూరం ప్రయాణం చేస్తుండటం వలన ప్రయాణికునికి గమ్యస్థానం గ్యారంటీగాచేరగలమనే ధైర్యం కోల్పోయాడు.

వర్షదినాల్లోను, లగ్నసర్ల రోజులు గాక యీ డిపోకు దినవారీ ఆదాయం రూ 60 వేలు ఉంటోంది. వారంలో నాలుగు రోజులు రు 70 నుండి 75 వేలు వరకు ఉంటోంది. లగ్నసర్ల రోజుల్లో రు 1లక్ష తక్కువగాకుండా యీ డిపోకి ఆదాయం వస్తుంది.

6 గురు సాంకేతిక పనివార్లలో సహా 540 మంది యీ డిపోలో పని చేస్తున్నారు.

యీ డిపోకు చెందిన భాధీ ప్రదేశంలో ప్రయాణికులకు కనీసం బస్సు బయలు దేరే వరకైనా చేదియుండుటకు విశ్రాంతి భవనం ఆర్. టి. సి. నిర్మించవలసిందిగ ప్రయాణికులు కోరుతున్నారు. (వి)

—o:o—

ఏలూరులో క్రొత్తగా మంచినీటి పైప్‌లైన్లు

ఏలూరు, జూన్ 10 : పట్టణంలో మంచినీటి సరఫరా మరింత మెరుగ్గా ఉండుటకు కొత్తగా పెద్ద సైజు పైప్ లైన్లను వేయుటకు మునిసిపల్ కౌన్సిల్ నిర్ణయించింది.

అశోకనగరం, అమీనాపేటలలో 1,57,000 తోను, వెంకట్రావుపేట, నరసింహారావుపేటలలో రు 4,67,500లు తోను పెద్ద సైజు గొట్టాలు వేస్తారు.

అంతేగాక గూడ్సు షెడ్ రోడ్డులో లక్ష రూపాయలతో మరొక పైపు లైను వేస్తారు.

ఈ మొత్తం పైపు లైనుల నిర్మాణానికి రు. 7, 24,500 లు వ్యయమవుతుంది.

పట్టణంలో నీటి సరఫరా లేని ప్రాంతాలకు నీటి సరఫరా చేయుటకు ఒక ట్రాక్టరు, వాటరు టాంకరు కొనుగోలు చేయుటకు కౌన్సిలు తీర్మానించింది. సుమారు 20 కొత్త వీధి కొళాయిలను మంజూరు చేశారు.

ఈ సమావేశానికి చైర్మెన్ శ్రీ బడేటి శ్రీహరిరావు అధ్యక్షత వహించారు. (స్వ.వి)

బందిఖానా? సంఘసేవా?

స్టాక్‌హోమ్, జూన్ 10 : స్కాండినేవియా దేశాలలో ఇకముందు గేదెలకు చెరసాల జీవితానికి బదులు సాంఘిక సేవ చేసేందుకు జడ్జులు చేయబడే అవకాశం ఉన్నది.

నార్వే ఇదివరకే ప్రయోగాత్మకంగా ఈ సంస్కరణను ప్రవేశపెట్టి ఉన్నది. డెన్మార్కు, ప్రభుత్వంకూడా ప్రయోగాత్మకంగా ఈ సంస్కరణలు అమలులో పెట్టి చూడాలని నిర్ణయించింది.

స్వీడన్‌లో యీ విషయం పరిశీలనలో వుంది. జెయిళ్ల వ్యవహారాల కమిటీ వచ్చే సంవత్సరం ఈ విషయమై నివేదికను సమర్పించగలదని భావించబడుతున్నది.

దోషులుగా నిర్ధారించబడిన వ్యక్తులు జెయిళ్లలో నిర్బంధించబడటం వలన వారు, వివిధ సంఘ సేవా కార్యకలాపాలలో పనిచేసేటట్లు ఏర్పాటు జరిగితే, సమాజానికి అనుగుణంగా మరింత బాగా తమ తప్పుల్ని సర్దుబాటు చేసుకోగల్గుతారనే సూత్ర ఆధారంగా ఈ సంస్కరణ ఉద్దేశించారు. నేరస్తులు, వృద్ధులకూ రోగులకు సేవ చేయటం, క్రీడా సంస్థలలో పనిచేయటం, ఉద్యోగాల పరిరక్షణ మున్నగు కార్యకలాపాలలో విముఖులు అయేటట్లు చేస్తే వారు సమాజ సక్రమ పంథాకు అనుగుణంగా తమనుతాము సరిదిద్దికొనగల్గుతారని భావించబడింది.

అయితే సంస్కరణ చిన్న నేరాలకు దోషులుగా తీర్పు చెప్పబడిన వారికే లాభిస్తుంది. ఈ సంస్కరణను ప్రధానంగా త్రాగిన మైకంలో కారు నడిపినందుకు ఏటా చెరసాలకి వెళ్లేవారు ఎక్కువగా హర్షించగల్గుతారు.

మత్తు పదార్థాలు రవాణా చేసేవారు, తదితర తీవ్ర నేరాలకు పాల్పడేవారికి ఈ సంస్కరణ క్రింద ఎట్టి ప్రయోజనమూ ఉండబోదు అని, స్వీడన్ న్యాయ మంత్రిత్వంలోని అధికారి ఒకరు స్పష్టీకరించారు. ప్రస్తుత ఆర్థిక గడ్డు స్థితిలో ఈ సంస్కరణ వలన ధనం అదా బాగా అవుతుంది. ఇప్పుడు చెరసాలల వలన ఖర్చు చాలా అవుతున్నది.

హైదరాబాద్ బజార్

శ్రీ వెంకట రెడ్డి
సుభమైన నేతి మిఠాయిలు
కోఠి మరియు సిటీ బస్ స్టేషన్, హైదరాబాదు.
B.A.P.
Phone: 45229

అకర్షణీయమైన డిజైన్లలో, రంగులలో సరికొత్త స్టాకులనుండి ఎన్నుకోండి
సూటింగ్‌లు, పర్టింగ్‌లు, చీరలు, బెడ్‌షీట్లు, టువ్వాళ్లు, బ్లౌజు, (డ్రెస్ మెటీరియల్స్), టి—షర్టులు, జీన్స్ & పిల్లల దుస్తులు.
(స్టాంట్ లెంగ్త్ అండ్ షర్ట్ లెంగ్త్ పీసెస్‌లపైన 10% రిబేటు.)
Chellarams
ABID ROAD, GUNFOUNDRY
HYDERABAD, PHONE: 221776

కొత్త డిజైన్ ఆభరణాలు
22 క్యారెట్ బంగారం
SURAJBHAN & CO.
అమ్మకం మరియు కొనుగోలు
సుల్తాన్ బజార్, హైదరాబాద్, ఫోన్ 42714
లోటస్ GANESH & CO.
ఆబిడ్‌రోడ్, హైదరాబాద్
ఫోన్ 32861
సుల్తాన్ బజార్ ఫోన్ 41587

ప్రతి బుధవారం మరియు శనివారం వెలువడే 'హైద్రాబాద్ బజారు'లో మీ ప్రకటనలు ఇవ్వండి.
రేటు తక్కువ - పలితం ఎక్కువ.

WHEN YOU THINK OF
GIFTS
NOVELTIES
Think of
GRAND BAZAR
BANK STREET. HYDERABAD.
Phone: 43275
Jain Ads.

సాహిత్య మాస పత్రిక
భారతి
తప్పక చదవండి.

VINOD APPARELS BOMBAY PRESENT
40% తగ్గింపు అమ్మకము
సూటింగ్స్, షర్టింగ్స్, శారీస్, రెడీమేడ్ దుస్తులు, జీన్స్, బెడ్‌షీట్స్, బిల్డ్రన్స్ వేర్ మొదలగు..
* వస్త్రములపైన *
style
హోటల్ ద్వారకా
రాజ్‌భవన్ రోడ్, లకిడీ-కా-పూల్, హైదరాబాద్
ఆదివారము కూడా తెరచి యుండును.

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు : 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ దుందుభినామ సం. జ్యేష్ఠ బ పంచమి : శనివారం

1982 వ సం. జూన్ 12, శనివారం, బ పంచమి : వ. 9.20, ధనిష్ఠ : లా. 3.46, వర్జ్యం : ఉ. 5.56 మొదలు 7.41 వరకు.

1982 వ సం. జూన్ 13, ఆదివారం, బ. షష్ఠి : వ. 10.45, శతభిష : తె. 5.21, వర్జ్యం : వ. 11.27 మొదలు 1.9 వరకు.

ఒరుతేయవి యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
పొరులకు నవి పేయకునికి వరాయణము సరవ ధర్మవథములెల్లన్.

[మహాభారతము]

శ్రీ దుందుభినామ సం. జ్యేష్ఠ బ. పంచమి ; శనివారం

అమెరికా వీటో

భద్రతామండలిలో తీర్మానాలని "వీటో" దేసేహక్కు ఉన్న దేశాలలో అమెరికా సంయుక్తరాష్ట్రాలు ఒకటి. ఐక్యరాజ్యసమితి అధికారాలు పరిమితమైనవే. కొంతకాలంగా ఈ సంస్థలో చిన్న దేశాల సంఖ్య పెరుగుతూవచ్చి అన్నిరకాల అభిప్రాయాలకీ మంచి ప్రాముఖ్యం లభిస్తోంది. అగ్రరాజ్యాలుగా పిలువబడేవాటి పలుకుబడి తగ్గిపోయినప్పటికీ ప్రచారానికి మాత్రం అడ్డులేకుండా ఉంటోంది. ఇస్రాయిల్ - లెబనాన్‌ల యుద్ధం ఆగాలని, ఇస్రాయిల్ నడవడి ఖండింపతగినదని భద్రతామండలిలో ఒక తీర్మానం ప్రతిపాదింపబడితే అమెరికాసంయుక్తరాష్ట్రాల ప్రతినిధి దానిని వీటోదేశారు. దీనివలన అమెరికాసంయుక్తరాష్ట్రాల వైఖరి ఏమిటో తెలుస్తోంది కాని, అనవలసినమాట లన్నిటినీ కొందరు అనే అన్నారు. ప్రస్తుతయుద్ధంగా వర్ణింపబడే దాని ప్రతిధ్వనులు ఐక్యరాజ్యసమితి వేదికలనుంచి వినపడుతూనే ఉంటాయి. స్థూలంగా చెప్పాలంటే ఐక్యరాజ్యసమితిలో అమెరికాసంయుక్తరాష్ట్రాలు, పాశ్చాత్య దేశాలకి వ్యతిరేకంగా ఉండే అభిప్రాయాలే ఇక్కడ అధికంగా వెల్లడి అవుతూ ఉంటాయి. అమెరికా సంయుక్తరాష్ట్రాలు ఇంకా అరబ్బుదేశాలు కొన్నిటికి సన్నిహితంగా ఉంటోందికాని' ఇస్రాయిల్ పంరక్షణకూడా అమెరికా బాధ్యతలలో ఒకటి అయినదనిపిస్తూ ఉంటుంది యూదులకి సంరక్షణ ఇచ్చే బాధ్యత యూరోపులోని దేశాలమీదనే అధికంగా ఉందని అనాలి. ఈవిషయంలో జర్మనీ (రెండు భాగాలుకూడా) బాధ్యత ప్రత్యేకమైనదని అనకతప్పదు. ఇస్రాయిల్‌కి అమెరికా ఇచ్చేమద్దతు ఒక్కొక్కసమయంలో మితిమీరినట్లనిపిస్తూ ఉంటుంది. పశ్చిమ ఆసియాలోని దేశాల ప్రతినిధులు సమావేశమై ఇస్రాయిల్ భవిష్యత్తుని గురించి స్పష్టంగా మాట్లాడుకొనటం మంచిది. ఇస్రాయిల్ శాశ్వతంగా అరబ్బు దేశాలతో పోట్లాడి నెగ్గలేదు. పాలస్తీనా శరణార్థుల సమస్య పరిష్కారానికి తటస్థదేశాలవారు కృషిచేస్తే బాగా ఉంటుంది. ఇస్రాయిల్ ఉనికికి భంగం రాదన్న హామీ వెలువడితే కొన్ని పేచీలు తీరిపోవచ్చు.

వాతావరణం చరిత్ర

భూగోళంమీద అన్ని చోటులలోనూ ఎప్పుడూ యిలాగే వుండేదా? అంటే, కొన్ని దేశాలలో చలి ఎక్కువగానో, మరికొన్ని దేశాలలో ఎండ ఎక్కువగానో వుండేదా? లేదనే నిపుణుల అభిప్రాయం. ఒకప్పుడు ఇంగ్లండులో ద్రాక్ష తోటలు వుండేవిట. బస్‌లాండ్ ప్రాంతంలోనే ఇంత చలిగా వుండేది కాదుట. సుమారు మూడువందల సంవత్సరాలకింద యూరోపులో చలి ఎక్కువఅవటం మొదలుపెట్టినా, అప్పటిలో "నల్లమరణం" జాడ్యం బాగా వచ్చి పెద్దఎత్తున జనం చనిపోవటంతో అప్పటివారు చలి పెంగటాన్ని గమనించలేదు. అని యిప్పటిచరిత్రకారులుఅంటారు. యూరోపుఖండం మీది వాతావరణం ఇంకా చల్లబడుతోందని కొందరు శాస్త్రవేత్తలు అంటారు. కాని, భారతదేశంలో వాతావరణం శాఖ అధిపతి డాక్టర్ పి. కె. దాస్ భూగోళంమీది వేడి అధికం అవుతోందంటున్నారు. సూర్యుడిచుట్టూ భూమి తిరిగే కక్ష్య ఆకారం కొద్దిగా మారుతూ వుంటుంది. మారినప్పుడల్లా వాతావరణమూ మారుతుంది - అని డాక్టర్ దాస్ న్యూఢిల్లీలో ఒక ప్రసంగంలో అన్నారు. మంచుయుగాలు, మంచుయుగాల మధ్య యుగాలు వచ్చిపోతూ ఉంటాయని ఆయన వివరించారు. సూర్యుడి మీద "నల్లటిచుక్కలు" ఉంటాయి. అవి సూర్యుడు తిరిగినప్పుడు మారుతూ ఉంటాయి. ఈ మార్పులవలన వాతావరణం మారుతుంది - అని కొందరు అనేవారు. డాక్టర్ దాస్ దీనిని గురించి చెప్పలేదు కాని అయిక్య రాజ్య సమితి ఆధ్వర్యం కింద ఒక అంతర్జాతీయ శాస్త్రవేత్తల సంఘం ఏర్పడి మానవజాతి మీద వాతావరణం ప్రభావాన్ని అనుశీలించగలదని అన్నారు. ఇందులో భారతదేశం ప్రతినిధి కూడా సభ్యులుగా వుంటారుట. గత 70 సంవత్సరాలుగా భారతదేశం అంతటా పడిన వానల "రికార్డులు" లభ్యం అవుతున్నాయి కనుక వాటిని ఆధునిక పద్ధతులతో అనుశీలించినట్లయితే కొత్త విషయాలు తెలియగలవని డాక్టరు దాసు నమ్మకం. వానలు కురిస్తే పరచేలు పండుతాయన్న మాట అంత తేలికగా కొట్టివేయతగినది కాదనిపిస్తుంది.

పాలు పొంగిన దేశమేనా యిది ?

మానవుని ఆహారంలో పాలు ఎక్కువగా ప్రముఖ పాత్ర వహిస్తున్నాయి. చరిత్రకారుల అభిప్రాయం ప్రకారం 4 వేల సంవత్సరాల క్రితం నుండి గేదె పాలు వాడుకలోకి వచ్చాయి ప్రస్తుతం మన దేశంలో మొత్తం 23 కోట్ల పశువు లుండిగా పాలు త్రాగేవాళ్ళు 50 కోట్ల మంది వరకు ఉన్నట్లు అంనా.

ఆధునిక పద్ధతుల్లో డైరీలను నిర్వహించడం 1940వ సంవత్సరం తర్వాత ప్రారంభం అయింది. ఇప్పుడు దేశంలో ఉన్న డైరీలు అన్నీ కలిసి వారుకలోఉన్న మొత్తం పాలలో 10 శాతంకన్నా తక్కువ సప్లయిచేయగల్గుతున్నాయి.

మనదేశంలో మొత్తంపాలిచ్చే పశువుల్లో సగానికిపైగా టూములేని వ్యవసాయ కూలీలవద్దా సన్నకారురైతులవద్ద ఉన్నాయి. పాలధరలు పెరుగుతున్నకొద్దీ లాభాలురావడంవల్లా, మేలిజాతిపశువులు ఎక్కువ పాలిచ్చేటివి ఇవ్వడంవల్లా నగరాల్లో పాలవ్యాపారం బాగా పుంజుకోసాగింది. పాల వ్యాపారస్థులు వినియోగదారులను గుప్పెట్లో పెట్టుకొనేస్థితికి ఈ వ్యాపారం చేరుకోగల్గింది.

పాల వ్యాపారస్థులు పాలపేరుచెప్పి తెల్లటినీళ్ళను అమ్మడం ఎక్కువైపోయింది. కల్తిపాలతో అధికలాభాలు గడించాలన్నఆశతో అమ్మకందార నిర్ణయించుకోలేని,ఉత్పత్తిదారుణ్ణి కానీ వారు తెలియని వినియోగదారుణ్ణి దోచుకోవడం ప్రారంభమైంది. దానితో పాలకు గిట్టుబాటుధర లభించని పరిస్థితులలో రైతులలోను పాడిపశువుల యజమానులలోను పశుపోషణమీద ఆశక్తి తగ్గనారంభింది. ఇలాంటి పరిస్థితులల్లో అటు ఉత్పత్తిదారునకు గిట్టుబాటుధర ఇటు వినియోగదారునికి నాణ్యమైన పాలు లభ్యమయ్యేవిధంగా సహకార, ప్రభుత్వ ఆధునికడైరీ సంస్థలు కృషి చేశాయి. పాడిపరిశ్రమలో సంవత్సరం పొగునునా ఒకవ్యక్తికి ఉపాధికల్పించాలంటే 3400 రూపాయలవరకు పెట్టుబడి అవసరమౌతుంది. వ్యవసాయం కన్నా ఆదాయంకూడా ఎక్కువగా ఉంటుంది. నిరుద్యోగసమస్యను, దారిద్ర్యాన్ని త్వరగా నిర్మూలించుటకు జాతీయస్థాయిలో ఎక్కువ పెట్టుబడులను ఈ పరిశ్రమకై వినియోగించుటకు నిశ్చయించారు. ఇండియన్ డైరీ కార్పొరేషన్, నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డులు అల్పాదాయ వర్గాల వారికి అభివృద్ధి కృషిచేయటకోసం ఏర్పాటు చేశారు.

ప్రపంచంలో ఉన్నమొత్తం పాడి పశువుల్లో 19 శాతం మాత్రమే మన దేశంలో ఉన్నాయి 78 శాతంమంది రైతులచేతుల్లో 22శాతం భూమి, 61 శాతం పాడిపశువులు ఉన్నాయి. చిన్న రైతులవద్ద పాడిపశువులు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి ఈ పరిశ్రమకు అధిక సహాయ సంపత్తులు అందచేయవలసిన అవసరం ఎంతైనాఉంది.

ప్రపంచ పాల ఉత్పత్తిలో మన దేశం ఉత్పత్తి చేస్తున్నది 3 శాతం మాత్రమే. బ్రిటన్‌తో పోలిస్తే మన పాడి పశువులు ఒక్కొక్కటి 12 వంతు పాలు మాత్రమే యిస్తున్నాయి. కాబట్టి మన దేశంలో సాంకేతిక పశు సంవర్ధక చర్యలు ఎక్కువగా తీసుకోవలసిన అవసరం ఎంతైనాఉంది. 1971 జనాభా లెక్కల ప్రకారం బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసు నగరాల మొత్తం జనాభా 2 కోట్లు. వీరు సగటున తలా 5 రూపాయలు 1961 లో పాలకోసం ఖర్చుచేస్తే, 1971 నాటికి ఖర్చు 11 రూపాయలకు పెరిగింది. పాల గిరాకీ గణనీయంగా పెరిగింది. పాల గిరాకీ 10 సంవత్సరాల్లో 93 శాతం పెరిగితే, పాల ఉత్పత్తి 21 శాతం మాత్రమే పెరిగింది. జంట నగరాలలో రోజుకు 1,70,000 వేల లీటర్ల పాల విక్రయం జరుగుతుంది. కాని రోజూ లక్షల లీటర్లకుపైగా పాలు, పాలపొడి, వెన్న నూనెలు నుండి తయారుచేయవలసి వస్తున్నది. 1970 లో బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మద్రాసు నగరాలకి 9 లక్షల లీటర్ల పాల అమ్మకం జరిగింది. అదే 1978 లో రోజువారి అమ్మకం 18 లక్షల లీటర్లకు పెరిగింది. కాని వీటిలో సేకరించిన పాలు 7 లక్షల లీటర్లను దీ 11 లక్షల లీటర్ల వరకు మాత్రమే పెరిగింది.

1970-79 మధ్యకాలంలో శ్వేత విప్లవం మొదటి దశ పూర్తయింది. ప్రపంచ దృష్టిని ఆకర్షించిన బృహత్ పథకం మన పాలవెల్లువ. మన దేశంలో బటర్ ఆయిల్, స్కిమ్ మిల్క్ పౌడర్‌లను కలిపి పాలు తయారు చేసేందుకుగాను, 1979 లో యంత్ర సామగ్రి కొనం 63 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టారు. స్థానికంగా ఉత్పత్తి అయ్యే పాలకోసం 21 కోట్లు ఖర్చుపెట్టారు. ప్రస్తుతం మన "పాల వెల్లువ" ద్వితీయ దశ జరుగుతూ ఉన్నది. ద్వితీయ దశ తొలిదశకన్నా పెద్దది. ఈ దశలోని లక్ష్యాలు 1985 నాటికి పాల ఉత్పత్తి కార్యక్రమంలో స్థిరపడేందుకూ ఒక కోటిమందికి సదుపాయాలు కల్గించడం. 1½ కోటి సంకరజాతి ఆవులను మేలుజాతి గేదెలను పాలఉత్పత్తికిఅనువుగా తయారుచేయటం, దేశంలో ఎంపికచేసిన 160 జిల్లాలనుండి పాలుసేకరించి దాదాపు 15కోట్లమంది నగరాలవాసులకు సరఫరాచేయడం, వీర్య సేకరణ, టీకామందుల తయారీ, కృత్రిమ గర్భధారణ కేంద్రాలు, ప్రాసెసింగ్ ప్లాంట్లు నెలకొల్పుట, అవసరమైన సాంకేతిక సిబ్బందిని తయారుచేయుట, డైరీనిపుణులకు శిక్షణయిచ్చుట, వెన్న, నూనెలను వంటలకు ఉపయోగించే విధంగా మార్కెట్టుకు అందచేయటం, పసిపిల్లలకు, ఎదిగేపిల్లలకు కావలసిన పాల ఉత్పత్తులతయారుచేయటం, గ్రామాలలో నివసించే పిల్లలకోసం ప్రత్యేకపథకాల ద్వారాపాలఉత్పత్తులను అందచేయటం, 1990 నాటికి 75కోట్ల జనాభాకు 180 గ్రాములపాలుచొప్పున అందచేయటం.

మన రాష్ట్రంలో ప్రప్రథమంగా 1960లో హైద్రాబాద్‌లో పైలట్‌మిల్క్ స్కీమ్‌గా ఈపాలసేకరణ ప్రారంభం అయి విస్తరించి 1974లో కార్పొరేషన్ ఏర్పడి 1981లో ఫెడరేషన్‌గా రూపుదిద్దుకొనినది. 4వ పంచవర్ష ప్రణాళిక అంతమయ్యేనాటి 82 కోట్లరూపాయలను రాష్ట్రప్రభుత్వం పాడిపరిశ్రమలో పెట్టుబడిపెట్టింది. ప్రస్తుతం 3100 పాలసేకరణ కేంద్రాలద్వారా 7500 గ్రామాలలో గల 3½ లక్షల ఉత్పత్తిదారులనుండి పాలు సేకరిస్తున్నారు. పాలవెల్లువ ద్వితియదశలో 405కోట్లరూపాయలపెట్టుబడితో రోజుకు 5½లక్షల లీటర్ల స్థాయినుండి 21లక్షల లీటర్లకు పెంచాలని సంకల్పం. ప్రస్తుతం మనరాష్ట్రంలో రోజూ 11 లక్షల లీటర్ల పాలు భద్రపరచడానికి వీలున్నది. విజయవాడలో మరో డ్రైయింగ్ ప్లాంటు, సంద్యాలలో మరో పాలఉత్పత్తులఫ్యాక్టరీ ఏర్పాటయితే 16 లక్షల లీటర్ల పాలు భద్రపరచడానికి వీలవుతుంది. డెరీ డెవలప్‌మెంట్ ఫెడరేషన్‌వారు పాలధరను పెంచుతూఉన్నా పాలగిరాకీ తగ్గటంలేదు. అంతేకాకుండా పెరుగుతున్న అవసరాల దృష్ట్యా ఈ రంగానికి ప్రభుత్వం చేయవలసినకృషి ఎంతైనా ఉందనడంలో సందేహంలేదు.

—బి. వి. హరిప్రసాదరావు.

బారత్‌లో గోవధనిషేధం ఎందుకు?

2

గుర్రం — ఒంటె — ఆవు

యూరోపులో గుర్రాల సహాయంతో పొలం పనులు చేసే కాలంలో గుర్రం మాంసం తినడం నిషేధించబడింది. పురాతనంగా వస్తున్న ఈ ఆచారంవలన కొన్ని యూరోపు దేశాలలో ఈనాటికి గుర్రం మాంసం అంటే జుగుప్స కనబరుస్తున్నారు. మధ్యపూర్వ దేశాలలో ఒంటె మాంసం భక్షించరు. ఒంటె మీద ఆ దేశ ప్రజలు ఆధారపడి ఉండడమే అందుకు ముఖ్య కారణం.

ప్రపంచంలో 2.5 శాతం భూభాగం 16 శాతం జనసంఖ్యగల భారత దేశంలో (1976 అంకెల ప్రకారం) 17.9 కోట్ల పశుసంపద ఉంది. అంటే ప్రపంచంలోని పశు సంపదలో 20శాతం. గోవధ నిషేధించేవారు పై విధమైన తర్కాలను ముందు ఉంచుతే గోవధను ప్రోత్సహించేవారి తర్కం వేరొక విధంగా ఉంది.

"ఎందుకు పనికిరాని ఆంటే పాలంపనులకు కాని, పాల ఉత్పత్తికి కాని పనికిరాని గొడ్డుపోయిన పశువులను పోషించడంవలన ఎలాంటి ప్రయోజనం లేదు !" అనేది వీరి ముఖ్యవాదన.

భారతదేశంలో ఒక్కొక్క పశువు నుంచి ప్రతి సంవత్సరం సగటున 1144 లీటర్ల పాలు లభిస్తున్నాయి. డెన్మార్కు, ఇంగ్లండు, అమెరికాలో వరుసగా 3902, 3950, 4150 లీటర్లు లభిస్తున్నాయి. భారతదేశంలో ఉన్న 25 జాతుల గోవులలోను కేవలం మూడే జాతులు 'సహీవాల్', 'సిండి', 'రెడ్‌సింధీ' మాత్రమేపాలధారలకు ఉపయుక్తమైనవి. అందువలన గోవధను నిషేధించాలని కోరుకునేవారి విరోధులు 'మేలైన జాతుల గోవులు, ఆరోగ్యవంతమైన గోవులు తగుమాత్రం సంఖ్యలోనున్నా చాలు, బలహీనమైనవి, గొడ్డుపోయినవి, పనికి మాలినవి. పాలివ్వలేనివి అధికంగా వున్నా లాభంలేదు' అంటారు.

వ్యవసాయ రంగాన్ని యాంత్రీకీకరణం చేయడంవలన గోవులకు ఈ దుస్థితి ఏర్పడుతున్నదని కొందరి అభిమతం. కొన్నిచోట్ల పశుగ్రాసమైన గడ్డిని పూతకు కాల్చి నష్టం చేస్తున్నారని ఫిర్యాదు చేస్తున్నారు.

ఈ రోజుల్లో ప్రపంచ మంతటా ఇంధనం కొరత ఏర్పడింది. ప్రగతి పథంలో పయనించుతున్న భారత దేశంవంటి దేశాలలో బొగ్గు, పెట్రోలియం పదార్థాలు నానాటికి ప్రియమవుతున్నాయి. అందువలన పనికిమాలిన గోవులు సహితం ఈ ఇంధనం సమస్యను కొంత మెరుగు పరచగల స్థితిలోనున్నాయి. ఈ పశువుల పేడనుంచి 'గోబర్ గేస్' తయారుచేస్తే అది వనకపడుతుంది. అందువలన గోవధపై పూర్తి నిషేధం ఉండాలనే వాదం కూడా వినవస్తున్నది.

ఎంత మోసం

కేవలం పనికి మాలిన లేదా అనారోగ్యమైన గోవులనే సంహరిస్తున్నారని కొందరు ప్రచారం చేస్తున్నా అందులో యదార్థంలేదు. ఆరోగ్యవంతమైన పాడి పశువులనుండి అత్యధిక ఉత్పత్తిని రాబట్టాలనే ఉద్దేశం వాటికి ఇంజెక్షన్లు ఇస్తారు. ఇందువలన అవి తాత్కాలికంగా అధిక పాలను ఇచ్చినా, కొలదికాలంలోనే గొడ్డు పోవడమో లేదా అనారోగ్యానికి గురి అవడమో జరుగుతుంది. గోవుల పట్ల అత్యాచారాలు జరిపి వాటిని హింసించడం జరుగుతుంది. చివరకు ఈ గోవులను అనుపయోగకరమైనవని ప్రకటించి వాటిని వధించడం జరుగుతుంది. ఈ విధంగా వారికి నష్టంనుంచి రక్షణ లభిస్తోంది.

గోవులను చంపే కసాయి గృహాల్లోని ఏజంట్లు, వ్యాపారులు, దళారులు అత్యధికంగా హిందూనేతరులు ఆగ్రా, మథుర, కోసికలాలోని. పశువులసంతలలో ప్రతి సంవత్సరం వేల సంఖ్యలో పశువుల వ్యాపారం జరుగుతుంది. ఈ రాష్ట్రంలోనివి పశువులను అదే రాష్ట్రంలో కొనుగోలు జరగడంలేదు. కలకత్తాలోని కసాయి గృహాలకు అమ్ముతున్నారు.

సర్వోదయ కార్యకర్తల ఆలోచన ప్రకారం తమిళనాడునుంచి ప్రతివారం 48 వేలగోవులు కేరళ రాష్ట్రానికి తరలించబడుతున్నాయి. తమిళనాడులోని మాంసాహారులకోసం ఇక్కడ (కేరళలోని) కోల్డ్ స్టోరేజీల నుంచి గోమాంసం సరఫరా చేయబడుతుంది స్థూలంగా దీనివలన అర్థమయ్యేది ఏమంటే ఏ రాష్ట్రాలలో గోవధకు సంబంధించిన నిషేధం లేదో ఆ రాష్ట్రాలకు ఆరోగ్యకరమైన పశువులను తరలించి,తిరిగి ఆ రాష్ట్రాలకు గోమాంసం సరఫరా చేయబడుతున్నది.

విచ్చల విడిగా తిరిగే పశువులు ఒక సమస్యే ! ఇవి కొట్టాలలో దూరి గడ్డి తినిపేస్తాయి. వంట పొలాలలో దూరి వంటలనునాశనం చేస్తాయి. వీటితో జతచేరి అన్య పశువులూ అత్యధికంగా వీని కలిగిస్తాయి. వీటివలన సంక్రమణరోగాలు ప్రబలి ఆరోగ్యవంతమైన పశువుల ఆరోగ్యం కూడా క్షీణిస్తుంది. ఈ సమస్యకుపరిష్కారం లేకపోలేదు. అలాంటి పశువులను గోసాలలకు తరలించి వస్త్రాన్ని పరిమితం చేయవచ్చును. ఇప్పుడున్న గోసాలలు అతి తక్కువ. ఇంకా గోసాలలను నిర్మించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

(అయిపోయింది)

గుమ్మా నిత్యకళ్యాణమ్మ

దినఫలం

12-6-1982 శనివారం

శకసం. 1904 జ్యేష్ఠం- 23

* మేషం : ధనంఎలాగో సమకూరుతుందని అవసరాలు తీరటం జరుగుతుంది. మేలు కోరినవారు యిల్లుచేరగలరు. ప్రసిద్ధులైనవారి సహాయం లభించటం ఒక విశేషం.
* వృషభం : పదిమందిలో పేరుతెచ్చికొంటారు. సభాపత్రికా గౌరవానికి అవకాశం కొందరకు, రాజకీయంగా అవకాశంకొందరకు, కళారంగానకాశాలు కొందరకు లభ్యమయ్యేదినం.
* మిధునం : అప్పులవారి గొడవకు అవకాశంగల దినం. తనంతటతానే మీకేదోసహాయం చేయనంకల్పిస్తారు. ఒకానొక మిత్రుడు, గమనించి స్వీకరించండి.
* కర్కాటకం : నాల్గువిధాలా అదాయం. అవకాశాలు, అనుకూలతకు ఆకరమైనదినం. సుఖశాంతులతో దినమంతా గడచిపోతుంది. అలవాటుగా తటస్థపడే మిత్రునివలన మేలుచేకూరుతుంది.
* సింహం : నూతనంగా కొన్నివిషయాలు తెలిసికొంటారు. రాజకీయవాదులకు శుభకరమే. ధనలబ్ధిగలదినం.
* కన్య : అనుకోకుండా ఒకానొక కార్యం మిత్రసహాయంచేత నెరవేరనున్నది. ఆదాయంలో కొంతభాగం అనవసరంగా ఖర్చుకాగలదు.
* తుల : గ్రహించండి, శ్రమకొలది ఆదాయం, కృషికొలది కార్యసాధన, అప్రయత్నంగా సాయంకాలానికి ఒకానొకకార్యం నెరవేరనున్నది.
* వృశ్చికం : మీయింట జరుగబోవు శుభకార్యాన్నిగూర్చి ఆలోచనలు సాగుతాయి. సుఖశాంతులకు లోపంరాదు. దేవాదాయ ధర్మాదాయ శాఖలందు పని చేసేవారికి మేలైనదినం.
* ధనుస్సు : కృషితోనాస్తి దుర్భిక్షమ్ అన్నారుగా ! శ్రమించండి. ఉద్యోగవృత్తులందు మేలుపొందండి. ఇరుగుపొరుగు జగడాలు తలయెత్తుతాయేమో !
* మకరం : ధనలబ్ధికి అవకాశమున్నది. మీప్రయత్నాలుసాగుతాయి. ప్రణాళికానుసారం మీపనులు నెరవేరుతాయి. మిత్రసందర్శన మున్నది.
* కుంభం : ఆయుర్భాగ్యం, ధనం అనుకూలం. కార్యజయం సభారంగంలో కొందరకువిజయం సుసాధ్యం. సాయంకాలానికి ఏదో శుభవార్త వింటారులే.
* మీనం : అనుకొన్న వ్యవహారాలు క్రమబద్ధంగా నెరవేరుతాయి. వ్యాపారంలో అనుకూలత. ఉద్యోగంలో పెంపు, పత్రికాగౌరవం చేకూరగల దినం. గ్రహించాలి.

విద్వాన్ కొటసత్యరంగయ్యశాస్త్రి

మాఊరిసమస్య

(ఈక్రింది మాఊరిసమస్య పంపిన వారందరికీ ఒక నెలరోజులపాటు ఆంధ్రపత్రికి సంపుతాము. పొకిర్యాన్ని బట్టి విజయవాడ, హైదరాబాద్ ఎడిషన్‌లలో ఎదో ఒకటి సంపుతాము ఈ సమస్య పోస్టు కార్డులపై మాత్రమే వ్రాసిపంపాలి.)

హొన్నంపల్లి

మాఊరి వీధిదీపాలు వెలగవు.

ఎమ్. వి. శ్రీనివాస్, హొన్నంపల్లి, హిందూపురం తాలూకా, (అనంతపురం), 515261.

మొవ్వపాలెం

2000 జనాభాకల మా గ్రామానికి గ్రంథాలయం లేదు.

ఇ. వి. సుబ్రమణ్యేశ్వరరావు, మొవ్వపాలెం, మొవ్వపోస్టు, దివి తాలూకా, కృష్ణా.

తాటికొండ

ఇక్కడ పాయిఖానా సదుపాయం లేదు.

పి. అశోక్ రెడ్డి, తాటికొండ, చాగలేటి సబ్ ఆఫీసు, మునాపురం తాలూకా, (వరంగల్) 508301.

తేళులు

సౌకర్యంలేని ఆర్. టి. సి. బస్సులు

అయ్యా ! ఆర్. టి. సి. బస్సులంటే, ఈ కాలంలో ఆర్. రాడు టి. తెలియదు.సి. చెప్పలేము అను దోరణి క్రింద వస్తున్నది. ఆర్. టి. సి. బస్‌కు ఎక్కువ లాభాలు వస్తున్నాయి అని అందరికి తెలుసును. ఏ బస్సు చూచిన ఎక్కువ రద్దీగా పోతుంటాయి. అలాంటప్పుడు బస్సులు రావటానికి ఆస్కారములేదని చెప్పవచ్చును. ఇక పోతే సంవత్సర కాలంలో విపరీతమైన చార్జీలు పెంచుతున్నారు. పల్లె ప్రజలు పట్టణాలకు పోవలెను అని అనుకొంటే భారాకరంగా ఉంటుంది. అదియును గాక నిరుద్యోగులు పట్టణములకు వెళ్లి ఏదైన "టెక్నికల్ లెవల్"లో పనిచేస్తుంటే వారికి నెలకు వచ్చే ఆదాయము చార్జీలకేసరి పోతుంది. వారి పరిస్థితి ఏమిటి ? రైతులు పట్టణాలకు వచ్చి ఏదైనా బ్యాంకులలో లోన్‌లు తీసుకొంటే బ్యాంకులలోని ఆఫీసర్లకు, బస్సు చార్జీలకే 1+4 వంతు సరిపోతుంది. ఇటువంటి పరిస్థితులలో ప్రభుత్వము వారు బస్ చార్జీలు ఎక్కువగా పెంచ కూడదని మనవి చేయుచున్నాము.

నాగ చంద్ర, కేర్ శ్రీ రామా టి. డబల్సు ఇన్‌స్టిట్యూట్, కదిరి (అనంతపురం)

చర్చి, మసీదులు దేవాదాయశాఖకు చెందవా?

అయ్యా ! మనది ప్రజాస్వామిక దేశమని తరతమ భేదాలు లేని ప్రజా తంత్ర దేశము, మన ఖద్దరు చాలా రాజకీయ వేత్తలు గొంతుచించుకొని అరుస్తూ ఉపన్యాసాలు దంచేస్తారు ప్లాట్‌ఫారాల సీట్లపై కూర్చొని, వారి మాటలు చిలక పలుకులేగాని మరేమి కావు.

సామాన్యంగా భారత దేశంలోని పల్లెల్లో దేవాలయం లేని గ్రామం ఉండటం అరుదు. ఈ దేవాలయాలకు వరిపడు అస్తులున్నాయి. ఆంధ్రప్రదేశంలోని ఆలయాలకు కొంత ఆదాయం మించితే దానిని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిధిలోకి తెస్తారు. ఆలయాలకున్న భూములవల్ల వచ్చే ఆదాయం కొంత ప్రభుత్వ ఖజానాకు పోతుంది. ఈ దేవాలయాలపైన ప్రభుత్వ అజమాయిషీకిగాను ఒక కార్య నిర్వహణాధికారి ఉంటాడు. కాని ఈ దేవాలయాలకి వచ్చే ఆదాయాన్ని ప్రజా సంక్షేమ కార్యాలకు వినియోగిస్తారు. ఈ విధంగా హిందూ దేవాలయాల ఆదాయాన్ని విచ్చల విడిగా అర్చు పెడతారు కాని క్రైస్తవుల చర్చి, మహమ్మదీయుల మసీదుల ఆదాయాలను ప్రభుత్వం పట్టించుకోదు. పొరపాటునైనా ఆయా ప్రాంగణాల్లో ఆడుగుపెట్టదు. కారణం ప్రభుత్వానికే తెలియదు. ఎందుకీ విధమైన లేద భావాన్ని ప్రభుత్వం ప్రదర్శిస్తుంది. ప్రభుత్వం చర్చి, మసీదులను రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ పరిధిలోకి తెస్తే ప్రజాస్వామిక సూత్రాలకు అర్థం ఉంటుంది.

జి. గోవిందు, 4—14 బ్రాడీపేట గుంటూరు.

అన్యాయం

అయ్యా ! కృష్ణాజిల్లా పుయ్యూరు తాలూకా మంటాడ గ్రామములో హరిజన గిరిజనులకు ఇండ్ల స్థలములు యిస్తామని అందులో ఇండ్లు నిర్మిస్తామంటూ 1978 వ సంవత్సరము మే నెలలో 19 ఎకరములు మాగాణి పల్లంభూమి సేకరించడం జరిగినది. అంద ఒక్కొక్కరికి మూడు సెంట్లు చొప్పున ఇస్తామంటూ కేటాయించి యున్నారు. పదరు భూమిని స్వీకరించిన రైతులకు కూడా ఒక్కసారిగా డబ్బు చెల్లించక అనేక యిబ్బందులు పెట్టారు. ఆ విధముగా చెల్లించిన పైకము సామాన్య రైతులకు సద్వినియోగపడలేదు. సదరు భూమి 1978 లో సేకరించినప్పటికంటె ఇప్పుడు మిక్కిలి పల్లముగా తయారై, జలమయమై అటు రైతులకు ఇటు హరిజన గిరిజనులకు కూడా ఉపయోగపడకుండా పోయినది. హరిజన గిరిజన నాయకులకు నాటి ముఖ్యమంత్రిగారైనటువంటి శ్రీయుతులు మర్రి చెన్నారెడ్డిగార్కి తదితర మంత్రులకు జిల్లా కలెక్టరుగార్కి అనేక పర్యాయములు విన్నవించుకొనడము జరిగినది.

మా మంటాడ గ్రామ హరిజన గిరిజనులకు జరిగిన యీ అన్యాయమునకు న్యాయము చేకూర్చగలందురని ప్రార్థించుచున్నాను.

పేరుగ సుబ్బారావు, కె. సి. పి. ఉద్యోగి, మంటాడ—521256.

ముత్యాలు—మోసాలు

అయ్యా ! ఈ మధ్య కాలంలో పలు పట్టణాలలో, పల్లెలలో హైదరాబాదునుంచి వచ్చిన ముత్యాల వర్తకులు అమాయక ప్రజలను పలు విధాల మోసంచేసి దోపిడీగా వ్యాపారం సాగిస్తున్నారు. కొద్ది నెలల క్రితం నేను హైదరాబాదునుంచి వచ్చిన ఒక ముత్యాల వ్యాపారివద్ద గ్రాము రు 300 లకు ముత్యాలు కొన్నాను. ఇటీవల బొంబాయి జవేరీ బజారుకు వెళ్లిన నేను అనేకరకం ముత్యాలను గ్రాము రు 35లకు కొనడం జరిగింది. అంతకు ముందు నేను కొన్న ముత్యాలను అక్కడ మాపించగా అవి విలువ (రు 35 లు) చెప్పినారు. గడిచిన నెలలో రాజమండ్రిలో పెళ్లికి వెళ్లినప్పుడు అక్కడకు వచ్చిన వనితలు చాలమంది హైదరాబాదు ముత్యాల వర్తకులచే తీసుకొంటే నాకలెనే మోసపోయినట్లు తెలిసికొన్నాను. ఇక ముందు తోటి స్త్రీజనానికి ముత్యాల వ్యాపారుల మాటలు విని మోసపోవద్దని మనవి చేస్తున్నాను.

—వీలంరాజు పద్మజ, (బి. ఎస్‌సి,) కనూరి రిబాయిపేట, విజయవాడ.

మనసినిమాలు



ముద్దా ?

ఇంగ్లీషు సినిమాల్లో ప్రేయసితో ఎంతో సీరియస్‌గా మాట్లాడుతూ, మాట్లాడుతూ గదాలున ముద్దిడుతుంటాడు అది సీరియస్‌గా ఉ. దా :

—ఆర్. ప్రభాకర్‌రావు జమ్‌షెడ్‌పూర్

(మనసినిమాలు శీర్షికక్రింద ప్రచురించిన లేఖలు వ్రాసినవారికి ఒక నెల రోజులపాటు ఆంధ్రపత్రికి దినపత్రిక సంపుతాము.

యుద్ధకాండ

యూసిజోల పద్మనాభస్వామి

9వ సర్గ

పురాశరాన్ సూర్యమరీచి సన్నిభాన్
నవాగ్రపుంఖాన్ సుదృఢాన్
నృపాత్మజః
సృజత్యమోఘాన్ విశిఖాన్
వధాయతే
ప్రదీయతాం దాశరథాయ మైథిలీ 21

ఖరకిరణుని కిరణాలకు సాటియై తిరుగులేనివై సునిశ

[నిన్న టి సంచిక తరువాయి]

79

ఛత్రపతి శివాజీ

ఆనందనామ సంవత్సరం; జ్యేష్ఠ శుద్ధ త్రయోదశి; మందవాసరం.

తెల్లవారకముందే రాయగఢ్ వెల్కొన్నది. రాయగఢ్‌తో బాటు స్వరాజ్య భూమి అంతా పరవశంతో పులకించిపోతూంది.

పేకపయూయిననే శివరాయుడు మంగళతూర్యరావాల మధ్య నిద్రలేచాడు.

స్నానమాచరించి కులదేవతలను పూజించాడు. కుల బ్రాహ్మణుడైన బాలమిట్టు, గాగాభట్టు మున్నగు బ్రాహ్మణోత్తములకు ప్రణమిల్లాడు.

తెల్లని వస్త్రాలు ధరించి పుష్పాలతోనూ సుగంధ ద్రవ్యాలతోనూ సువర్ణాభరణాలతోనూ భూషితుడై అభిషేక మండపానికి తరలాడు. అక్కడ సిద్ధపరచబడిన బంగారు పీఠంపై ఆసీనుడైనాడు. పట్టపురాణి సోయరాబాయి అతని వామ పార్శ్వాన పీఠాన్ని అధిష్ఠించింది. వారి వెనుకనే యువరాజు శంభాజీ విరాజిల్లాడు.

అంతట అష్టప్రధానులు స్వర్ణకుంభాలలోని పవిత్ర గంగాజలంతో వేదమంత్ర ఘోషల మధ్య పిక్కటిల్లుతుండగా మంగళతూర్యారావాలు మ్రోగుతుండగా రాజును, రాణిని, యువరాజును అభిషేకించారు.

ఐదేసి దివ్వెలు వెలిగించిన హారతిపళ్ళెరాలతో ఎదురారుగురు ముత్తయిదువులు రాజదంపతులకు హారతు చ్చారు.

శాస్త్రోక్తమైన స్నానవిధి ముగిసింది.

అంతట శివరాయుడు స్వర్ణాంబరం ధరించి కేయూర మణిహారాలను కాల్చాడు. రత్నఖచితమైన తలపాగను శిరస్సున అలంకరించాడు. అయోధిపూజ గావించాడు.

తల్లి జీజాబాయి నన్నిదికేతాంచి సాగిలపడి మ్రొక్కాడు.

'చిరంజీవ' అని దీవించింది ఆమె. అనందాతిరేకంవల్ల అంతకు మించి ఆమె నోట పలుకులు వెలువడలేదు. ఏ క్షణంకోసం తన జీవితమంతా ఎదురుచూసిందో ఆ క్షణం వచ్చేస్తోందన్న భావం కలగటంతో ఆమెను మైమరుపు ఆవహించింది.

శుభముహూర్తం సమీపిస్తూ ఉండగా పట్టాభిషేక మండపానికి అభిముఖుడై తరలాడు. అతని వెంట అష్టప్రధానులు, గాగాభట్టు, మావళేసర్దార్లు, కుల పురోహితులు నడిచారు.

కొలువుకూటం శాస్త్రవిధి ననుసరించి ముప్పైరెండు సాలభంజికలచే అలంకరించబడి ఉంది. నేలపై మఖ్‌మలి వస్త్రాలు పరచబడ్డాయి. లోకపు పైభాగం స్వర్ణవస్త్రాలతో కప్పబడింది. వాటికి అనుబంధాలుగా అక్కడక్కడ ముత్యాల గుత్తులు వ్రేలాడదీశారు.

సమున్నతమైన సింహాసనం చూపరుల దృష్టిని ఇట్టే ఆకర్షిస్తూ ఉంది. అష్టకోణాకృతిలో ఉన్న గద్ద ఇంగారుమయమై రత్నఖచితమై జిగేలు మంటూ ఉంది పై భాగాన స్వర్ణ ఛాందిని ఒప్పారుతోంది.

దర్బారు ముఖద్వారం వెలువల అలంకృతములైన రెండు ఏనుగులు, రెండు దవళాశ్వాలు చెలువొందుతున్నాయి.

ఇలా కన్నుల పండువుగా ప్రకాశించే దర్బారులో దేశంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన సర్దార్లు ఉమ్రావులు, మంత్రులు, సామంతులు, రాయభారులు మావళేలు, శివాజీ బాల్యమిత్రులు క్రిక్కిరిసి కొలువుదీరివున్నారు.

సింహాసనానికి సమీపంలోనే ఇంగ్లీషు రాణీండయా కంపెనీ ప్రతినిధిగా వేంచేసిన హెన్రీ ఆర్వండన్ ఆసీనుడై ఉన్నాడు

తమ జన్మల సాఫల్యానికై వేంచేసిన అందరూ వీక్షిస్తూఉండగా శివాజీ సింహాసనం అధిష్ఠించాడు ఆ క్షణాన్నే శివాజీపైనా, సభికులందరిపైనా స్వర్ణ పద్మ పత్రాలూ, రజత పుష్పాలూ, రత్నరేణువులూ ఒక్కుమ్మడిగా కురిశాయి.

ఎనిమిదిగురు బ్రాహ్మణ ముత్తైదువులు మహారాజుకు హారతులిచ్చారు.

వేదవేత్తలైన బ్రాహ్మణోత్తములు ఒక్కుమ్మడిగా మంత్ర ఘోషను సుస్వరంగా వెలువరిస్తూ ఉండగా శివాజీ లేచి వారికి వినయంగా నమస్కరించాడు.

కొలువులోని వారెలరూ "శివాజీ మహారాజ్ కీ జై" అనే జయ జయ ధ్వానాలు చేశారు. సంగీతతూర్యారావాలు పిక్కటిల్లాయి రాయగఢం అంతటా పిరంగి మ్రోతలు వినిపించాయి. అదే సమయంలో స్వరాజ్యంలోని విల్లా ఇన్నింటిపైనా ఉన్న శతఘ్నులు ఒక్కసారిగా శబ్దించాయి.

గాగాభట్టు సింహాసనం సమీపించాడు. మణులు పొదిగిన బంగారు ఛత్రాన్ని శివాజీ శిరస్సు పై పట్టి "జయోస్తు శివచ్ఛత్రపతయే" అన్నాడు.

శివాజీ వినమితోత్తమాంగుడై సమస్కరించి ఉండగా బ్రాహ్మణోత్తములు ఒక్కొక్కరే వచ్చి అతనిపై అక్షతలు చల్లుతూ ఆశీస్సులు జరిపించారు రాజ యోధోచితరీతిని వారికి మహాదానాలు చేశాడు.

అంతట అష్టప్రధానులు దళపతులు, సర్దారు ఒక్కొక్కరే ముందు కొచ్చి రాజుకు ప్రణమిల్లారు. రాజు వారికి వివిధములైన బహుమతులు వంచి పెట్టాడు.

ఆంగ్ల రాయబారి హెన్రీ ఆర్వండన్ లేచి ప్రభువుకు దూరం నుండే నమస్కరించాడు. అతన్ని దగ్గరకు రమ్మన్నట్లు శివాజీ సైగచేశాడు హెన్రీ ఛత్రపతిని సమీపించి కంపెనీవారి తరపున పజ్రపుటుగరం సమర్పించు ఉన్నాడు. శివాజీ అతనికి తగిన బహుమతులిచ్చాడు

రాజ్యాభిషేకం ముగిశాక శివరాజు సింహాసనం అవరోహించి దర్బారు వెలువడాడు సర్వాలంకారభూషితమైన అశ్వం అధిరోహించి జగదీశ్వరాలయానికి వెడలాడు. ఆశ్వర్యార్పణ తాగాక వెలుపలకి వచ్చి అద్భుత సంసిద్ధంగా ఉన్న పట్టపుటేనుగును అధిరోహించాడు

ఊరేగింపు మొదలైంది. బరుడేసిన మంత్రులు, సామంతులు దళపతులు, సర్దార్లు బలిసి కొనిచి రాగా, మరో రెండు ఏనుగులపై జరీఅంబారీ, భగవ ఛాందా రెపరెపలాడుతూ ఉండగా వాద్య సంగీతం శ్రోత్రపర్వంగా మ్రోగుతూండగా శివాజీ రాయగఢ్ వీధుల్లో ముందుకు సాగాడు.

వీధుల్లో ప్రతిగృహమూ వివాహ వేడుకలాగా అలంకరించబడింది. వీధులన్నీ తోరణాలతో నిండాయి. ప్రతి యింటి ముందూ ముత్తైదువులు హారతులిస్తూ అక్షతలు చల్లుతూ ఆనంద బాష్పాలు రాల్చసాగారు. సమీప సరుగు రాయగఢ్‌లోని గుళ్ళన్నింటిలోనూ శివాజీ మ్రొక్కులిడుతూ ఉండగా ఊరేగింపు జయప్రదంగా జరిగిపోయింది. ప్రేక్షకులంతా తమ జన్మలు ధన్యములైనాయని తలచి మురిశారు.

రాజ్యాభిషేకంలో చివరి అంశం మాతృమందిర సందర్శనం.

ఆ మందిరంలో అడుగిడబోతున్నప్పుడు జిజాబాయి కుమారుడికి దృష్టి తీసింది తన పాదాలకు మ్రొక్కిన శివాజీని "నేటికి నన్ను రాజమాతను చేశావురా శివా ధర్మ రక్షణకై నీవు నెలకొల్పిన స్వరాజ్యం వర్ధిల్లగలదు" అని దీవిస్తూ ఆనందబాష్పాలతో అతన్ని అభిషేకించింది.

"క్షత్రియ కులావతంసుడు సింహాసనాధీశ్వరుడు ఛత్రపతి రాజా శివాజీ కీ జై" అనే నినాదాలతో రాయగఢ్ ఆ రోజంతా ప్రతిధ్వనిస్తూనేఉంది.

[ఇంకా వుంది]

రాష్ట్రపతి శ్రీ సంజీవరెడ్డి రాష్ట్ర నాయకత్వం చేపట్టాలా?

ఒకనాడు తెలుగు ప్రజానీకాన్ని ఉత్తేజపరచి, తమ నాయకత్వాన అనేక ఉద్యమాల్లో తెలుగుదేశాన్ని పురోగమింపచేసిన ఆంధ్ర కేసరి ప్రకాశం, శ్రీ భోగరాజు పట్టాభి సీతారామయ్య, దేశోద్ధారక శ్రీ నాగేశ్వరరావు పంతులు వంటి చారిత్రకపురుషులు నేడు తెలుగు దేశానికి కరువయ్యారు. తెలుగుదేశం, తెలుగు ప్రజల ప్రగతికి, నిజాయితీతో, ధైర్యంగా కృషిచేయ గలిగే ప్రజా నాయకులు నేడు తెలుగు దేశంలో ఒక్కరూలేరు. ఈ నాయకత్వంలో లోపంవలన సమకాలీన తెలుగుదేశం ఏ విధంగా నష్టపోతున్నదీ తెలుగు ప్రజానీకం రోజూ చవిచూస్తూనే వుంది. ఆంధ్ర రాష్ట్రానికి ఏర్పడిన ఈ ప్రధాన మయిన లోటును భర్తీ చేయడానికి ఎవరయినా నేడు ఉన్నారా? వుంటే వారు ఎవరు ? అనే విషయమ్ము విశాఖపట్నంలో కొందరు విద్యాధికులని కలిసి, "ఆంధ్ర పత్రిక" ప్రతినిధి ప్రశ్నించగా,తెలుగు ప్రజలని ఉత్తేజ పరచి, భారత దేశంలో తెలుగువారికి, తెలుగు దేశానికి ఒక గౌరవ స్థానాన్ని చేకూర్చ గలిగే శక్తి నేడు రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి ఒక్కరికే ఉంది అని పలువురు సమాధానం చెప్పడం జరిగింది.

"శ్రీ సంజీవరెడ్డి అర్హత ఏమిటి?" అని పలువురిని ప్రశ్నించగా, ఒకరు ఈ విధంగా సమాధానం ఇచ్చారు: "భారత స్వాతంత్ర్య యుద్ధంలో మహాత్ముని తో కలిసి పనిచేసిన నాయకులు ఇంచుమించుగా అంతా చనిపోయారు. శ్రీ బెజవాడ గోపాలరెడ్డివంటివారు ఒకరిద్దరు ఎవరయినా దేశంలో జీవించి ఉన్నా, వృద్ధాప్యంవలన నాయకత్వాన్ని చేపట్టే పరిస్థితిలో లేరు. మహాత్మునితో పనిచేసి, నేటికీ చైతన్యవంతంగా ప్రజా సమస్యలపై అసక్తి కనపరుస్తున్న వ్యక్తి ఒక్క సంజీవరెడ్డి మాత్రమే."

మరొకరు ఇలా సమాధానం ఇచ్చారు: "స్వాతంత్ర్య ఉద్యమం రోజులలో దేశంలో చెప్పుకో దగిన రాజకీయ పక్షంఒక్క కాంగ్రెసే. కనుక కాంగ్రెసు నాయకులు ప్రజా నాయకులుగా పరిగణించబడేవారు. నేడు దేశంలో అనేక రాజకీయ పక్షాలు రూపొందడంతో రాజకీయ నాయకులే తప్ప ప్రజా నాయకులు ఎవరూ లేకుండా పోయారు. శ్రీ సంజీవ రెడ్డి కారణాంతరాలవలన రాజకీయ పక్షాలనుంచి విరమించడం, రాష్ట్రపతి అవడంవలన రాజకీయ పక్షాలకి అతీతంగా గత 5 సంవత్సరాలుగా ఉండడంవలన, తెలుగు దేశంలో జనసామాన్యం ఆయన్ని ఎక్కువగా గౌరవిస్తోంది. ఇదికాక, గత కొద్ది కాలంగా ఆయన రాజకీయ పక్షాలకి అతీతంగా ఉంటూ ఉండడంవలన రాష్ట్రంలో చాలా మంది రాజకీయ నాయకులకి కూడా ఆయనంటే ఒక విధమయిన గౌరవం ఏర్పడింది."

"నిజమయిన ప్రజాబలంఉన్న నాయకుడు నేడు తెలుగు దేశానికి కావాలి. ప్రజాస్వామ్యం అమలులో వున్న రోజులలో ప్రజలు శాసన సభ్యులని ఎన్నుకోవడం, శాసన సభ్యులు ముఖ్యమంత్రిని ఎన్నుకోవడంజరిగేది. ఈ విధమయిన ప్రత్యక్ష, పరోక్ష ప్రజాబలాన్ని కలిగిన ముఖ్యమంత్రి రాష్ట్ర అవసరాల గురించి, ప్రజా అవసరాల గురించి కేంద్ర నాయకులతో పటిష్టంగా వ్యవహరించే అవకాశం ఉండేది కాని రోజులు మారాయి. రాష్ట్ర ముఖ్యమంత్రిని కేంద్ర నాయకత్వం నామినేట్ చేసే రోజులువచ్చాయి. ప్రజాభిప్రాయం కాని, శాసనసభ్యుల అభిప్రాయం కాని పరిగణనలోకి తీసుకొనే సమస్యే లేకుండా పోయింది. ప్రజలకి బాధ్యత కలిగి ఉండవలసిన ముఖ్యమంత్రి కేంద్ర నాయకత్వానికి బాధ్యత కలిగిఉండవలసిన పరిస్థితులు దీనివలన ఏర్పడినవని, ఈ విషయవలయంనుంచి మన రాష్ట్రం బైటపడవలసి ఉంది." అని మరొకరు అన్నారు.

ప్రజల్ని సమీకరించే నాయకుడు

మరొకరు ఇలా అన్నారు "రాష్ట్ర ప్రయోజనాలని సంరక్షించడానికి ప్రజలని సమీకరించి నాయకత్వం వహించే వ్యక్తి రాష్ట్రానికి నేడు కావాలి. ఇందుకు నేడు ఒక్క శ్రీ సంజీవ రెడ్డికే అర్హతలు ఉన్నాయి. విషవలయంలో ఇరుక్కున్న రాష్ట్రాన్ని బైటికి లాగాలంటే అందుకు ఒక్క శ్రీ సంజీవరెడ్డి సమర్థులు. రాష్ట్ర ప్రయోజనాల్ని దెబ్బతీస్తున్న 'నాన్ లోకల్' ముఖ్యమంత్రుల వ్యవస్థ మార్పు చేసేందుకు రాష్ట్రంలో ఒక ప్రజోద్యమం సాగాలి. ఇటువంటి ఉద్యమాల్ని నడిపేందుకు, నాయకత్వం వహించేందుకు సుమారుగా అన్ని రాజకీయ పక్షాలు అంగీకరించే వ్యక్తి కావాలి. ఇందుకు శ్రీ సంజీవరెడ్డి తగిన వ్యక్తి అని భావిస్తున్నాను."

విశ్వవిద్యాలయం ఆచార్యుడు ఒకరు ఇలా అన్నారు: "రాష్ట్రానికి మేధావుల నాయకత్వం లోపించిన నాటి నుంచి రాష్ట్ర ప్రగతి అంటే కేవలం ఆర్థిక ప్రగతే అనే ఆలోచనాధోరణి పెరిగింది. సాంస్కృతిక పునరుజ్జీవనం గురించి పట్టించుకునేవారే లేకుండా పోయింది. తెలుగు భాష గురించి, తెలుగు సంస్కృతి గురించి నేటి రాష్ట్ర నాయకత్వం పట్టించుకోదు. రాష్ట్ర రాజధాని హిందీ, ఉర్దూ ప్రాబల్యంలోఉన్నా, ఆంధ్రుల ఆధ్యాత్మిక రాజధానితిరుమల— తిరుపతి అరవల ప్రాబల్యంలోఉన్న మన నాయకులు పట్టించుకోరు. మేధావులు ఈ విషయాలు నాయకుల దృష్టికి తెచ్చినా 'చెవిటివాని ముందు శంఖం' వలె, 'అరణ్యరోదనం' వలె ఫలితం ఉండకుండాపోతోంది. దీనివలన భారత దేశంలో తెలుగు భాషకి కాని, తెలుగు సంస్కృతికి కాని గుర్తింపు లేకుండా పోతోంది. రాష్ట్రంలో ఈ పరిస్థితులు మారాలంటే, ప్రజలని చైతన్యవంతుల్ని చేసి, సాంస్కృతిక పునరుజ్జీవనానికి ఒక ఉద్యమాన్ని నడపగలిగే నాయకుడు కావాలి.ఈ స్థాయికి శ్రీ సంజీవ రెడ్డి పెరగగలడో లేదో కాలమే నిర్ణయించాలి."

రాష్ట్రపతి పదవీ విరమణం

రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవరెడ్డి జులై మూడవవారంలో పదవీ విరమణ చేస్తున్నారు. పదవీ విరమణ సందర్భంగా రెండు ముఖ్యవిషయాలని శ్రీ సంజీవరెడ్డి ప్రకటించారు. ఒకటి —తాను ఇక ఏ పదవీ ఆశించను అన్నారు.రెండు—అలా అని రిటైర్ అయి మూల కూర్చొనని, దేశ వ్యవహారాల పట్ల ప్రజా వ్యవహారాల పట్ల ఆసక్తిని కలిగించుకుంటూనే ఉంటానని, అన్నారు. శ్రీ రెడ్డి ప్రకటనని ఆధారం చేసుకొని, "రాష్ట్రపతిగా పదవీ విరమణ చేసిన వ్యక్తి రాష్ట్ర నాయకత్వం చేపట్టడం సాంప్రదాయ సిద్ధంగా ఉంటుందా ?" అని కొందర్ని ప్రశ్నించగా ఒక కళాశాలాధ్యక్షుడు ఇలా అన్నాడు:

"తనచుట్టూ ఉన్న సమాజం తన అవసరాన్ని గుర్తించినపుడు, సమాజ సేవకి పూనుకొనడమే నిజమయిన ప్రజా నాయకుని కర్తవ్యం. హోదాని చూచుకునేవాడు రాజకీయవేత్త అన్పు ప్రజా నాయకుడుకాడు. అయినా ఉదాహరణలు లేకపోలేదు.తన రాష్ట్రం పిలుపు ఇచ్చినపుడు, గవర్నర్ జనరల్‌గా రిటైర్ అయినశ్రీ సి. రాజగోపాలాచారి ముఖ్యమంత్రి పదవి స్వీకరించడానికి వెనుకంజవేయలేదు. అదే విధంగా స్వరాష్ట్ర శ్రేయస్సుదృష్ట్యా అవసరం అయితే రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి లేకుండా స్వీకరించడానికి శ్రీ సంజీవరెడ్డి వెనుకంజ వేయకూడదు"

శ్రీ సంజీవరెడ్డి రాష్ట్ర నాయకత్వం చేపట్టవలసిన పరిస్థితులు రాష్ట్రంలో రూపొందితే, రాజకీయ, సామాజిక, సాంస్కృతిక పునరుజ్జీవనానికి దోహదపడులుంచనడంలో ఎట్టి సందేహంలేదని విశాఖపట్నంలో 22 మంది విద్యాధికులు అభిప్రాయ పడ్డారు.

(ఆంధ్రపత్రికవిశాఖప్రతినిధి)

విశాఖపట్నంలో ఒక సర్వే

ఏండ్లను నెమరువేస్తున్న గుండ్లకమ్మ వంతెన

వినుకొండ, జూన్ 11: వినుకొండకు 4 కి. మీ. దూరంలో గుండ్లకమ్మ నదిపై రోడ్డు బ్రిడ్జికి మాజీ ముఖ్యమంత్రి శ్రీ జలగంవెంగళరావు 76 అగస్టులో శంకుస్థాపన చేశారు. ఆరు సంవత్సరాలు నిండుతున్నప్పటికీ ఇప్పటికి ముగ్గురు ముఖ్యమంత్రులు మారి నాలుగోవారు వచ్చినప్పటికీ ఇంకా అది ప్రాథమిక దశలోనే ఉన్నది.

ఇప్పటికి ఇంకా స్తంభాలు పూర్తికాలేదు. ఎండుకు ఇంత నత్త నడకగా కొనసాగుతున్నదో అర్థం కావడం లేదు. వినుకొండ తాలూకాను సైసర్గికంగా ఈ గుండ్లకమ్మ నది రెండుగా విభజిస్తోంది. గుండ్లకమ్మ నదికి అవతల దాదాపు వినుకొండ తాలూకాలోని 40 గ్రామాలు ఉన్నవి. వర్షాకాలం నది ప్రవాహ వేగము ఎక్కువగా ఉండుటచేత రాకపోకలు పూర్తిగా స్తంభించిపోతాయి.

వినుకొండ తాలూకాకు ఆనుకుని ఉన్న దర్శి తాలూకా కూడా శుభార్థము ద్వారానే వెళ్లవలసి ఉంది. ఈ వంతెన పూర్తి అయితే మద్రాసు—హైదరాబాదు మార్గము ప్రస్తుతం ఉన్నదానికన్న 60 కి. మీ తక్కువగా ఉంటుంది. దీనిని త్వరగా పూర్తి చేయుటకు కంట్రాక్టరుపై ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు

ప్రజలు కోరేదొకటి అధికారుల దారొకటి

వినుకొండ నుండి దరిశివరకు వినుకొండ ఆర్. టి. సి. డిపోవారు బస్సులు నడుపుతున్నారు. ప్రస్తుతం నడుపుతున్న ట్రిప్పులు సరిపోక ప్రయాణికులు బాధపడుతూ ట్రిప్పులు పెంచమని డిపో వారిని కోరుతున్నారు.

ఈ పరిస్థితులలో దరిశి వరకు వెళుతున్న బస్సులను అవమని ఉన్నతాధికారులు ఒత్తిడి చేస్తున్నట్లుగా తెలుస్తున్నది అన్న సర్వీసులు చాలడంలేదని ఒక ప్రక్క ప్రయాణీకులు గొడవ చేస్తుంటే అసలు సర్వీసులునేరద్దు చేస్తామనడం, సమంజసంకాదు. ఈ చర్య అక్కడి ప్రయివేట్ బస్సు యజమానులకే తోడ్పడుతుంది అని ప్రజలు విమర్శిస్తున్నారు. ఆర్. టి. సి. కి నష్టం ఇలాంటి చర్యల వలనే వస్తుందనడానికి ఇది ఒక నిదర్శనం.

వైద్యశాల ఎదుట రిలే నిరాహారదీక్ష

వినుకొండ తాలూకా కేంద్రమయినప్పటికీ ప్రభుత్వ వైద్యశాల ఆలనాడు ఇంగ్లీషువారు నిర్మించిన పెంకుటింట్లోనే నడుస్తున్నది. నిత్యం నాలుగు నుండి అయిదు వందలమంది వరకు అవుటు పేషెంట్లు వస్తుంటారు. ఏ రోగికైనా అవసరమయిన వైద్యశాలలో ఉంచవలెనంటే తగిన వసతి లేదు. ఈ తాలూకా జనాభా లక్ష పైన ఉన్నది. 70 గ్రామాలకు ప్రాతినిధ్యం వహిస్తున్నది.

ఈ పరిస్థితి అనేక రూపాలలో అన్ని రాజకీయ పార్టీలవారు ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లారు. ఫలితం శూన్యం. చివరకు అఖిలభారత యువజన సమాఖ్య వినుకొండ శాఖవారు ప్రభుత్వ వైద్యశాల ముందు రిలే నిరాహార దీక్ష ప్రారంభించారు. ఈ నిరాహార దీక్ష శిబిరం ప్రారంభానికి ముందు ఏర్పరచిన బహిరంగసభలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు ప్రసంగించారు. ఈ వైద్యశాలను 30 పడకల వైద్యశాలగా ఏర్పాటుచేయాలని లధునాతన వైద్య పరికరాలు ఏర్పాటుచేయాలని కోరారు. రాజకీయ పార్టీల విజ్ఞప్తిని శేకుండా ఈ కోర్కెను సాధించేవరకు ఈ శిబిరాన్ని కొనసాగించాలని నక్షలు కోరారు. (కం)

వశిష్ఠపై వంతెన : రామలింగరాజు హెచ్చరిక

నరసాపురం, జూన్ 11 : 1982 నవంబరు 15వ తేదీలోగా నరసాపురం వద్ద వశిష్ఠ నదిపై వంతెన నిర్మాణానికి ప్రభుత్వం కదిలి రావాలని కేసినో తాను తన సహచరులు ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభిస్తామని 6వ తేదీన స్థానిక అడ్వకేటు శ్రీ పోలిశెట్టి వాసుదేవరావు భవనంలో జరిగిన ఒక సమావేశంలో మాజీ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు హెచ్చరించారు.

ఉభయగోదావరి జిల్లాల అతి ప్రాముఖ్యమయిన వశిష్ఠనదిపై వంతెన నరసాపురం వద్దనే నిర్మించడం అన్నివిధాలా ఉపయోగమని సాంకేతికనిపుణులుగతంలో పేర్కొన్న స్వార్థపరులైన కొంతమంది రాజకీయ కుట్ర వలన శ్రీ చెన్నారెడ్డి పరిపాలన కాలంలో నిర్మాణం ఆగిపోయిందని శ్రీ రాజు తెలియజేశారు.

త్వరలో ఈ ప్రాంతాలు పర్యటించనున్న కేంద్ర మంత్రి శ్రీ శివశంకర్‌ని కలిసికొని ఈ వంతెన నిర్మాణావశ్యకత సాకల్యంగా వివరించామని శ్రీ రామలింగరాజు తెలియజేస్తూ ఉభయ గోదావరి జిల్లాలనుండి ప్రజలు వేలాదిమంది గోదావరి అవలి వైపున జరిగే నరసాపురంలో పాల్గొని కేంద్ర నాయకులకు నరసాపురం వద్ద వంతెన నిర్మాణావశ్యకతను విశదపరచవలసిందని కోరారు.

పలువురు పుర ప్రముఖులు సమావేశానికి హాజరయారు. (వి)

జీడిమామిడి మొక్కలు ఉచిత పంపిణీ

ఏలూరు, జూన్ 11 : వచ్చే జులై, ఆగస్టు నెలలో పశ్చిమ గోదావరి జిల్లాలోని సన్నకారు, చిన్నకారు రైతులకు జీడిమామిడి మొక్కలు ఉచితంగా పంపిణీ చేయుటకు జిల్లా ఆటవీ అభివృద్ధి కమిటీ నిర్ణయించిందని ఏలూరు మండల అటవీ విస్తరణ అధికారి శ్రీ కె. శ్రీనివాసమూర్తి వెల్లడించారు.

ఈ మొక్కలు కావలసినవారు, ఎంత విస్తీర్ణంలో వేస్తారో ఆ వివరాలు, గ్రామ, సమితి వివరాలను ఏలూరు వ్యవసాయశాఖ, డిప్యూటి డైరెక్టరుకు గాని, గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారికిగాని దరఖాస్తులను జూన్ 15వతేదీలోగాపంపుకోవాలి. ఆ దరఖాస్తుకు 2 రూపాయల కోర్టు ఫీజు స్టాంపు అంటించి గ్రామాధికారి చేత సర్టిఫై చేయించాలని ఆయనపేర్కొన్నారు.(స్వ.వి.)

పరిచయం

ఎ. మురళీ కృష్ణ

"వాడుకలో ఉన్న లలిత సంగీతం అనేమాటకు అర్థం ప్రత్యేకంగా ఒక రాగంమీద ఆధారపడి ఉండనిపాట అని అర్థం" అని ఆకాశవాణి విజయవాడ కేంద్రం స్టాఫ్ ఆర్టిస్ట్ ఎ. మురళీ కృష్ణ ఒక ఇంటర్‌వ్యూలో చెప్పారు. ఏ పాటనయినా సంగీతమని అనవచ్చునని ఆయన అభిప్రాయం. ఒకరాగంలో ఒక వద్యాన్నో, పాటనో ప్రారంభించి అదే రాగం మీద ఆ పాట లేదా పద్యమంతా గానం చేయకుండా జనరంజకంగా ఉండేందుకు కొన్ని రాగాల ఛాయలను అందులో చేర్చడం లలిత సంగీత మవుతుందని ఆయన చెప్పారు. అదే పనిమా పాట అయితే జనానికి ఆహ్లాదం కలిగించేందుకు మరికొన్ని రాగాల ఛాయలను అందులో కలుపుతారు. శ్రోతలకు ఆనందం కలిగించడమే వారి లక్ష్యం. శాస్త్రీయ సంగీతం లక్ష్యం కూడా ఆహ్లాదం కలిగించడమే అయినా కర్నాటక సంగీతం విని ఆనందించడానికి శ్రోతలకు అందుకు సంబంధించిన కనీస పరిజ్ఞానం ఉండాలి. ఆ పరిజ్ఞానం లేనివారు లలిత సంగీతంలో తృప్తి పడతూంటారు. సంగీతానికి శ్రుతి, తాళం ప్రధానం. భావం సంగీతంలో ప్రధానమైంది. నియమ నిబంధనల ప్రకారం పాడేది శాస్త్రీయ సంగీతం. త్యాగరాజ కృతులలో నయినా భావానికి ప్రాముఖ్య మివ్వాలని మురళీకృష్ణ వివరించారు. శాస్త్రీయ సంగీతం పాడేవారు లలిత సంగీతం గానం చేయగలరు. కాని లలిత సంగీతం పాడేవారు శాస్త్రీయ సంగీతం గానం చేయలేకపోవచ్చునని ఆయన అభిప్రాయం.

—వి. ఎస్. అవధాని

Grams : "SCIENCEITC" Phone: 47 KOTA

N. B. K. R.

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ & టెక్నాలజి

విద్యానగర్-524413, నెల్లూరు జిల్లా (ఆం. ప్ర.)

బి. టెక్. కోర్సులో ప్రవేశములు-1982-83

4సంవత్సరముల బి.టెక్.డిగ్రీకోర్సు మొదటివిడాది ఈదిగువ బ్రాంచీలలో అడ్మిషన్ కోసం దరఖాస్తులు కోరడమైనది.

1. సివిల్ ఇంజినీరింగ్
2. మెకానికల్ ఇంజినీరింగ్
3. ఎలెక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్
4. ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్ ఇంజినీరింగ్

నిర్ణీత దరఖాస్తుఫారం ప్రాస్పెక్టస్‌తో సహా రు. 20 లను రొక్కంగా చెల్లించడం ద్వారాగాని లేదా పై ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్ పేర్న స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా, విద్యానగర్, వాకాడు బ్రాంచిపై డిమాండ్‌డ్రాఫ్టుమగాని లేక విద్యానగర్ పోస్టు ఆఫీసులో మార్చుకొనులకు వీలుగా ఎన్.బి.కె.ఆర్. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, విద్యానగర్ పేర్న డ్రా చేయబడిన ఇండియన్ పోస్టల్ ఆర్డరుగాని స్వంత అడ్రసు వ్రాసి, రు. 1.30పై.గల పోస్టేజిస్టాంపులు జతపర్చి పంపి, పై ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాల్ వారినుంచి పొందవచ్చును.

ఆంధ్రప్రదేశ్ బోర్డు ఆఫ్ ఇంటర్మీడియెట్ ఎడ్యుకేషన్‌చే నిర్వహింపబడిన 2సం.ల ఇంటర్మీడియెట్ పరీక్షను మాథమాటిక్స్,ఫిజిక్స్, కెమిస్ట్రీలను అప్షనల్ సబ్జక్టులుగా ఉత్తీర్ణులైనవారు చివరి దీనిలో సమానముగా గుర్తింపబడినపరీక్షను ఉత్తీర్ణులైన వారు దరఖాస్తు చేయుటకు అర్హులు.

పూర్తిచేసిన దరఖాస్తులు స్వీకరించుటకు ఆఖరుతేది 14జులై, 1982. అభ్యర్థులు 1.6.1982నుండి తమ దరఖాస్తులను రిజిష్టరు చేసుకొనవచ్చును.

ఈ సంస్థ శ్రీ వెంకటేశ్వర యూనివర్శిటీ, తిరుపతికి అనుబంధం కావించబడినది. హాస్టలు వసతులు కాంపస్‌లో లభించును

విద్యానగర్,
తేది: 27—4—1982. ప్రిన్సిపాల్.

UPSC Advt. No. 24

APPLICATIONS ARE INVITED FOR THE FOLLOWING POSTS:

MINISTRY OF AGRICULTURE
1. Two Sr Tech Offcrs (Engg), N.S.I., Kanpur. *(1 post resvd for SC failing unresvd & other post resvd for SC failing for ST).*
Pay : Rs 1100-1600. Age : Not exceeding 45 yrs. EQ : (i) Deg in Mech or Elect Engg or eqv. (ii) 5 yrs pract exp of Mech or Elect Engg work, in a respons capacity, involving designing, erecting & operating up-to-date sugar manufacturing plant.
2. One Sr Res Offcr (Jr Cl I), F.R.I. & C., Dehra Dun.
Pay : Rs. 700-1300 Age : Not exceeding 35 yrs. EQ : (i) 2nd Cl M.Sc. Deg in Applied Physics or Maths or eqv. (ii) About 3 yrs res exp in the field of testing of materials as evidenced by published work.

MINISTRY OF DEFENCE
3 Three Scientist 'B' (Bio-Chemistry), Def Res & Dev Orgn, D.G.R. & D.O. *(1 post resvd for SC failing unresvd).*
Pay : Rs. 700-1300. Age : Not exceeding 26 yrs. Relaxable for D.R. & D.O Employees Only. EQ : 2nd Cl Master's Deg in Bio-Chemistry or eqv
4. Four Sr Scientific Offcrs, Gr II (Chemistry), D'te General of Inspection. *(1 post each resvd for SC & ST).*
Pay : Rs 700-1300 Age : Not exceeding 30 yrs EQ : (i) 2nd Cl Master's Deg in Chemistry/Chemical Tech/Pharmacy or eqv. (ii) 2 yrs pract exp in production, dev or quality assurance in the field of Petroleum Products/Drugs/Paints & Varnishes/Inorganic or Organic Chemicals.
5. One Scientist 'B' (Pharmacology), Res & Dev Orgn.
Pay : Rs 700-1300 Age : Not exceeding 26 yrs Relaxable for D R. & D O Employees Only EQ : 2nd Cl Master's Deg in Pharmacology or eqv.
6. One Scientist 'B' (Pharmaceutical Chemistry), Def Res & Dev Orgn, D'te General of R. & D. Orgn.
Pay : Rs 700-1300. Age : 26 yrs. Relaxable for D R. & D O. Employees Only. EQ : 2nd Cl Master's Deg in Pharmaceutical Chemistry or eqv.

MINISTRY OF HEALTH & F.W.
7. One Lecturer in Pathology, Lady Hardinge Medical College and Smt. S.K. Hospital, New Delhi *(Resvd for SC failing unresvd)*
Pay : Rs. 1100-1800 + NPA on the following rates:— 1 to 3 stages — Rs 300, 4 to 6 stages — Rs 350, 7 to 9

స్వర్ణకారులపై పోలీసుల అత్యాచారం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 11:

రాష్ట్రంలో స్వర్ణకారులపై అనేక చోట్ల పోలీసులు జరుపుతున్న అత్యాచారాలను ఖండించి దర్యాప్తు జరిపేందుకు ఒక న్యాయ విచారణ సంఘాన్ని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం ప్రభుత్వానికి డిమాండ్ చేసింది.

పోలీసులు వారికి కాతాదారులైన దొంగలను విచారించి అమాయకులైన స్వర్ణకారులను దొంగబంగారం కొన్నారనే నెపంతో వాటిని స్వాధీనం చేసి, చిత్రహింసలుపెట్టి పెద్ద మొత్తంలో బంగారాన్ని వసూలు చేస్తున్నారని, ఈ చిత్రహింసలు భరించలేక కొందరు స్వర్ణకారులు ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలుకూడా ఉన్నాయని సంఘం అధ్యక్షులు శ్రీ డి. ఎ. ప్రకాశరావు శుక్రవారం ఇక్కడ పత్రికలవారికి చెప్పారు.

స్వర్ణకారులు దొంగబంగారం కొన్నారనే నెపంతో పోలీసువారే నేర విచారణ కాకుండా అడాయకులను శిక్షించడం చట్ట విరుద్ధమని అయన సూచించారు.

పోలీసుల ఈ రకమైన అత్యాచారాల వల్ల స్వర్ణకారులలో నిరాశ నిస్పృహలు దానవంగా వ్యాపిస్తున్నాయనీ, వీటిని అరికట్టేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోకపోతే ఆందోళనకు దారి తీయగలదని శ్రీ ప్రకాశరావు హెచ్చరించారు.

రాష్ట్రంలో సుమారు 4 లక్షలమంది స్వర్ణకారులు కుటుంబాలు ఉన్నాయనీ, బంగారం ధర ఆకాశాన్ని అంటడంతో వారిలో 90 శాతం మంది తమ వృత్తిని కోల్పోయి ఆకలి మంటలకు ఆహుతి అవుతున్నారని అయన చెప్పారు. వీరి సమస్యలను ప్రభుత్వానికి తెలిపేందుకు కానున్న మండలిలో వారికి ప్రాతినిధ్యం కల్పించాలని అయన కోరారు.

స్వర్ణకారులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చి గృహాలు నిర్మించుకొనేందుకు ఒక్కొక్కరికి రు 3 వేలు చొప్పున 3 వేల ఆర్థిక సహాయం చేయాలని అయన కోరారు.

ఎమర్జెన్సీలతో కూడిన వినతి పత్రాన్ని మొన్న ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రాంకు ఈ సంఘ ప్రతినిధులు సమర్పించారు.

స్వర్ణకారుల దేవస్థాన స్వర్ణ శిల్పిగా నియమించాలనీ, దేవస్థానంలోని బంగారం, వెండి పేలం వేయబడలో స్వర్ణకారులకు మాత్రమే పాటపాడుటకు అవకాశం కల్పించాలని సంఘం కోరింది.

స్వర్ణాభరణ వృత్తి పరిరక్షించేందుకు స్వర్ణకారులచే సహకార సంఘాలు నెలకొల్పి, ప్రభుత్వమే ముడి బంగారం సంఘాలకు సప్లై చేసే, అభరణాలు తయారుచేయించి, విదేశాలకు ఎగుమతి చేయడం, దేశంలో ముఖ్య పట్టణాలలో విక్రయించేందుకు ఏర్పాటు చేయాలని కోరింది.

స్వర్ణకారులకు ప్రత్యేక సహకార బ్యాంకు సదుపాయం నెలకొల్పాలని, కుల, మత, వర్ణ, వ్యక్తి లేకుండా స్వర్ణకార వృత్తిని ఆధారపడినవారికి పెన్షన్ ఇచ్చిన తరగతుల జాబితాలో చేర్చాలని సంఘం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

ఒరిస్సా వరద ప్రాంతాలలో శ్రీమతి గాంధి పర్యటన

భువనేశ్వర్, జూన్ 11:

ఒరిస్సా కోస్తా జిల్లాలో తుఫాను తాకిడికి గురైన ప్రాంతాలలో పర్యటించడానికి ప్రధాని శ్రీమతి గాంధీ ఇక్కడకు వచ్చిన వెంటనే రాష్ట్ర గవర్నరు శ్రీ సి. ఎం. హనీఫ్, ముఖ్యమంత్రి శ్రీ జె. బి. పట్నాయక్ తదితరులు ఆమెకు ఘనంగా స్వాగతమిచ్చారు.

ఆమె ప్రత్యేక ఐ. ఏ. ఎఫ్ విమానంలో ఇక్కడికి వచ్చారు. ఆ వెంటనే ఆమె తుఫాను బాధిత ప్రాంతాలను చూడటానికి హెలికాప్టరులో వెళ్ళారు. విమానంనుండి ఆమె ఆ ప్రాంతాలను చూసి ఎంతో సంతాపం వ్యక్తం చేసినదీ తెలుసుకుంటూ.

ముఖ్యమంత్రి ఆమెవెంట వెళ్ళారు. తర్వాత రాష్ట్ర రాజధానికి తిరిగివచ్చారు.

కేంద్ర ఉపరక్షణమంత్రి శ్రీ కె. పి. సింగ్ దేవ్, పార్లమెంటు సభ్యులు శ్రీయుతులు లక్ష్మీ మాలిక్ ల. రాంచంద్రరెడ్ గారు వెంట ఉన్నారు.

ప్రధాని పరదీప్‌నుండి చాందీబలి వరకుబాగా తుఫాను దెబ్బతిన్న ప్రాంతాలను విమానంలో నుండి సర్వేచేశారు.

తర్వాత ఆమె పరదీప్ రేవులో తుఫాను దెబ్బతిన్న ప్రాంతాలకు వెళ్ళి తుఫాను వల్ల రేవుకు, పట్టణానికి ఎంత నష్టం జరిగిందో చూశారు.

తుఫాను కాకినాడ గారెన్ ప్రాంతాలలో సంభవించిన నష్టం తీవ్రమైనదని వారు చెప్పారు. ఆమె పరదీప్ రేవుపట్టణంలో గడపటానికి ఇష్టపడ్డారు. తర్వాత రాష్ట్ర రాజధానికి తిరిగివచ్చారు.

ఎం.సి.హెచ్.లో కుంభకోణం

హైదరాబాదు, జూన్ 11:

ఖుద్దీగూడెం, హరిజన ఐ.సీ.లో ఈ నెల 4 వ తేదీన హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు వచ్చి రెట్టిసీలను అక్కడి వారికి ముందుగా తెలియజేయకుండానే కూలగొట్టడంపట్ల శ్రీ. జె. ఏ. పటణ ప్రధాన కార్యదర్శి శ్రీ అద్దం బాలరెడ్డి తీవ్ర ఖండన వ్యక్తం చేశారు.

ఆ ప్రాంతంలోని 200 హరిజన కుటుంబాలు ఈ మరుగుదొడ్లను ఉపయోగిస్తున్నారనీ, వీటిని కూలదోయడంలో తాడు దిక్కుతోచకుండా ఉన్నారని, అయిన తెలిపారు.

హరిజనులకు ఉపయోగపడుతున్న మరుగుదొడ్లను కూలదోయడంలో నుతోద్దేశ్యం ఆ ప్రాంతాన్ని ఒక ప్రైవేటు వ్యక్తికి పాఠశాల పెట్టుకోవడానికి అమ్ముకోవడమేనని ఆయన ఆరోపించారు.

(శ్రీ) బ్రిజ్‌రాజ్ ప్రసాద్ అనే ప్రభుత్వోద్యోగి ప్రైవేటు పాఠశాల నడుపుకోవడానికి ఈ జాగా అమ్మనున్నారని శ్రీ రెడ్డి తెలిపారు.

గతంలో బసంత్ టాకీస్ సమీపంలో శ్రీ ప్రసాద్ ఎం. సి. హెచ్. నుండి జాగా కొని నెహ్రూ మెమొరియల్ ఉన్నత ప్రాథమిక పాఠశాలను ప్రారంభించి అటుతర్వాత పాఠశాలను మూసివేశారనీ, ఆ స్థానంలో నివాస భవనం నిర్మించుకున్నారనీ ఆయన తెలిపి నట్లు అమ్మడాన్ని ఆపుచేయించాలని అయిన డిమాండ్ చేశారు.

ప్రభుత్వోద్యోగంలో ఉండి అక్రమానికి తలపడడం ప్రజలను మోసగిస్తున్న (శ్రీ) బ్రిజ్‌ప్రసాద్‌పై తగిన చర్యలు గైకొనాలనికూడా ఆయన కోరారు.

(హి. స.)

రాష్ట్రంలో నీటి ఎద్దడిపై 18 న ఢిల్లీలో ఉన్నతస్థాయి చర్చ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, జూన్ 11:

ఆంధ్రప్రదేశ్‌లో నీటి ఎద్దడి ఏర్పడిన గ్రామాలలో రక్షితనీటి సరఫరా ఏర్పాట్లుగురించి చర్చించడానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రతినిధుల సమావేశం ఈ నెల 18న జరుగుతుంది.

కేంద్రపట్టణ-గృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ వీర్మనారాయణ సింగ్, సహాయ ఉపమంత్రులు, అధికారులు ఈ సమావేశంలో పాల్గొంటారు. గ్రామీణ నీటి సప్లయి శాఖ మంత్రి శ్రీ పి. గోవర్ధనరెడ్డి, కార్మికశాఖ మంత్రి శ్రీ ఎం. బాగారెడ్డి ప్రధాన మంత్రిని కలుసుకుని రాష్ట్రానికి సాధ్యమైనంత అదనంగా రు 20 కోట్లు కేటాయించాలని, మంచినీటి సప్లయికి ఈ సొమ్ముఖర్చుకాగలదని సూచించారు.

శ్రీ గోవర్ధనరెడ్డి నమర్పించిన సమాచారంలో ప్రస్తుతం మరో 8 వేల గ్రామాలకు నీటిఎద్దడి ఏర్పడినట్లు తేలిందని తెలిపారు. దాదాపు ప్రాంతాలలో వరుసగా రెండుసార్లు దుర్భిక్షం ఏర్పడి నందున భూగర్భజలం మరి అడుక్కి పోయిందని పేర్కొన్నారు. ఈ గ్రామాల నీటిఅవసరాలు తీరాలంటే రు. 150 కోట్లు కావాలని వివరించారు.

ఇరిగేషన్ ప్రాజెక్టుల నుంచి నీటి ఎద్దడి గల గ్రామాలకు తరలింపుగా నీటి సరఫరా జరిపించగలమని రాష్ట్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని హరిజన గిరిజన వర్గాలకు ఉచితంగా ఇండ్ల కాలనీలు కూడా ప్రభుత్వం నిర్మిస్తోందని తెలిపారు. నీటి సరఫరాకై ప్రభుత్వం ప్రణాళిక వెలువరచ రు. 5 కోట్లు మంజూరు చేసిందని మహజరులో పేర్కొన్నారు.

అన్నా సాగరం సర్పంచ్‌పై తీవ్రవాదుల హత్యాప్రయత్నం

వరంగల్లు, జూన్ 11:

అన్నాసాగరం గ్రామ సర్పంచ్ శ్రీ పి. జనార్దన్‌రెడ్డిపై ఒక తీవ్రవాదులబృందం మారణాయుధాలతో దాడి జరిపింది. అయితే హెడ్ కానిస్టేబుల్ శ్రీ పి. రత్నం అప్రమత్తంగా వ్యవహరించిన శ్రీ రెడ్డి ప్రాణాలను రక్షించారనీ వరంగల్ అదనపు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎం. భాస్కరయ్య వెల్లడించారు.

సర్పంచ్ శ్రీ రెడ్డి గన్‌మన్‌గా వ్యవహరిస్తున్న శ్రీ రత్నంతో కలిసి అన్నాసాగరం నుండి స్కూటరులో హనుమకొండకు వస్తుండగా ఈ దాడి జరిగింది. దాడి చేసిన తీవ్రవాదుల బృందంలో దాదాపు 15 మంది ఉన్నారు. నాన్న మోహన్ బృందం నాయకుడు, ఈ బృందంలో కొందరు రాడికల్ యూత్‌లీగ్‌కు చెందిన వారుగా గుర్తించబడ్డారు. స్కూటర్ పై వెళ్తున్న శ్రీ రెడ్డి, శ్రీ రత్నం ఒక పొలం చేరుకగానే దాపులో దాగివున్న తీవ్రవాదులు ఓక్కుమ్మడిగా నాటు బాంబులు విసిరించారు. అందులో కొన్ని పేలాయి. పరిస్థితి విషమించిందని గమనించిన శ్రీ రెడ్డి శ్రీ రత్నం స్కూటర్ అక్కడే వదిలి గ్రామంవైపు పరుగుతీశారు వారిద్దరి వద్దకూడా లైసెన్స్ గల ఒక పిస్టలు, ఒక రివాల్వర్ వున్నాయి.

శ్రీ రెడ్డి శ్రీ రత్నం గ్రామంవైపు పరుగు తీయటం గమనించిన తీవ్రవాదులు వారివెంట పడ్డారు. ఇది గమనించిన హెడ్ కానిస్టేబుల్ రత్నం వారిపై కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో తీవ్రవాదుల్లో ఒకరు గాయపడ్డారు. అంతటితో తీవ్రవాదులు గాయపడిన వాడిని బుజాలపై వేసుకొని జగరిగుటపాదలలోకి తరోగమించారు.

పోలీసులు కేసురిజిస్టర్ చేసి దర్యాప్తు ప్రారంభించారని శ్రీ భాస్కరయ్య వెల్లడించారు.

అప్రమత్తంగా వ్యవహరించి సర్పంచ్ ప్రాణాలు కాపాడిన హెడ్ కానిస్టేబుల్ శ్రీ రత్నంను డి. ఐ. జి. శ్రీ పి. జగిమోహన్ అభినందించారు.

ఇది ఇలా వుండగా వరంగల్‌కు 15 కిలో మీటర్ దూరంలోని కిడాసికొండలో ఒక 30 ఏళ్ళ యువకుడిపై కొందరుగుర్తుతెలియని వ్యక్తులు అతి దాడిచేశారు. గాయపడిన అతన్ని ఆసుపత్రికి తీసుకు వెళ్ళగా అక్కడ మరణించాడు. గ్రామక్షేత్రం ఈ దాడికి కారణమని చెపుతున్నారు.

కౌన్సిల్‌లోని నాలుగు రాయలసీమ స్థానాలకూ 26 మంది పోటీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జూన్ 11:

రాయలసీమ గ్రాడ్యుయేట్స్, టీచర్స్ నియోజక వర్గాల నుండి లోకసభ మండలిలోని నాలుగు స్థానాలకు జరిగే ఎన్నికలకు 27 మంది అభ్యర్థులు నామినేషను దాఖలు చేశారు. అయితే ఒక అభ్యర్థి నామినేషన్‌ను తిరస్కరించడంతో 26 మంది నామినేషన్లు ఉన్నాయి.

రాయలసీమ గ్రాడ్యుయేట్స్ తూర్పు నియోజక వర్గానికై శ్రీయుతులు పై. ఏ. రంగారెడ్డి, జి. రామమూర్తి, డి. సుబ్రహ్మణ్యం, ఎం. పుడుపోర్తి రెడ్డి, యు. వెంకటేశ్వర్లు, ఎ. సుందరరామయ్య, కె. సి. నాయుడు, వి. మల్లి ఖార్జునం అభ్యర్థి పత్రాలు దాఖలు చేశారు.

గ్రాడ్యుయేట్ పశ్చిమ నియోజకవర్గానికి డాక్టర్ ఎం. వేణుగోపాలరెడ్డి, శ్రీయుతులు బి. రామకృష్ణ, వి. వెంకట్రామయ్య, డి. సూర్యప్రకాశరెడ్డి, ఎ. నాగేశ్వరరావు నామినేషన్లు దాఖలు చేశారు.

టీచర్స్ ఉపాధ్యాయ నియోజకవర్గానికి శ్రీయుతులు కె. వెంకటరమణారెడ్డి, రాజా సత్యనారాయణ, కె. దశరథ రామయ్య, డాక్టర్ పై. రామస్వామిరెడ్డి, ఎస్. వేణుగోపాలరెడ్డి, పి. జయప్రసాదరావు, ఇ. లక్ష్మణరావు, డి. రామిరెడ్డి, ఎ. వెంకటరామిరెడ్డి నామినేషన్లు వేశారు.

వల్చిమ ఉపాధ్యాయ నియోజకవర్గానికి శ్రీయుతులు వి. భుజంగరావు, జి. వీరారెడ్డి, పి. జయరాజాచారి, సలాం ఖాన్, ఆర్. వెంకట్రాములు నామినేషన్‌లు వేశారు. శ్రీ జి. వీరారెడ్డి నామినేషన్‌ను అధికారి తిరస్కరించారు.

నామినేషన్ల ఉపసంహరణకు ఆఖరు తేది జూన్ 14. ఎన్నిక జూలై 4 వ తేదీన జరుగుతుంది.

డిస్కోక్లబ్‌లో బాంబు: ఇద్దరి మృతి

కాన్సాస్‌సిటీ (మిస్సౌరీ) జూన్ 11:

ఇక్కడి ఒక డిస్కోక్లబ్‌లో బాంబు ప్రేలి ఇద్దరు మరణించినట్లు పోలీసులు తెల్పారు.

విరు క్లబ్ యజమానిపై జరిపిన ఒక ముఠా సభ్యులై ఉండవచ్చునని పోలీసులు తెల్పారు.

క్లబ్ యజమానికి బుద్ధి చెప్పడానికి అతడిని హెచ్చరించడానికి నిరు బాంబు పెడుతూ ఉండగా అది ప్రేలి ఉంటుందని పోలీసులు చెప్పారు.

ప్రేలుడు ఫలితంగా భవనం మొదటి అంతస్తులోని కిటికీలు, తలుపులు మరియు ఫర్నిచర్ మున్నగునవన్నీ తాకిపోయాయి.

ఇస్రాయిల్ జనరల్ హత్య

(1 వ పేజీ తరువాయి)

గుర్తుండిగా ఇస్రాయిలీ జనరల్ యహూతాయిల్ ఆడమ్‌ను పాలస్తీనా కమాండోలు చంపారు.

జనరల్ ఆడమ్ కొంతకాలంక్రితం సేనాపతిగా పనిచేశారు. ప్రాంతీయ కమాండో కేంద్రానికి వెడుతుండగా దారిలో పాలస్తీనా కమాండోలతో జరిగిన పోరాటంలో ఆయన మరణించారు.

ఇస్రాయిలీల గూఢచారి వ్యవస్థ ప్రధానాధికారిగా జనరల్ ఆడమ్ పేరు అనేకసార్లు వినిపించింది.

జనరల్ ఆడమ్‌కాక మరణించిన వారిలో కలనల్ హెమ్ పెలా, మరో 22 మంది ఇస్రాయిలీలు విస్ఫోట పోరాటంలో మరణించారు. ఒకసెనికుడు కనిపించడంలేదు. 116 మంది గాయపడ్డారు.

గాయపడినవారిలో 65 మందికి స్వల్పంగా గాయాలు తగిలాయి. ముప్పయి ముగ్గురు ఒక మోస్తరుగా గాయపడ్డారు. 18 మంది తీవ్రంగా గాయపడ్డారు. గత ఆదివారం యుద్ధం ఆరంభం అయ్యాక ఇస్రాయిలీలు ఇంత మంది మరణించడం విన్నానే.

సీరియన్ సైనికులను లెబనాన్‌కు చెందిన బెక్కాలోయ నుంచి ప్రతుకు మీద తీసి ఉంచే కారికి బుది చెప్పి పారిపొమ్మని రేడియోద్వారా ఇస్రాయిలు సెన్యం హెచ్చరించింది.

ఆలోయలోని సిరియన్ మిసైల్ బాటరీలపై దాడి ప్రారంభించిన 24 గంటలలోగా ఆరక్షిణశతలో చేసిన ఈ హెచ్చరికను బి.బి.సి. రిలే చేసింది. సిరియా సైనికులను త్వరలోనే చుట్టుముట్టేస్తాం అనికూడా ఇస్రాయిల్ హెచ్చరించింది. ముట్టడి తీవ్రం కాకముందే పారిపోయి ప్రాణాలు దక్కించుకోమని వారికి సలహా ఇచ్చింది.

36 వేల సిరియన్ సేనలు లెబనాన్‌లో ఉన్నాయి. గతవారం రోజులుగా లెబనాన్‌పై జరుగుతున్న దాడులలో ఇంతవరకు 59 సిరియన్ యుద్ధ విమానాలను ఇస్రాయిలీ కూల్చివేసింది. అయితే సిరియన్ సైనికులు దాడికి దిగితే తప్ప ముందుగా కానైనారిపై దాడి జరపమని ఇస్రాయిల్ స్పష్టం చేసింది.

అయితే లెబనాన్‌లోని సిరియన్ దళాలను పోరాటానికి దిగమని సిరియా అధ్యక్షుడు హఫేజ్ అల్ అసద్ ఆదేశించారు. ఇస్రాయిల్‌తో తలపడటం వినా వేరేమార్గంలేదన్నారు. విజయమో, వీరస్వర్గమో తప్ప మరి గత్యంతరం లేదన్నారు. సిరియన్ సేనలపై ఇస్రాయిలీ దాడులు తీవ్రమైనాయని డమాస్కస్‌లో సిరియన్ సైనిక ప్రతినిధి ఒకరు చెప్పారు. సన్న సిరియా, ఇస్రాయిలీ విమానాలు పెద్ద ఎత్తున పోరాటాలు జరిపాయని చెప్పారు. ఈ పోరాటాలలో ఇస్రాయిలీలు బాగా నష్టపోయారని తెలియచేశారు.

యుద్ధం మరిమించి లెబనాన్ నుంచి తక్షణమే సేనలను ఉపసంహరించుకోవాలి ఇస్రాయిలీను అమెరికా అధ్యక్షుడు రీగన్ కోరారు. వశ్చిమాసియా పరిస్థితిపై ఆయన సవుదీ అరేబియా, రియాధ్‌లో సంప్రదించారు.

టీరూట్‌లోని భారతీయులంతా క్షేమంగా ఉన్నారని విదేశ వ్యవహారాల శాఖ ప్రతినిధి ఒకరు నిన్న ఢిల్లీలో తెలియచేశారు. బీరూట్‌లోని భారత రాయబారి కార్యాలయంనుంచి ఎప్పటికప్పుడు పరిస్థితి తెలుసుకుంటున్నామని అక్కడి భారతీయుల క్షేమ, క్షేమాలకు చేయాల్సిందంతా చేస్తున్నామని ఆయన అన్నారు.

భారత రాయబారి కార్యాలయంలో 11 భారతీయ కుటుంబాలున్నాయి

బీరూట్ నగరంలో 6 250 మంది భారతీయులు ఉన్నారు.

అంతూలేపై దండావతే వివర్శ

న్యూఢిల్లీ, జూన్ 11:

సిమెంట్ కుంభకోణం కేసులో శ్రీ అంతూలే హైకోర్టుకు అప్పీలు చేసిన లాయిరియంలో అపీలీకి పాల్పడ్డాడు నిజమేనని కోర్టువారిముందు కోరినందా దండుకున్నారని జనతా నాయకుడు శ్రీ మధు దండావతే అన్నారు.

శ్రీ అంతూలే ఇప్పటికైనా తమ తప్పు గుర్తించడం మంచిదని ఆయన అన్నారు.

చేసుకున్న దొకటి. చెప్పేదొకటి

బ్యూరోక్రాట్ సమితి జూన్ 11:

పాకిస్తాన్ అణ్వస్త్రాలను తయారు చేయుట, ఇతర విధాలుగా సంపాదించడం అని సరాయ ధీకరణపై ఏర్పాటైన సమితి ప్రత్యేకసంస్థ సమావేశాలు పాకిస్థాన్ విదేశాంగ మంత్రి సాహబ్ జాదాయాకుబ్‌ఖాన్ తెలియచేశారు. పోరుగు దేశాలతో కలిసి అణ్వస్త్ర రహస్యాన్ని వ్యాప్తి విరోధానికి కృషి చేయడానికి సిద్ధంగా ఉందని అన్నారు. అణ్వస్త్రాల వ్యాప్తి విరోధానికి పాకిస్థాన్ కట్టుబడి ఉంటుందని ఆయన చెప్పారు.

దక్షిణాసియాను అణ్వస్త్రరహిత మండలంగా ఉంచడానికి, అలాంటి మండలాన్ని ఏర్పాటు చేయడానికి పాకిస్థాన్ అనేక సూచనలు చేసిందని అయన అన్నారు. అణ్వస్త్రాల్ని నిరోధించడానికి దక్షిణాసియాలో తన పొరుగు దేశాలతో చేరి ఇతర మార్గాలు కనుగొనడానికి కృషి చేయడానికి సిద్ధంగా ఉందన్నారు.

గతజూన్‌లో ఇరాక్ అణుశాయాగారంపై ఇస్రాయిలీ జరిపిన దాడిని ఖండించి నిరోధ, వర్తమాన దేశాలకు ఇదొక కొత్త ప్రమాదాన్ని తెచ్చి పెడుతుందని యాకుబ్‌ఖాన్ అన్నాడు.

అణ్వస్త్రీకరణం వలేనే అణుశక్తి ముప్పును నాటిపెదాడులను కూడా అంతర్జాతీయ ఒప్పందం ద్వారా నిషేధించాలని ఆయన సూచించారు.

పరమాణుదేశాలు శాంతియుత ప్రయోజనాలకు అణుపరిశోధన సాగించకుండా నిరోధించడమే ఇస్రాయిలీదాడి ఆంతర్యార్థంగా తోస్తోందని ఆయన అన్నారు. ఇలాంటి ఒత్తిడి విధానంవల్ల అశించిన ఫలితం లభించకపోవడమే గాక, అసలు లక్ష్యమే దెబ్బతిని పోగలదని యాకుబ్‌ఖాన్ హెచ్చరించారు.

వ్యాపారి హత్య: 115 వేలు దోపిడీ

విజయవాడ, జూన్ 11:

విస్సన్న పేటలో సాయంత్రం బందిపోటు ఒక వ్యాపారిని హత్యచేసి అతని దగ్గరనుంచి రు. 1.15 (100 దోచుకు పోయారు. ఇక్కడి పోలీసులకు ఆలస్యంగా సమాచారం అందింది.

గంధాల సుబ్బారావు ఆ మిలుయజమాని, బుధవారం రాత్రి 2.30 గంటలకు భార్య. ఆయన మిలులో నిద్రపోతూ ఉండగా బందిపోటు ప్రవేశించి ఆయనను హత్య చేశారు. భార్య కాళ్ళు, చేతులూకట్టేసి ఇనపపెట్టెతాళం చెవి తీసుకుని పెట్టె తెరిచి అందులోఉన్న బంగారం, డబ్బు, నగదు అంతా దోచుకు పోయారు.

ఆర్తనాదాలు వర్తం జోరుగా కురిసినందున పోలీసు కుక్కలను తీసుకు వెళ్లినా అవి వాసనపట్టి బందిపోట్ల ఆచూకీ తెలుపలేక పోయాయి. పోలీసు దర్యాప్తు కొనసాగుతోంది.

ఇన్సాట్ ద్వారా వార్తా ప్రసారాలు ప్రారంభం

న్యూఢిల్లీ, జూన్ 11

వివిధ కేంద్రాలకు ప్రోగ్రాం సంకేతాలను పంపే ప్రసారం నిమిత్తం సమకూర్చడానికి 'ఇన్సాట్-1 ఎ' ను ఆకాశవాణి ఉపయోగించుకుంటున్నది. ఈ ఉపగ్రహ సాధనం ద్వారా హైదరాబాదు, అహమ్మదాబాదు కేంద్రాలు వార్తలను 'రిలే' చేయడం ప్రారంభించాయి. ఈ బులెటిన్ల ప్రమాణం షార్ట్‌వేవ్ బులెటిన్ల ప్రమాణం కంటే మెరుగైనదేనని భావించబడుతున్నది.

ఇక కొద్ది వారాలలో సుమారు రు 6 కోట్ల వ్యయంతో కేంద్రాలు ఈ సౌకర్యం పొందడానికి తగుహంగులను సమకూర్చుకుంటాయి.

అంతరిక్ష విభాగం తంతి తపాలా శాఖవారి సహకారంతో ఆకాశవాణి ఉత్పాదితరితమయిన కార్యక్రమాన్ని రూపొందించింది. దేశమంతటా వివిధ కేంద్రాలను 'ఇన్సాట్' ద్వారా కలపాలని భావించింది.

ఢిల్లీ నుంచి ప్రసారమవుతున్న వార్తలు ఇప్పుడు స్పష్టంగా వున్నవని విజయవాడ నుంచి సమాచారం అందింది. ఉదయం, సాయంత్రం చెరి రెండు గంటలపాటు ఉపగ్రహ సౌకర్యంతో ఢిల్లీ కేంద్రం ప్రసారాలు చేసున్నది. సంగీత కార్యక్రమాలు కూడా ప్రసారమవుతున్నాయి. విజయవాడ నుంచి బిళాషాఖం కేంద్రానికి కూడా సంపబడుతున్నాయి.

ఇప్పటి ఏర్పాటు పంక్తిపరికరంగా పనిచేస్తే ఈ ఏడాది ఆఖరున "రిసీవ్ వాన్లీ" ఇన్సాట్ విజయవాడకు కూడా ఇవ్వబడుతోందని తెలిపింది. 1984 ఆరంభం అన్ని కేంద్రాలకు ఇటువంటి పెర్సనల్ సమకూర్చాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నది. దక్షిణాదిన హైదరాబాదు తొలి టెర్మినల్.

అమెరికా బడ్జెట్ ఆమోదం

వాషింగన్, జూన్ 11:

ప్రజాప్రతినిధుల సభ 89.3 బిలియన్ డాలర్లతోటుగల 1983 ఫెడరల్ బడ్జెట్‌ను ఆమోదించింది రిపబ్లికన్లు తయారుచేసిన ఈ బడ్జెట్‌ను 219-206 వోట్లతేడాతో తుది ఆమోదం లభించింది ఒక సెనేట్‌కు సంపబడింది సెనేట్ ఇదివరలో వచ్చేవిధంగానే 116 బిలియన్ డాలర్ల లోటుకు సంబంధించిన సవరణాన్ని ఆమోదించింది ఈ రెండుతీర్మాలు ఒక కమిటీలో సమన్వయ పరచబడవలసి వున్నది.

జనరల్ బి. కె. రావు

న్యూఢిల్లీ, జూన్ 11:

నౌకా, రక్షణాశాఖలో నౌకాదళభాగం డైరెక్టర్ జనరల్‌గా శ్రీ బి. కె. రావును నియమించారు.

ఆయన ఇప్పుడు వీటిపాదుదలశాఖ అదనపు కార్యదర్శిగా పనిచేస్తున్నారు. త్వరలోనే ఆయన కొత్త పదవీ బాధ్యతలు స్వీకరిస్తారు. శ్రీ రావు విశాఖ పోర్టుట్రస్టు అధ్యక్షుడుగా ఇదివరలో పనిచేశారు.

బాంకు డిపాజిట్ కలక్టర్ల నిరుద్యోగస్థితి: సమగ్రవిమర్శ

హైదరాబాద్ జూన్ 11:

బ్యాంకులకు రు 600 కోట్ల డిపాజిట్లు సేకరించి 50 వేలమంది బ్యాంకు డిపాజిట్లు కలెక్టరను నిరుద్యోగులుగా జేయడం విచారకరమని ప్రభుత్వం ఉద్యోగులపై కక్ష సాధింపు చర్య ప్రారంభించిందనీ అత్యవసర సర్వీసులలో సమ్మెను నిషేధించడం జాతీయ భద్రతా చట్టం వంటివి ఇందుకు నిదర్శనాలని నిరాశ పరిచిన సభ్యుడు రెండవ అఖిల భారతబ్యాంకు డిపాజిట్ కలెక్టర్ల సమాఖ్య సమావేశం ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ కె. ఎల్. మహేంద్ర అన్నారు.

రెండు రోజులపాటు జరిగిన ఈ సమావేశం నిన్న క్రితం ప్రారంభం అయింది. డిపాజిట్ కలెక్టర్ల పరిస్థితి లా దాయకింగా లేదనటం సబబుకాదని ఆయన అన్నారు. అఖిల భారతబ్యాంకు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీ ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలో వి 56 బాంకులలోను రు. 40 వేల కోటు డిపాజిట్ రూపంలో ఉన్నాయనీ డిపాజిట్ సేకరణలో భాగంగా బాలభద్రుల నాలుకు రానివసరం లేకుండా తారి వద్దకు స్వయంగా వెళ్ళి తెచ్చే చిన్న మొత్తాల పొదుపు పథకాన్ని రద్దుచేయ తలపెట్టడం అన్యాయమని, ఒకవైపు ఉద్యోగాలు కల్పిస్తామని వినాదాలు ఇస్తూ, మరోవైపు డిపాజిట్ కలెక్టర్లుగా పని చేస్తున్న 50 వేలమందిని నిరుద్యోగులుగా చేయబూనడం భావ్యం కాదని ఈ చర్యను నిహంచబోమని అన్నారు.

డిపాజిట్ కలెక్టర్లకు బ్యాంకులో ఉద్యోగావకాశాలనికై అఖిల భారత బ్యాంకు ఉద్యోగుల సంఘం పూర్తిగా కృషి చేస్తుందనీ వారిని తొలగిస్తే బాంకులనే బహిష్కరించగలమని శ్రీ ప్రభాకర్ హెచ్చరించారు.

అఖిల భారత బాంకు డిపాజిటర్ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ రాజ బహదూర్ గౌడ్ ప్రసంగిస్తూ ఇంతవరకు శాంతియుతంగా కృషి చేస్తూ వున్నామని ఏ మాత్రం ఫలితం లేకున్నా ఇక మిగిలింది పోరాటమేనని అన్నారు.

రాష్ట్ర బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య నాయకుడు శ్రీ నరేంద్ర అఖిలభారత బాంకు ఉద్యోగులసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ విశ్వేశ్వరానందరావు, కెనరాబాంకు ఆఫీసర సంఘం అధ్యక్షుడు శ్రీవేతిరావు సిండికేట్ బ్యాంకు ఉద్యోగులసంఘం కార్యదర్శి శ్రీ బి. హనుమంతరావు, ప్రభృతులు ప్రసంగించారు.

సారా త్రాగిన వెంటనే వెత్తురు కక్కుకుని రైల్వే ఉద్యోగి మృతి

హనుమకొండ, జూన్ 11:

కాజీపేటలో ఒక సారా దుకాణంలో సారా త్రాగిన రైల్వే ఉద్యోగి ఒకడు శుక్రవారం ఉదయం మరణించాడు. ఇతని పేరు ఎం. రామగోపాల్, వయస్సు 40, ఇతను 100 మి. లి. సారా త్రాగి బయటకువచ్చి వెంటనే రక్తం కక్కుకుని అక్కడికక్కడే పడిపోయాడని తెలుస్తున్నది.

శుక్రవారం కాజీపేట సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ శంకరయ్య పోస్ట్‌మార్టంకు పంపించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. (ఇం)

వ్యవసాయ: కూలీరేటు పెంచాలని ఉద్యమం

హైదరాబాదు, జూన్ 11:

రాష్ట్రంలోని నాల్గు జిల్లాలలో వ్యవసాయ కార్మికులను సమీకరించి కూలీరేటు పెంపుదలను సాధించేందుకు ఐక్య ఉద్యమాన్ని నిర్వహించేందుకు కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (విజయవాడ), ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం (హైదరాబాదు) నిర్ణయించాయి. సమన్వయ కమిటి సమావేశం 7 వ తేదీన సగరంలో నిర్వహించబడింది. ఉభయ సంఘాల అధ్యక్షులు శ్రీయుతులు పంగా సత్యనారాయణ, శ్రీ కొరటాల సత్యనారాయణ అధికారులు సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు.

ఎ.ఐ.టి.యు.సి. మహాసభలు

హైదరాబాద్, జూన్ 11:

ఎ.ఐ.టి.యు.సి. ఉపాధ్యక్షులు శ్రీ ఎస్. కె. కృష్ణన్ 13వ తేదీ ఉదయం రాజకోటలోని జెన్‌కపన్‌లో జరిగే రాష్ట్రశాఖ ఏడవ మహాసభలకు ప్రారంభంచేస్తారు. వేయిమంది ప్రత

యముడికి మతి మరుపా?

ఈ యున్ క్వింగ్ నవయువకు డిలా యీమ్మని సెలవు తీసుకొన్నాడు. తన పని తాను చేసుకుంటాడు. అతన్ని చూసినవారెవరూ అతనికి 142 ఏళ్ళంటే ఎంత పెద్ద పొట్టు పెట్టినా నమ్మరు. డాక్టర్లయితే మరీ తికమక పడిపోతున్నారు.

142 ఏళ్ళ వయసులో ఈ జుట్టు వల్లకడిగటం మొదలుపెట్టింది. అతనికి ఐదుగోసారి మొత్తం పళ్ళన్నీ మొలుచుకొచ్చాయి

ఈ నెలలు తవిపెట్టడానికి ఒక సంవత్సరం ముందు 1838 డిసెంబరు 18 న పుట్టాడు. ప్రపంచంలో. మొట్టమొదటి రైలు మార్గాలను అప్పుడే నిర్మిస్తున్నారు. టెలిఫోను స్టీమర్లు ఇంకా లేవు.

ఇవంతా వింటే నమ్మకం అనిపించదు. అయితే ఈ ఇంటివాళ్ళు నేపాలు అనే 75 ఏళ్ళ వృద్ధురాలుంది. తనకు 16 ఏళ్ళ వయసులో పెళ్ళి అయిందని, అప్పటికే ఈ 70 ఏ పడిలో వుందేదట. ఆ మె చెప్పింది. తాము చిన్న పిల్లలుగా వుండేరోజులకే ఈ వాలా వయసు మళ్ళినతాడని అతను నివసించే చెనా మారుమూల కుగ్రామంలో వుండేవారు చాలా మంది వృద్ధులు చెపుతారు. ఈకి జ్ఞాపకశక్తి ఎక్కువ. తన చిన్న నాటి తథలన్నీ చక్కగా చెబుతాడు. అవన్నీ వింటుంటే వాళ్ళ ఏ చరిత్ర పుస్తకం చదువుతున్నట్టు వుంటుంది. చంగేళ్ళక్రితం చెనాపై కిటిమీద నడిపించి ప్రజలందరినీ గడగడ వణికించిన డిపేజర్ రాణి గురించి ఈకి ఎన్నో కథలు తెలుసు

ఈకి ఎవరూ లేరు. కాస భూమి వుంది. తనే సాగు చేసుకుంటాడు. కత్తులు ఏరి తెచ్చుకుని వంట చేసుకుంటాడు నూతనుంచి నీళ్ళు తెచ్చుకుంటాడు పాత సైకిలుమీద ఊళ్లో తిరుగుతాడు.

డాక్టరు ఇతన్ని పరీక్షించారు : వయసుక్కుడికి వుండవలసిన శరీర దార్ఢ్యం ఇతనికి వున్నదని వారు చెప్పారు.

అతని ఆరోగ్యరహస్యం ఏమిటని ఆరోగ్యం మహాభాగ్యంగా భావించే వారు చాలామంది వాకబుచేశారు. ఈ రోజుకి పాలుగెదుగుంటలు మాత్రమే నిద్రపోతాడు. అరకూడా పనిక్కర్లేదు లోనే. తనను జీవితంలో ఎప్పుడూ దుష్టటి తిప్పుకోలేదు. ఎముకలు

కొరకలిలకాలంలో కూడా పిన్నడన చర్చిలలా అలా మధ్యమధ్య నడవడం తిరుగుడం అతనికి అలవాటు ఈకి కన్నూ వగయిరా పోరాడ పద్యాలు తెలుసు. తాళపత్రాలు వ్రాయమంటే వ్రాస్తాడు. అతను తాకారి. మిరంగ అంటాడు కళ్ళుకూడా తక్కువే తాగుతాడు. సూప్ అంటే ఇష్టపడతాడు. జన్మలో ఎప్పుడూ సిగరెట్టు గానీ బీడీ ముట్టి సిద్ధాంగాని ముట్టకోలేదు.

ఈ ఇంకా శారీరకంగానూ మానసికంగానూ చురుకుగా వున్నాడు. రెండేళ్ళ క్రితం ఇంగ్లీషు నేర్చుకోవడం మొదలు పెట్టాడు.

మూడుసారు అతను స్వంతంగా శవపేటిక చేసుకున్నాడు. రెండుసార్లు వాటికి చెడలు పడ్డాయి పాడయిపోయాయి. మూడోసారి దాన్ని పక్క గోట్టి ఇలా కిటుకునాడు. ఇదా ఆ తిరుగాత శవపేటికలు చెయ్యడం మానేశాడు. "నాకు దాని అవసరం లేదట్టు కనిపిస్తోంది" అంటాడు పాలు గవి పరిన వళ్ళతో నవ్వుతూ.

వర్ధమాన దేశాలలో జననాల రేటు తగ్గుదల

న్యూఢిల్లీ, జూన్ 11:

వర్ధమాన దేశాలలో జననాల రేటు 1960-70 మధ్యకాలంలో పోలిస్తే 1970-80లో రెటింపు తగ్గి పోయింది 2000 సం. నాటికి ప్రపంచ జనాభా 6.1 మిలియన్లకు చేరుకుంటుందని అంచనా వేయబడింది. అనగా అనుకున్నదాని కంటే 20 శాతం తక్కువ

ఈ రెండు దశకాల మధ్య తేడా 1.4 మిలియన్ మేరకు తుండడం అటి ఆయా దేశాల విధానాల కార్యక్రమాల ప్రభావం ఎలాంటిదో విశదమవుతున్నవి. సామాజిక ఆర్థికపరిస్థితులలో మార్పులు కూడా ఒక కారణంగా చెప్పబడుతున్నది. పైపెచ్చు 1980 లో 21 దేశాల ప్రజలు త్వాలు జనాభా పెరుగుదల భారీ తక్కువగా వుందని భావించాయి.

మరో 17 ప్రభుత్వాలు పెరుగుదల రేటు పెంచడానికి తగు విధానాలు రూపొందించాయి కొన్ని లాటిన్ అమెరికా దేశాలు, ఆసియాదేశాలు జననియంత్రణ విరోధ మతాలు ఎక్కువగా పాటించాయి.

జనాభా కార్యక్రమాల జాతీయ అంతర్జాతీయ సమితి విధి నిర్వాహక డైరెక్టరు శ్రీ రాఫెలో ఎం. సాలాస్ ఈ వివరాలు ఒక కరపత్రంలో తెలియజేశారు.

త్రీల ఋతుక్రమం ఆధారంగా జననాల నిరోధమార్గాన్ని ఎక్కువగా పాటిస్తున్నట్లు ఆయన చెప్పారు. భారత ఉపఖండంలో ప్రతి వేయిజననాలలో సుమారు 15 మాత్రమే వ్యర్థమవుతున్నాయి మిగిలిన శిశువులు సజీవంగా బాగా ఎదుగుతున్నారు.

చైనా. ఇండోనేషియాలలో కుటుంబ నియంత్రణ జయప్రదమవుతున్నది. ఇందుకు కారణం అక్కడి ప్రజలు ఆయా కార్యక్రమాలలో ఎక్కువగా పాల్గొనడమే.

గురుతెలియని శవం

వరంగల్లు, జూన్ 10:

వరంగల్లు బస్ స్టాండ్ వెనుక బూదిది కత్తులతో గురు తెలియని ఒక శవం 9 వ తేది ఉదయం కనుగొనబడింది. శవాన్ని కత్తులు పీక్కుతినటంవల్ల పేగులు బయట పేళాడుతూ గుర్తు పట్టడానికి వీలేకుండా ఉంది, శవం పక్క చెప్పుల జత, కాలిన బట్టల బూడిద ఉన్నాయి. శవాన్ని మొగ మనిషిగా గుర్తించారు. ఎక్కడో హత్యచేసి ఇక్కడ పడవేసినట్లు పోలీసులు భావిస్తున్నారు. మిలు కాలని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

★ గయ్యాళి భార్యలు గల భర్తల సంఘం

స్వేచ్ఛా ఉద్యమం ప్రారంభించి పడిపోవ గలది స్త్రీలేనా! పురుషులకు కూడా స్వేచ్ఛ కోసం స్వేచ్ఛ ఉద్యమం ప్రారంభించే స్వేచ్ఛ వుందని, కాన్పూరులో గయ్యాళి భార్యల బాధ పడలేని కొందరు బలహీన భర్తలు "పతీ మంచ్" అనే పేరుతో ఒక సంఘాన్ని ఏర్పాటు చేసుకొని, నిరూపించారు. "పతీ—మంచ్" ఏర్పాటు గూర్చి, "మంచ్" కార్యదర్శి శ్రీ రామగోపాల్ పూరీ తెలియజేశారు.

గయ్యాళి భార్యల వేధింపు, సతాయింపులకు ఇబ్బంది పడిపోతున్న భర్తల సేవలకు, యీ సంఘం కేవలం సాంఘిక కార్యకర్తలనే గాక ఒక రిటైర్డు న్యాయమూర్తినీ, ఒక డాక్టరునూ కూడా నియమించింది.

★ ఇక కంగారూలకు కంగారే

పాపం ఇంతవరకూఎవరూ రుచి సరిగా గుర్తించలేదేమో, కంగారు మృగాలు గుండె నిండ్లతో కాలక్షేపం చేస్తున్నాయి కాని ఇప్పుడు కంగారు మృగాల మాంసం రుచి బాగా గ్రహించారో ఏమో, జపాన్ లోనూ, ఆస్ట్రేలియాలోనూ కూడా రెస్టారెంట్లలో ఇతర దుకాణాలలో సన్నటుంకీ, అమ్మకానికి లభ్యం అవుతున్న వాటి జాబితాలో ప్రముఖంగా కనపడుతున్నది. కంగారు మాంసం.

ఆస్ట్రేలియాలో కంగారు మృగముల సంఖ్య ఏటా 15 శాతం చొప్పున పెరుగుతున్నది. అయినా అక్కడ అది రక్షిత మృగం. అయితే పచ్చిక బయళ్ళు అన్నీ కంగారులూ గబగబా మేసి నాకి వేస్తూ వుండటంతో కలవర పడిన ఆస్ట్రేలియా ప్రభుత్వం ఏడాదికి 5 శాతం కంగారు మృగాలను వేటాడడానికి అనుమతించింది.

★ భూగర్భ జలసూత్రం తెలిపే గిరిజనులు

భూగర్భ జలం ఎక్కడ లభ్యం అవుతుంది, లభ్యం అయే ప్రాంతాలలో కచ్చితంగా ఎక్కడ త్రవ్వకం పనిపాలి, ఇందుకు భూ భౌతిక శాస్త్రజ్ఞులు, తదితరుల అవసరం లేకుండా మధ్య ప్రదేశ్ లోని జాబువా జిల్లాలోని గిరిజనులు నేలదల్లి గర్భంలో యిమిడ్చుకున్న గంగ వున్న చోటును, ఆ లోతును ఇట్టే, పసిగట్టి త్రవ్వ వలసిన స్థానాన్ని యిట్టే పట్టి వేయగలుగుతారు అని మధ్యప్రదేశ్ జనాభా వ్యవహారాల డైరెక్టరు శ్రీ కె.సి. దూబే ప్రకటిస్తున్నారు.

ఒరిస్సా తుఫాను బాధితులకు బ్రిటన్ సహాయం

న్యూఢిల్లీ, జూన్ 11:

ఒరిస్సా తుఫాను దెబ్బతిన్న ప్రాంతాలలో వెంటనే సహాయ చర్యలు తీసుకోవడానికి 10 వేల పౌండు (సుమారు రు 170 వేల) గ్రాంటుగా ఇవ్వడానికి బ్రిటిష్ ప్రభుత్వం ముందు కొచ్చింది.

గ్రాంటు వగైరు రూపంలో కాని ఇన్సురూపేణా కాని ఇవ్వబడుతుంది.

కేంద్ర ప్రభుత్వానికి కాని ఒరిస్సా ప్రభుత్వానికి కాని స్వచ్ఛంద సంస్థలకు కాని ఈ సహాయం అందజేయబడుతుందని బ్రిటిష్ హైకమీషనర్ ఒక ప్రకటనలో తెలియజేశింది.

బ్రిటిష్ ప్రభుత్వం మరికొంత సహాయం కూడా ఇవ్వవచ్చును. బ్రిటిష్ అధికారి శ్రీ రోజర్ బీలం ప్రధానంగా మంత్రిత్వ శాఖకు ఈ విషయమై ఒక లేఖ వ్రాశారు.

బొంబాయి, జూన్ 11:

బొంబాయి మునిసిపల్ కార్పొరేషన్ జూన్ 1 నుండి ఆ క్రాఫీ పన్ను పెంచినందుకు నిరసనగా నిన్న స్కూల్ ఎక్స్ చేంజి మినహా బొంబాయి మార్కెట్లన్నీ బంద్ జరిపాయి.



కరీంనగర్ మునిసిపల్ ఆవరణలో అఖిలపక్ష కమిటి పక్షాన రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన శ్రీ పి బాబులు రెడ్డిని సన్మానిస్తున్న సభలో మాట్లాడుతున్న శాసనసభ జనతా పార్టీ నాయకుడు శ్రీ యస్. జయపాల్ రెడ్డి వేదికనూడ మెకుముందున్నవారు జిల్లా జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ జి. మోహన్ రావు.

బస్ సౌకర్యానికి నోచుకోని తాలూకా కేంద్రం మహేశ్వరం

మహేశ్వరం, జూన్ 11:

రంగారెడ్డి జిల్లాలో మహేశ్వరం కొత్త తాలూకా కేంద్రంగా ఏర్పడి 2 సంవత్సరాలు గడిచినా ఇంతవరకు తాలూకా కేంద్రానికి ఓడ గ్రామాల నుండి ప్రజలు రావడానికి బస్సు సౌకర్యం లేక ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారు.

హైదరాబాదు నుండి మహేశ్వరం గ్రామానికి ఆఫీసు సమయానికి ఒకే ఒక్క బస్సు వస్తున్నది. ఇక్కడి కార్యాలయాలలో పనిచేసే సిబ్బంది అందరూ హైదరాబాదునుండే బస్సులోనే, ఒకవేళ ఏకారణంచేతనైనా ఆ బస్సు రాకపోతే ఉద్యోగస్థుల కాలు చెప్పవలసి కాదని మహేశ్వరం తాలూకా టి.డి.పి అధ్యక్షుడు శ్రీ పడుసుదాకర్ తెలిపారు. ఇక కాడిపర్తి, అకుల మైలారం రెండు గ్రామాల ప్రజలు తాలూకా కేంద్రానికి అరుకి మీటర్ల దూరం నడిచివలసి ఉంటుంది అందువల్ల కిల్వకుర్తి, అకుల మైలారం, కాడిపర్తి బస్సులను మహేశ్వరం మీదుగా నడపాలని అన్ని అధికారులకు ప్రతిపాదించినా లాభంలేకపోయింది. అందుకు ఏదైనా వ్యక్తం చేశారు.

8వ నెంబరుగల వహీదీక్షరీ ఫ బస్సును మంగళవరకు పొడిగించాలనీ ఎన్నో సార్లు కిల్లా పేటకు పరిధిలో మఖాల గ్రామంలో జరిగిన ఒక సభకు విచ్చేసిన ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ మదన్ మోహన్‌కు విన్నవించుకోగా 8 రోజులలో మంఖాల గ్రామానికి 85 నెంబరు బస్సు వచ్చే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారనీ హామీఇచ్చి సంవత్సరం గడిచినా ఇంతవరకు బస్సు రాలేదనీ డీపీవిలో మంత్రుల మాటలు నీటిమూటలు అనుకోవాల్సి వస్తున్నదని అయన అన్నారు.

హైదరాబాదు బస్సు డిపోనుండి కిల్వకుర్తి వైపు వెళ్ళే బస్సులు దార్మినార్ ద్వారా వెళ్తాయని అక్కడ వుండ బండ వారితో ప్రయాణీకులు ఎదురవుతున్న ఇక్కట్లు చెప్పవలసివస్తుంది అక్కడ బస్సుకోసం వేచి ఉన్న ప్రయాణీకుల సామానులను బండ్లకు అడగం ఉన్నాయంటూ ఎక్కడంగా పారవేయడంతో ప్రయాణీకులను కొన్ని సమయాలలో కొట్టడం కూడా కద్దని అయన అన్నారు.

మఖాల గ్రామంలోని సబ్ పోస్టు ఆఫీసుకు పోను వ్యాగులు హైదరాబాదు నుండి బస్సులలో వస్తాయని తాలూకా కేంద్రానికి దగ్గరలో ఉండి మఖాల గ్రామానికి స్టేజీవద్ద తీసుకోవాల్సి ఉండగా బస్సులవారు అక్కడి ఆపకపోవడంవల్ల వారం రోజుల పాటు టపా పేరుకుపోయిన సందర్భాలు లేకపోలేదు ఉన్నాయని ఈ విషయమై తపాలా శాఖకు ఆర్డీకికి ఎన్నిమార్లు విజ్ఞప్తిచేసినా చెవిటివాని ముందు శంఖు ఊదినట్లుందని అయన సెలవిచ్చారు. ఈ సమస్యలను పరిష్కరించవలసిందిగా ప్రభుత్వం ఉద్యమం సాగించగలదని అయన హెచ్చరించారు. (హి. వ.)

'తెలుగుదేశం పార్టీ' అధ్యక్షుని పర్యటన

హైదరాబాదు, జూన్ 11:

'తెలుగుదేశం' అధ్యక్షుడు శ్రీ ఎన్. టి. రామారావు ఈ నెల 14న జులాయిలతో పర్యటన ప్రారంభిస్తారు. 14న తెదీ ఉదయం 5.30 గంటలకు హైదరాబాదు నుండి కారులో బయలుదేరి రామాయంపేట కామారెడ్డిమీదుగా ఉదయం 9 గంటలకు పిఠాపూరాబాద్ చేరుతుంటారు.

14న పిఠాపూరాబాద్‌లో గడిపి 15 ఉదయం 5 గంటలకు అక్కడి నుండి కారులో బయలుదేరి కోరుట్ల, మెట్టపల్లి జగిత్యాల, ధర్మపురి, లక్షెట్టిపేట మీదుగా ఉదయం 10 గంటలకు మంచిర్యాల చేరుకుంటారు.

పగలు మంచిర్యాలలో జరిగే కార్యక్రమాలకు హాజరై 16 ఉదయం 7 గంటలకు అక్కడి నుంచి బయలుదేరి కారులో లక్షెట్టిపేట మీదుగా 9 గంటలకు కరీంనగర్ చేరుకుంటారు.

16న కరీంనగర్‌లో కార్యక్రమాల అనంతరం 17 ఉదయం 7 గంటలకు అక్కడినుంచి బయలుదేరి కారులో 9 గంటలకు వరంగల్ చేరుకుంటారు. అరోజు వరంగల్‌లో గడిపి మరుసటి ఉదయం 5 గంటలకు కారులో బయలుదేరి హైదరాబాదు చేరుకుంటారు.

పిఠాపూరాబాద్ లోను, మంచిర్యాలలోను కరీంనగర్‌లోను, వరంగల్‌లోను కూడా ఉదయం 10.30 గంటలకు ప్రతినిధుల సభ, మధ్యాహ్నం 3.30 గంటలకు జనవాహిని, సాయంత్రం 5.3 గంటలకు బహిరంగ సభ ఉంటాయి.

కరీంనగర్‌లో ప్రతినిధులసభ అనంతరం అయిన వేములవాడ ఆలయాన్ని సందర్శించి వస్తారు. తెలుగుదేశం మరో నాయకులు శ్రీ నాదెండ్ల భాస్కరరావుకూడా శ్రీరామారావుతో పర్యటిస్తారు.

వరంగల్లులో

వరంగల్, జూన్ 11:

వరంగల్‌లో తెలుగుదేశం పార్టి జిల్లా పరిషత్తు కమిటి సభ్యుడు శ్రీ ఆచి సేని కిషన్‌రావు ఇక్కడి సమన్వయ కమిటి సభ్యులను సమీకరించి 17 న జరగే యన్.టి. రామారావు పర్యటన గురించి చర్చించారు

జూన్ 17 న, వరంగల్ ఇస్లామియా హైస్కూల్‌లో బహిరంగ సభ జరుగుతుంది. అదే రోజున రామారావును పురవీధుల గుండా పూరేగింపు తిస్తారు. పూరేగింపులో హరిజనులు, గిరిజనులు తమ మేళాలతో పాల్గొంటారు. దీనికి సమన్వయ కమిటి సభ్యుడు శ్రీ ముచర్ల సత్యనారాయణ సమన్వయ కమిటి సభ్యులు నాయకత్వం వహిస్తారనీ శ్రీ కిషన్ రావు తెల్పారు.

17 న ఉదయం పార్టి దెలిసేట్ల సమావేశం 10 నుండి 1 గంటవరకు జరుగుతుంది. అందులో జిలా సమన్వయ పార్టి నిర్మాణ కార్యక్రమాలు చర్చిస్తారు. ఈ కిందనాలవి పార్టి జిలా సమన్వయ కమిటి సభ్యులగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ యన్. టి. రామారావు నియమించినట్లు తెల్పారు.

శ్రీయుతులు మేడనేని కిషన్‌రావు ముచ్చర్ల సత్యనారాయణ, దొనికూడి రమేష్‌బాబు ఎర్రబల్లి దయాకర్‌రావు, బూరె నత్యనారాయణ, ఎన్. సమ్మారావు, అమర్ హెచ్. పి కుమార్ గిలరు.

కొత్త పోస్టాఫీసు

వరంగల్లు పట్టణాభివృద్ధి అథారిటి ఛైర్మన్ శ్రీ పి. వి. రంగారావు నగరములో రైల్వేస్టేట్ వాస దెలివిలో సబ్ పోస్టాఫీసును ప్రారంభోత్సవం చేశారు.

నెహ్రూ స్టేడియం

న్యూఢిల్లీ, జూన్ 11:

ఆసియా క్రీడల ముఖ్యఆకర్షణ నెహ్రూ స్టేడియం దాదాపు పూర్తి అయ్యింది.

ఈ నెలఖరులోగానీ లేదా జులై మొదటివారంలోగానీ ఈ స్టేడియం ప్రారంభోత్సవం కూడా జరిగి డిసెంబర్ నెలలో పరీక్షణం అవటం కూడా జరుగుతుందని కేంద్ర నిర్మాణం పనుల శాఖ జనరల్ మేనేజర్ శ్రీ ఎస్.ఎల్. రావు తెలియజేశారు.

ఈ స్టేడియంలో 75 వేల మంది ప్రేక్షకులు కూర్చోనేందుకు సౌకర్యం ఉన్నది. ఇది మొత్తం దేశంలోనే అతి పెద్ద స్టేడియం ఇటువంటి క్రీడా మైదానాలు జపాన్ దక్షిణ కొరియాదేశాలలో మాత్రమే ఉన్నాయి. ప్రస్తుతం స్టేడియంలో విద్యుత్ తీగలను వేయడమే కాని ప్రతి అంగుళం భాగాన్ని మెరుగు ప్రసరింపజేయడానికి విద్యుత్ దీపాలను కంప్యూటర్ సహాయంతో కంట్రోల్ చేస్తారని ఆయన చెప్పారు. 15 వరకాలలో నిర్మించిన ఈ స్టేడియం కోసం గ్రామీణులు పగలు, రాత్రి పని చేశారు. ఒక్కొక్క రోజు 2500 మంది కార్మికులు కూడా పని చేసారు.

ఇందిరా గాంధీ ఈ స్టేడియం నిర్మాణంలో వ్యక్తిగత శ్రద్ధచూపించారు.

జ్ఞానరథం

మద్రాసు, జూన్ 11:

హిందూ మతంపట్ల ప్రజలలో శ్రద్ధ సన్నగిల్లుతున్నదని హిందూ ధర్మవేదాంతానికి ఒక సందేశాత్మక "జ్ఞానరథం"కు ప్రారంభోత్సవం చేశారు. కంచికామకోటిపీఠం శంకరాచార్య 89వ జన్మదినం సందర్భంగా విశ్వహిందూ పరిషత్ వారు ఏర్పాటు చేసిన యీ రథంను జ్ఞానియర్ సాంబి శ్రీ జయేంద్ర సరస్వతి ప్రారంభించారు.

తిరుమల తిరుపతి దేవస్థానంవారు ఇచ్చిన దృశ్య శ్రవణ అధునాతన పరికరాలను ఈ రథంలో ఏర్పాటు చేసారు.

తాజా వార్తలకు తప్పక చదవండి!

ఆంధ్రప్రదేశ్ నందలి అన్ని ముఖ్య ప్రాంతములలోను, జంటనగరాలైన హైదరాబాద్ & సికింద్రాబాద్ లందు మద్రాసు మహానగరము నందు విస్తృతంగా విక్రయింపబడే

ఆంధ్రపత్రిక (దినపత్రిక)

(హైదరాబాదు మరియు విజయవాడ నుండి యేకకాలములో ప్రకటింపబడుచున్నది)

ఆంధ్రసచిత్రవారపత్రిక

ప్రతి శుక్రవారం కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో తాజా సినీ వార్తలతో వెలువడుచున్నది)

భారతి

(ప్రముఖ సాహిత్య మాస పత్రిక)

5-9-49, హిల్ ఫోర్ట్ అనెక్స్, బషీర్ బాగ్.

పి. బి. నెం. 1028

హైదరాబాద్ - 29.

తంతి: PATRIKA ఫోన్: 36992 & 35867

ఆఫీసు లు:

మద్రాసు ■ విజయవాడ

బ్రాంచీలు:

బొంబాయి ■ కలకత్తా

న్యూఢిల్లీ ■ బెంగుళూరు



ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్ కడపలో హరిజనులకోసం నిర్మించిన పక్కా ఇళ్ల కాలనీకి ఇటీవల ప్రారంభోత్సవం చేశారు. పి.సి.సి. (ఐ) అధ్యక్షుడు శ్రీ సి. దాసు, మంత్రి డా॥ వై. ఎస్. రాజశేఖరరెడ్డి చిత్రంలో వున్నారు.

విక్రమ్ ఇండస్ట్రియల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ [I.T.I.]

(భారత ప్రభుత్వముచే GE & T—6(1/29)ద్వారా గుర్తించబడినది.

పుయ్యూరు .... క్రిష్ణా జిల్లా

క్రాఫ్ట్స్‌మన్ ట్రైనింగ్ స్కీము

స్థాపితము — 1980 పాస్ — 143

పై సంస్థ 1980వ సంవత్సరంలోనే భారతప్రభుత్వము వారిచే గుర్తించబడి, ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థలలో సమాన స్థాయి గలిగి ఇప్పటికి ఒక బ్యాచి (Batch) విద్యార్థులు, భారత ప్రభుత్వము వారిచే నిర్వహించబడు పరీక్షలకు హాజరగుటకు సిద్ధముగా నున్నారు.

ఈ సంస్థలో 1—8—82 తేదీ నుండి ప్రారంభించబడు మూడవ బ్యాచిలో చేరి, I.G.C.& T సిలబస్ ననుసరించి శిక్షణ పొందగోరు అభ్యర్థుల నుండి ఈ క్రింది కోర్సులకు దరఖాస్తు ఫారములు కోరబడుచున్నవి.

రెండు సంవత్సరముల పరిమితి గల కోర్సులు

1. డ్రాఫ్ట్స్‌మెన్ సివిల్ } అర్హతలు : S. S. C కాంపోజిట్
2. డ్రాఫ్ట్స్‌మెన్ మెకానికల్ } లెక్కలో పాసయి ఉండవలెను. బాలికలుకూడా అర్హులు
3. ఫిట్టర్: S.S.C పాస్ లేక ఫెయిల్ అయిన విద్యార్థులు కూడా అర్హులు.

వయోపరిమితి: పై నుదహరించిన కోర్సులన్నింటికి 1-8-82తేదీ నాటికి వయస్సు 15 సంవత్సరములు నిండి 25 సం.లు దాటకుండా ఉండవలెను

దరఖాస్తు ఫారములు వ్యయముగానిచ్చి, లేక రు 5 మనీ ఆర్డరు ఎం. సుబ్బయ్య, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్, విక్రమ్ ఐ.టి.ఐ. ఉయ్యూరు (క్రిష్ణాజిల్లా) వారికి పంపి దరఖాస్తు ఫారములు పొందవచ్చును

పై కోర్సులకు శిక్షణ యిచ్చుటకు అర్హత అనుభవము గల, ఇన్‌స్ట్రక్టర్స్ (LME LEO, GI, with II) లనుండి దరఖాస్తు కోరబడుతున్నవి ఐ.టి.ఐ. పాస్ అయిన వారికి ప్రాధాన్యతయివ్వబడును. అనుభవము, అర్హతలకు అనుగుణంగా వేతనములు నిర్ణయించబడును. రిటైర్ అయినవారు బాదాదరఖాస్తులు పంపవచ్చును.

ఉయ్యూరు, తేది 10.6.82. } యమ్. సుబ్బయ్య, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్.

టొబాకో బోర్డు

గుంటూరు-522 007

కావలెను

మేనేజరు (పబ్లిసిటీ & పబ్లిక్ రిలేషన్స్)

జీతం స్కేలు : రు. 1100—50—1600.

అర్హతలు, అనుభవము

1) గుర్తింపబడిన యూనివర్శిటీ డిగ్రీ.
2) జర్నలిజంలో భారత ప్రభుత్వము గుర్తించిన పోస్టు (గ్రాడ్యుయేట్ / డిప్లొమా.
3) ప్రజా సంబంధాలు మరియు ప్రెస్ పబ్లిసిటీలో బాధ్యతాయుతమైన హోదాలో కనీసం 5 సంవత్సరముల అనుభవము.
4) వార్తలు, ఫీచర్స్, వ్యాసాలు, ప్రెస్ నోట్స్ మొదలైనవి వ్రాయుట / ఎడిట్ చేయుటలో అభిరుచితోపాటు ఒక ప్రసిద్ధ అడ్వర్టయిజింగ్ సంస్థలో ఎగ్జిక్యూటివ్ స్థాయిలో తగినంత అనుభవము.
5) మాస్ కమ్యూనికేషన్ మీడియాలో వివిధ పద్ధతులు పూర్తిగా తెలిసియుండి, (టేడ్ ఫేర్స్(సంతలు)/ఎగ్జిబిషన్లు మొదలైనవాటిలో ప్రదర్శనలు నిర్వహించిన అనుభవము ఉండవలెను.

కోరతగినది : పబ్లిక్ రిలేషన్సులో సంస్థాగతమైన శిక్షణ.

వయసు : సుమారు 40 సంవత్సరములు.

సాధారణ కాగితముపై వయసు, అర్హతలు, అనుభవము, ప్రస్తుతం తీసుకొంటున్న వేతనము, కోరుకుంటున్న వేతనముమొదలైన వివరముతో దరఖాస్తులను టొబాకోబోర్డు పేర్న రు. 10లకు క్రాస్‌చేసిన పోస్టల్ ఆర్డరును జతపరిచి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, టొబాకోబోర్డు, లక్ష్మీపురం, గుంటూరు—522007 వారికి 10—7—1982 లోపు పంపవలెను.

లోగడ మా ప్రకటనను పురస్కరించుకొని దరఖాస్తు చేసినవారు మరల దరఖాస్తు చేయునవసరంలేదు.

గవర్నమెంటు / సెమీ గవర్నమెంటు/ పబ్లిక్‌రంగంకు చెందిన సంస్థలలో పని చేస్తున్నవారు తమ యాజమాన్యంద్వారా దరఖాస్తు పంపుకొనవలెను.

ఇంటర్వ్యూకు పిలిచిన అభ్యర్థులకు సమీప మార్గంలో 2వ తరగతి ప్రయాణ చార్జీ ఇవ్వబడును.

(ఏ విధంగా పలుకుబడి వినియోగించినను అనర్హత కాగలదు).

రాయలసీమలో మురికివాడల పరిసరాల అభివృద్ధికి చర్యలు

హైదరాబాద్, జూన్ 11:
రాయలసీమ ప్రాంతంలో 17 మునిసిపాలిటీలలో 310350 మంది జనాభా నివసిస్తున్న 218 మురికి వాడలను గుర్తించినట్టు, మున్సిపాలిటీ వ్యవహారాల మంత్రి శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి తెలియజేశారు.

రాయలసీమ ప్రాంతం మునిసిపాలిటీలలోని మురికివాడలలో పరిసరాల అభివృద్ధి పథకం విషయమై ఈ నెల 4వ తేది ఆ ప్రాంతపు మునిసిపల్ కమీషనర్ల సమావేశంలో మంత్రి సమీక్షించారు. ఇప్పటివరకు 141 పథకాలు రూపాయలు వ్యయంతో రోడ్లు వేయడం డ్రైనేజీల నిర్మాణం, విద్యుత్ నీటి సంపరా సౌకర్యాలు కలిగించడం వంటి 84 పథకాలను ప్రభుత్వం మంజూరు చేసినట్టు తెలిపారు.

వీటిలో 30 పథకాలు పూర్తి అయినాయనీ, మిగిలిన 54 పథకాలు త్వరలో పూర్తి కాగలవని అంటూ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 2.62 కోట్ల రూపాయల విలువగల 95 కొత్త పథకాలను మంజూరు చేసినట్లు ఆమె తెలిపారు.

మూడు నెలలలోగా మిగిలిన మురికి వాడల అభివృద్ధికి సంబంధించి పథకాలు రూపొందించాలని అన్ని మునిసిపల్ కమీషనర్లను ఆదేశించారు.

చిన్నమధ్య తరిహాపట్టణాల సమగ్రాభివృద్ధి పథకాలను సమీక్షిస్తూ, వీటి సరిపరా, పారిశుద్ధ్యానికి సంబంధించిన పథకాలను కమీషనర్లు అత్యంత చురుకుగా తక్షణమే అమలు చేయాలని కోరారు.

సమావేశంలో హౌసింగ్, మునిసిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి కార్యదర్శి శ్రీ పి. అ బహాం కభాగానికి చెందిన ఇతర అధికారులు కూడా పాల్గొన్నారు. (హా. వ.)



రంగారెడ్డి జిల్లా మేడ్చల్‌లో ఒకవృద్ధురాలికి వృద్ధాప్య పింఛను పత్రాలు పంచిపెడుతున్న ముఖ్యమంత్రి శ్రీ బి. వెంకట్రామ్.

బస్సు చార్జీల పెంపు ప్రతిపాదనపై ఎన్. టి. ఆర్. నిశిత విమర్శ

హైదరాబాదు, జూన్ 11:
ఆర్. టి. సి. బస్ చార్జీలు పెంచవలసి రావటానికి కారణం ఆర్థికదుస్థితే తప్ప అసమర్థత. అవినీతి కాదని ఆర్. టి. సి. యాజమాన్యం చేసిన ప్రకటన, కప్పదాటుగా ఉన్నదేగాని వాస్తవాలకు అనుగుణంగా లేదని తెలుగుదేశం అధ్యక్షుడు శ్రీ ఎన్. టి. రామారావు ఒక ప్రకటనలో అన్నారు.

ప్రైవేటు బస్సుల అనధికార్లు టాపుల మీద కూడా కూర్చోబెట్టి తీసుకెళ్తారని అందుకే వారికి బాగా లాభాలు వస్తాయని ఆర్. టి. సి. చేసిన వాదనను శ్రీ ఎన్. టి. ఆర్. ఖండించారు. హైదరాబాదునుంచి ప్రతిరోజు ప్రైవేటు డీలక్స్ బస్సులు కోస్తా ప్రాంతంలోని వివిధ పట్టణాలకు వెళ్తున్నాయి. అని టాపుల మీద జనాన్ని తీసుకు వెళ్ళటం లేదు. పైగా అవి వసూలు చేస్తున్న చార్జీ ఆర్. టి. సి. చార్జీలకన్నా బాగా తక్కువ. మరి ఆర్. టి. సి. వారు దీనికేమంటారు? అని ఆయన ప్రశ్నించారు.

ప్రైవేటు యాజమాన్యాలు తమ సిబ్బందికి వేతనాలు సరిగా ఇస్తారని ఆర్. టి. సి. చేసిన వాదన వాస్తవమే కావచ్చు. కానీ దానివల్ల యజమానులకు అపారంగా లాభాలు వస్తున్నాయనటం వాస్తవం కాదు. ఎందుకంటే ఉద్యోగుల జీతాలు సరిగా చెల్లించినా కూడా ప్రైవేటు యాజమాన్యాల లాభాలకు కొదువలేదు అని ఆయన అన్నారు.

మన ఆర్. టి. సి. ఒక బస్సుకు 11 మంది సిబ్బందిని పెట్టింది. ఒక బస్సుకు ఇంతమంది సిబ్బంది ఎందుకో అని శ్రీ ఎన్. టి. ఆర్. ప్రశ్నించారు. ఇలా సిబ్బంది సంఖ్యను అవసరాన్ని మించి ఉంచేబదులు బస్సుల సంఖ్య పెంచి ప్రైవేటు వాహనాల రాకపోకలను అదుపు చేయవచ్చు గదా? తద్వారా ఆదాయాన్ని పెంచవచ్చు గదా? అని ఆయన అన్నారు.

తపాలా రేటు పెంచగాలేనిది బస్సు చార్జీలు పెంచితే గొడవ చేయటం ఎందుకన్న వాదనను కూడా శ్రీ ఎన్. టి. ఆర్. ఖండించారు. ఎవరో తప్పు చేసారని మనమూ తప్పు చేయాలా? అని ఆయన ప్రశ్నించారు. తపాలా రేట్లు పెంపుదలను కూడా విరసించవలసిందే, కాని నాటి విరసించలేదు గాబట్టి బస్సు రేటు పెంపును కూడా విరసించరాదనడం సహేతుకంకాదు, నాటి ప్రభావం వేరు, నేటి ప్రభావం వేరు. అని ఆయన అన్నారు.

ఆర్. టి. సి. నష్టాలకు అవినీతి, అసమర్థత కారణం కాదన్న వాదన కేవలం లోపాలను కప్పిపుచ్చుకోవటానికి చేసిన వృథా ప్రయత్నం తప్ప మరోటి కాదని శ్రీ ఎన్. టి. ఆర్. అన్నారు. ఆర్. టి. సి. నష్టాలకు ఆరెండే ప్రధాన కారణాలని నాటిని అరికట్టగలిగితే ఆర్. టి. సి. స్వయం పోషకత్వాన్ని సాధించటం శక్యమని ఆయన స్పష్టం చేసారు. తమ చేతగానితనంవల్ల సంభవించే నష్టాలను ప్రజలపై రుద్దటానికి సాకులు చెప్పటం సరికాదు. ప్రజల ఓర్పును ఇంకా పరీక్షించాలనుకోవటం అవివేకం. అందుకే చార్జీల పెంపుదల ప్రతిపాదనను విరమించాలి అని ఆయన అన్నారు. అలా కానిపక్షంలో దీనికి వ్యతిరేకంగా ఉద్యమం తప్పదని ఆయన హెచ్చరించారు.

చిత్ర సమీక్ష

జైసంతోషిమాత

తనవట్ల భక్తివిశ్వాసాలు కలవారికి భగవంతుడు ఎల్లప్పుడూ తోడు, నీడగా వుంటాడు. భగవద్భక్తితో సర్వస్వాన్ని త్యాగంచేసిన వారు ముక్తి పొందిన గాథలు అనేకం వున్నాయి. సర్వజనులూ భగవదారాధనలో మరచి, వాచా, కర్మణా నివగ్నం కావడానికి తద్వారా ముక్తి సాధించడానికి తపోదీక్షలు, యజ్ఞ యాగాలు పూజాది క్రతువులు మార్గదర్శకాలుగా నిర్దేశించబడినాయి.

ఇందుకు తార్కాణంగా భగవదారాధనలో తరించినవారి గాథలు అనేకం వున్నాయి. వీటిలో సత్యవతి గాథ ఒకటి.

సత్యవతికి జైసంతోషిమాత ఇష్టదేవత. ఆమె తండ్రి పండితోత్తముడు. సంతోషిమాతకు పూజలు చేయడమే వీరి నిత్యకృత్యం. వీరి వూరికి సమీపంలో వున్న సిరిపురంలో ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించిన వేణురామ్ కూడా సంతోషిమాతభక్తుడే సత్యవతి, వేణురామ్‌లు మాతదన్నిధిలో కలుసుకుని ప్రేమించుకుంటారు. వీరివివాహానంతరం సత్యవతి కాపురానికివస్తుంది. కానిమొదటి రోజు నుండే కష్టాలు ప్రారంభమవుతాయి.

తోడికోడళ్ళు ఎన్నికష్టాలు పెట్టినా సత్యవతి సంతోషిమాతనే నమ్ముకుని ఆ కష్టాలు భరిస్తుంది. ధన సంపాదనకై దేశాంతరం వెళ్ళిన భర్త వేణురామ్ వజ్రాల వర్తకుని వద్ద పనిలో చేరుతాడు.

సంతోషిమాతకు గల [illegible] నమ్మి చేయడానికి త్రిమూర్తుల భార్యలు, మాతృభక్తురాలైన సత్యవతి, పదిరోజులను ఎన్నో కష్టాలుపెట్టి, పరీక్షలకు గురిచేస్తారు. కాని సంతోషిమాత కృపవల్ల కష్టాలన్నింటిని అధిగమించి సత్యవతి, వేణురామ్‌లు తిరిగి కలుసుకుంటారు.

భక్తి ముక్తి దాయకమైన ఈ చిత్రాన్ని చూడాదగిన కంబైన్డ్ బ్యానర్ క్రింద కె. గోపాల చూడామణి నిర్మించారు. అవిశ్రాంతపు, మహిపాల్ ప్రభృతులు చక్కగా నటించారు. వీటూరి పాటలు, పాటల భక్తి లతోద్దీపితంగా వున్నాయి. విజయశర్మ దర్శకత్వం వహించిన ఈ చిత్రం ఆంధ్రలో 'అన్నపూర్ణ ఫిల్మ్స్' ద్వారా విడుదలైంది.

— సి. ఎస్. బి.

కోడలికి కొరివి పెట్టిన అత్త

పూనే, జూన్ 11:
కావలసిన కిట్నం తేలేదని అత్త చేతి ఆరకు ఐదిన ఒక యువతి సాధిక సాసూన్ ఆస్పత్రిలో గురువారం మరణించింది. అత్తమ్మ ఈ పిల్లను కిరోసిన్‌తో తడిపి నిప్పుంటించింది. పొరుగువారు ఆమెను ఆస్పత్రికితీసుకెళ్ళారు గాని కాల్చు గాయాలతో మరణించింది.

[illegible] అమాయిత్యాన్ని కొడుకు [illegible] అత్తమ పోలీసులు అరెస్టు చేశారు.

నేడే ఉదయం ఆటతో విడుదల! ఈ దిగువ కేంద్రాలలో!

విజయవాడ	—	అలంకార్ (ఏ. సి)
విజయవాడ	—	శ్రీనివాసమహాల్
గుంటూరు	—	లిబర్టి థియేటర్
గుంటూరు	—	జ్యోతి
ఒంగోలు	—	రత్నమహాల్
తెనాలి	—	రత్నాటాకీస్
చీరాల	—	సంగమ్ థియేటర్
నెల్లూరు	—	సుందర్ డీలక్స్
మచిలీపట్నం	—	రాధిక థియేటర్
రాజమండ్రి	—	చంద్రిక థియేటర్
రాజమండ్రి	—	వీరభద్రా పిక్చర్ ప్యాలెస్
కాకినాడ	—	విజయాటాకీస్
అమలాపురం	—	వెంకటేశ్వర డీలక్స్ థియేటర్
విశాఖపట్నం	—	కమల్ థియేటర్
విశాఖపట్నం	—	పరమేశ్వరి పిక్చర్ ప్యాలెస్
విజయనగరం	—	N. C. S. థియేటర్
ఏలూరు	—	శ్రీనివాసా పిక్చర్ ప్యాలెస్
తాడేపల్లిగూడెం	—	ప్రభాత్ టాకీస్
తిరుపతి	—	రామ్ రాజ్
చిత్తూరు	—	గురునాథ
అనంతపూర్	—	రఘువీర
కర్నూలు	—	నటరాజ్
కడప	—	రహత్
బళ్లారి	—	ముబారక్
హైదరాబాద్	—	బసంత్ (ఏ. సి.)
హైదరాబాద్	—	షామ్ (ఏ. సి.)
అమీర్‌పేట	—	సత్యం (ఏ. సి.)
దిల్‌సుఖ్‌నగర్	—	కోణార్క్ (ఏ. సి.)
సికింద్రాబాద్	—	ప్యారడైజ్ (ఏ. సి.)
వరంగల్	—	రాధిక (ఏ. సి.)
హనుమకొండ	—	అలంకార్
ఖమ్మం	—	వినోదా
మిర్యాలగూడ	—	వెంకటేశ్వర
నిజామాబాద్	—	విజయ (ఏ. సి.)

విప్లవియా ప్రొడక్షన్స్

కోరుకున్నమొగుడు

కథ, దర్శకత్వం: కోడూరి సుబ్బారావు
నిర్మాత: బాగర్తిమూడి రాధాకృష్ణమూర్తి

DIMPLE

శ్రీ ఫిలింస్ DESIGNED

* గుంటూరు: చౌదరి ఫిలింస్, విజయవాడ, * నెల్లూరుజిల్లా: కళ్యాణి ఫిలింస్ నెల్లూరు, * పశ్చిమ గోదావరిజిల్లా: టప్పి పిక్చర్స్, ఏలూరు, * సీడెడ్: వి. యం. సి గుంతకల్-తిరుపతి, * మైసూరు: విక్రమా ఫిలింస్, సికింద్రాబాద్, * ఒరిస్సా: రవిశంకర్ ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్, * కర్ణాటక: మురళి ఎంటర్ ప్రైజెస్.

అధివార్య కారణాలవల్ల నిన్న విడుదలకాని ఈ చిత్రం ఈరోజు ఉదయం ఆటతో బ్రహ్మాండంగా విడుదలౌతోంది

నేడు & రేపు రోజూ 4 ఆటలు

శ్రీ విజయలక్ష్మీ ప్రొడక్షన్స్ సమర్పించు జెమిని ఆర్ట్ పిక్చర్స్

రాధమ్మ మొగుడు కలర్

దర్శకత్వం: సి. యస్. రావు. నిర్మాత: పాలిశెట్టి రామమోహన్

వెంకటేశ 70 ఎంఎం ఎ/సి—హైదరాబాద్ మీరా ఎ/సి—హైదరాబాద్
ఉ. 11-00 2-15 6-00 9-00
తిరుమల ఎ/సి—చార్జీఘాట్ చిత్రాలి సికింద్రాబాద్
ఉ. 11-45 3-00 6-45 9-45
14-6-82 నుండి లత ఎ/సి—నాంపల్లి (రోజూ ఉ. 11 గంటలకు)
కాకతీయ 35 ఎంఎం వరంగల్ రాఘవ మహాల్ ఖమ్మం

అడ్వాన్స్ బుకింగ్:— ప్రతి ఆటకు ఒక గంట ముందుగా అన్ని థియేటర్లలోనూ టికెట్లు ఇవ్వబడును.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక తప్పక చదవండి

నేడే చూడండి నేడే చూడండి

నేడు మరియు రేపు రోజూ 4 ఆటలు:
11-15 2-30 6-00 9-00
అలంకార్, మీరా డీలక్స్: 11.00 2.00 6.00 9.00
రేపు, కోఠి: 11-45 2-45 6-30 9-30

తెలుగువారి శుభలేఖ

సంధ్య 35 ఎంఎం ఎ/సి—హైదరాబాద్ అలంకార్ ఎ/సి—సికింద్రాబాద్ మీరా డీలక్స్ ఎ/సి—హైదరాబాద్
శ్రీదేవి ఎ/సి—మల్కాజిగిరి శోభన—బాలనగర్
నవీన్ వరంగల్ అశోక్ (హనుమకొండ) సర్దార్ ఎ/సి. ఖమ్మం
(రోజూ ఉదయం ఆటలు)

అడ్వాన్స్ బుకింగ్:— అన్ని థియేటర్లలోనూ రోజూ ఉ. 11 నుండి 1 గం. వరకు & సా. 4 నుండి 5 గం. వరకు గలదు.

— నైజాం: శ్రీ కాంతాక్యున్ ఫిలింస్ రిలీజ్.



వైజాగ్-సంగమ్ A.C. లో,
ప్రేమమూర్తులు
నభూతో నభవిష్యత్ అన్నట్టు ఉన్నతప్రమాణాలు! నభూతో నభవిష్యత్ అన్నట్టు ఘనవిజయాలు!
50 రోజుల కలెక్షన్
రూ. 4,27,099-10 లు.
సక్సెస్‌ఫుల్ ప్రారంభం నుండి నేటివరకు ఇరిగేట్ టైమ్ లోర్డ్ ఫైనల్ ప్రేక్షకులయిన ఆప్రేక్షకుల సుహృదయులందరికీ మా నమస్కారములు.
దర్శక నిర్మాతలకు, కళాకారులకు, కుటుంబీకులకు లక్ష్మీపుత్రికల్ అభిమానుల ప్రేక్షక మహాశయులకు హృదయపూర్వక కృతజ్ఞతలు.
అభినందనలు
సంగమ్ A.C.

శ్రీ ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్



ఇంటిలో రామయ్య వీధిలో కృష్ణయ్య

గ్రేట్ రికార్డు

పాలకొల్లు చరిత్రలో రెండు థియేటర్లలో 52 రోజులు దిగ్విజయంగా నడుస్తూ రికార్డు నెలకొల్పిన ఏకైక చిత్రం!

ఆ సందర్భముగా 13-6-1982 న పాలకొల్లులో జరుగు విజయోత్సవంలో ఆ చిత్ర నటీనటులకు, దర్శకనిర్మాతలకు, సాంకేతిక వర్గానికీ.... అభినందన సత్కారం జరుగును.

అశేష ప్రేక్షకలోకానికి మా శుభాకాంక్షలు!

6 కేంద్రాలలో.... పన్నాయ తొలకరి జల్లులు!... సూపర్ హిట్ సాంగ్స్ మత్తాల రంగుల వానలు!

జెమినీ కా దీవానా హై

సమర్పణ: ఆర్. డి. బర్మన్
కళాకారి ఫిలింస్
(రాజమండ్రి) పాట 6-30

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press, Bashee Bagh, Hyderabad-29. Editor: S. Radha Krishna. Phones: 36992, 35860.